VII
Vol. ~~VIII~~
No. 2.

13th March, 1975.
(Thursday),
22 Phalgun, 1896 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT
CONTENTS

	PAGES
Oral Answers to Questions. (Starred Questions 332 and 340 Postponed) ..	107
Short Notice Questions and Answers. ..	140
Written Answers to Questions. ..	143
Matters under Rule 341:	
re: Kidnapping and killing of children in Khammam Town ..	213
re: Pestmenace to second crop in West Godavari District ..	220
Calling Attention Matters:	
re: Production of false certificates by non-scheduled caste candidates for admission to Medical Colleges ..	222
re: Steps taken by Government to prevent cholera in the State ..	225
re Irregularities in HAGA Ltd. in the sale of zinc sheets ..	226
re: Policy of Government in regard to registration of new Co-operative Marketing Societies. ..	230

[Contd. on 3rd Cover

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH.
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri R. Dasaratharama Reddy

Deputy Speaker : Sri Syed Rahmat Ali

Panel of Chairmen:
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Sri M. Yellappa
4. Dr. (Mrs.) Fathimunnisa Begum

Secretary : Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries:
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

CONTENTS—Contd.

	PAGES
,vernment Motions : ..	232
re: Constitution of the Committee on Public Accounts for 1975-76.	233
re: Constitution of the Committee on Privileges for 1975-76 ..	233
Government Resolution:	
re: Election of Members to serve on P & T Advisory Committee ..	233
Voting of Demands for Grants for 1975-76 :	234
Demand No. XXI—Medical and Health Services	
EVENING—4 P.M.	
oting of Demands for Grants for 1975-76 : ..	263
Demand No. XXI—Medical and Health Services	
(Discussion Contd.)	

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Thirtyfifth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 13th March, 1975

The House met at Half Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

A. C. B. Enquiry against the former Special Officer, Municipal Corporation of Hyderabad

331—

*6136 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy) :— Will the Chief Minister be pleased to state :

(a) whether the A. C. B. enquiry against Mr. C. N. Shastri, former Special Officer, Muncipal Corporation of Hyderabad has been completed ;

(b) if not the reasons therefor ; and

(c) if the enquiry is completed whether the Government will place a copy of the enquiry report on the Table of the House?

The Chief Minister (Sri J. Vengala Rao) :—

(a) The enquiry involves scrutiny of several voluminous records of the Municipal Corporation of Hyderabad, examination of several witnesses and analysis of technical matters relating to engineering works. Hence, the enquiry is likely to take considerable time.

(b) No, Sir.

(శ్రీ) వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—ఎంక్వయిరీ ఏ తారీకున వేశారు? ప్రధానంగా యీ ప్రత్యేకాధికారి, శాస్త్రిగారిపై వచ్చిన ఎలిగేషన్స్ ఏమిటి? ఎ. సి. బి. ఎంక్వయిరీ వుండగా ఆయనను తీసుకెళ్ళి ఢిల్లీలో మన లయిజాన్ ఆఫీసర్ గా పెయ్యడానికి గల ప్రబలమైన కారణాలేమిటి?

---

* An asterisk before the name indicates confirmation by the Member.

(శ్రీ జె. వెంగళరావు :—ఎంక్వయిరీ 28-5-1973 న ఆర్డర్ జారీ చేయబడింది. ఈ ఎంక్వయిరీలో 17 చార్జెస్ వున్నాయి. దీనిలో 7 చార్జెస్‌కి సంబంధించి కేసు రుజువు అయిందన్నారు. ఎంక్వయిరీ ఆర్డరు చేసిన తరువాత, ప్రైమాఫేసీ కేసు వుండడంవలన ఆ ఆఫీసర్ అక్కడ వుండడానికి వీల్లేదని విజిలెన్స్ కమిషన్ అనడంవలన ఆయనను అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ చెయ్యడం జరిగింది. ఈ 7 చార్జెస్ పై ఇప్పుడు ఎంక్వయిరీ జరుగుతున్నది.

(శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—ఈయనపై ఇప్పుడు ఎంక్వయిరీ వుండి, ప్రైమాఫేసీ కేసు ఋజువు అయిన తరువాత, వారిని ఒక ఇంపార్టెంట్ ఆఫీసర్‌గా మన ప్రభుత్వం తరపున రాయబారిగా, లయొజాన్ ఆఫీసర్‌గా ఢిల్లీలో ఎందుకు వేశారు ?

(శ్రీ జె. వెంగళరావు :—ఎంక్వయిరీ జరుగుతున్నప్పుడు ఆయన ఇక్కడ ఉండడం మంచిది కాదని పిప్పు చేశాము. ఇక్కడ వుంటే ఇన్‌ఫ్లుయన్స్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, ఇక్కడకాకుండా అక్కడవుంటే బాగుంటుందని వేశాము.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—మన లయొజాన్ ఆఫీసర్‌గా, మన రాయబారిగా, 7 చార్జెస్ పై ప్రైమాఫేసీ కేసువున్న వ్యక్తిని, మన స్టేట్ గవర్నమెంటు తరపున ఢిల్లీలో నియమించడం ఎంతవరకు సబబు ? అటువంటి పోస్టు ఎందుకు యిచ్చారు ?

(శ్రీ జె. వెంగళరావు :—రాయబారిగా కాదు. స్పెషల్ కమిషనర్‌గా వేశాము. ఇక్కడ ఆయనను ఏమి చేయమంటారు ? ఇక్కడ సెక్రటేరియట్‌లో వేస్తే ఇన్‌ఫ్లుయన్స్ చెయ్యడానికి వీలు వుంటుంది. వారి రిపోర్టు రాకుండా సస్పెండు చేయడానికి వీల్లేదు.

Sri A. Sreeramulu (Eluru) :—Enquiry has been ordered in 1973. It means, two long years have already passed, and according to Chief Minister's statements, seven charges have practically been proved, and he says there is a prima facie case. When that is so, why the Officer was not placed under suspension. Why do we depend on somebody else recommendation, when there is prima facie case and charges proved. If the A.C.B. has taken two years, either the A.C.B. has to be strengthened or given a new direction ; because two years is very long time.

When will this Enquiry be completed ; what steps the Government would take to ensure that the enquiry is completed atleast in another two months?

(శ్రీ జె. వెంగళరావు :—చాలా త్వరగా కంప్లీట్ చెయ్యమని నేను ఆర్డర్సు పంపిస్తాను. రెండు మాసాలలో ఫైనలైజు చెయ్యమని చెబుతాను. రెండవది—సస్పెండ్ చెయ్యడానికి—ఆయనపై చార్జెస్ ప్రేం చెయ్యవలసి ఉంటుంది. విజిలెన్స్ కమిషన్ నుంచి స్పెసిఫిక్ చార్జెసు వస్తేగాని అవి ప్రేంచేసి చెయ్యడానికి వీలులేదు.

Sri C. V. K. Rao (Kakinada) :—What were those charges on which a prima facie case has been made out? Who was the Officer

incharge at the time the A. C. B. Enquiry started. Whether the same Officer is there for the last four years?

శ్రీ జె. వెంగళరావు :—ఎ. సి. బి. డైరెక్టర్ అప్పుడు వున్నాయనే ఉన్నారు. విజిలెన్స్ కమిషనర్ మాత్రం అప్పుడు వున్నవారు లేరు. కొత్తాయన వచ్చారు. 7 చార్జెసు నేను టేబుల్ పైన పెట్టమంటే పెడతాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :—సస్పెండ్ చేయడానికి పైరిమాఫేసి కేసు వున్నప్పుడు- వేరే రిక మెండేషన్ గాని, లేక ఇతర్రా స్పెసిఫిక్ చార్జెస్ ర్రేం చేసి, అతని ఎక్స్పర్లనేషన్ కాల్ఫర్ చేయడంగాని, ర్రొసీజరల్‌గా ఎమీ అవసరం లేదు. 7 చార్జెస్, పైరిమాఫేసి వుంది అన్నప్పుడు, అటువంటి రెస్పాన్సిబుల్ ఆఫీసర్‌గా వుండేకంటే సస్పెండ్ చేస్తే బాగుంటుందేమో.

శ్రీ జె. వెంగళరావు :—సస్పెండు చెయ్యడానికి నాకేమీ మొగమాటం లేదు. నాకదేమీ లేదు. పరశురామనాయుడుగారు ఎక్స్‌పీరియన్స్‌డ్ ఎడ్వొకేట్. ఒకసారి యిలాగే ఒక పోలీసు ఆఫీసర్‌ను చేస్తే హైకోర్టు స్టే చేసినది. అందువలన, లీగల్ డిఫకల్టీస్ వున్నాయి. చెయ్యాలంటే అయిదు నిముషాల్లో చేస్తాం. కాని ర్రొసీజర్ ఎడాప్టు చెయ్యాలి, అది స్టాండ్ కావాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—7 చార్జెస్ ఆయనపై వున్న తరువాత ఎందుకు సెంట్రల్ గవర్నమెంటునుంచి పర్మిషన్ తీసుకోలేదు? రెండవది—యీ శాస్త్రితో బాటుగా, యీ ఆఫీసర్‌తో బాటుగా, వేరే ఆఫీసర్సు కూడా ఇన్‌వాల్వ్ అయిన వారు వున్నారా? ఆ విధంగా ఇన్‌వాల్వ్ అయిన ఆఫీసర్సు ఇంకా కార్పొరేషన్‌లో వున్నారా? వుంటే, వారిపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ జె. వెంగళరావు :—సస్పెన్షన్‌కు సెంట్రల్ గవర్నమెంటు పర్మిషన్ తీసుకోనక్కరలేదు. ర్రాసిక్యూషన్‌కు తీసుకోవాలి. సస్పెన్షన్‌కు స్టేట్ గవర్నమెంటుకు అధికారం వుంది. ర్రాసిక్యూషన్‌లోకి ఇంకా వెళ్ళలేదు, అందువల్ల వారి పర్మిషన్ అక్కరలేదు. రెండవది-సి. ఎన్. శాస్త్రితోబాటుగా కె. యన్. వెంకటాచారి, వి. వెంటయ్య, ఫార్మర్ సూపరింటెండెంట్స్, అమరేంద్ర, సూపరింటెండెంట్ పేపీ ఆఫీసు. వీరి నలుగురిపై ఎంక్వయిరీ జరుగుతున్నది వెంటయ్య అనే ఆయన 31-5-75 న రిటైర్ కాబోతున్నాడు కాబట్టి, ఆయనపై చార్జెస్ విషయంలో కూడా యీ లోపలనే ఫినిష్ చేయమని గవర్నమెంటు విజిలెన్స్ కమిషన్‌కు ర్రాసినది. ఆ విధంగా ర్రొసీడ్ అవుతున్నాం.

శ్రీ ఎ. శ్రీరాములు :—నేచర్ ఆఫ్ ఎలిగేషన్స్ టేబుల్‌పై పెడతామన్నారు. పెట్టించమని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—పెడతానని చెప్పాను. మొత్తం 17 ఎలిగేషన్స్ ఉన్నాయి. ఈయనపై 7 ఎలిగేషన్స్ ఉన్నాయి. సి. ఎన్. శాస్త్రిపై వున్నవి చదవమంటే చదువుతాను.

Sri J. Vengal Rao:—There are seven charges:

1. Sri C.N. Sastry, I,A,S., Special Officer, Municipal Corporaton of Hyderabad, in collusion with two others, in abuse of his

official position, showed favour to a group of Contractors by allotting them work worth lakhs of rupees, even though they were not the lowest tenders and had not remitted the earnest money in respect of the works.

2. Sri C.N. Sastry, I.A.S., Special Officer, Municipal Corporation of Hyderapad, in abuse of his official position, leased out the slaughter houses of Amberpeth and Jiaguda, to bidders other than the highest bidders and thereby caused loss to the Municipal Corporation of Hyderabad.

3. Sri C.N. Sastry, I.A.S., Special Officer, Municipal Corporation of Hyderabad, in abuse of his official position acquitted by corrupt motive failed to carry out the directions of the Government against M/s Randha & Brothers.

4. Sri C. N. Sastry, I.A.S., Special Officer, Municipal Corporation of Hyderabad, showed favour to one Pratap Engineering Company Hyderabad,/by directly purchasing three-wheelers Tempos without prior sanction of the Government.

5. Sri C. N. Sastry, I.A.S., Special Officer, Municipal Corporation of Hyderabad, in collusion with another showed favour to M/s Standard Construction Company, in letting out the work of forming flexible over C.C. Road, leading from Musheerabad to Narayanguda, over and above 7% of the estimated rate and also permitted use their own betterment contrary to the normal conditions.

6. Sri C.N. Sastry, I.A.S., Special Officer, Municipal Corporation of Hyderabad, in the year 1970, in collusion with another, called for tenders for costructing multi-storeyed buildings in Yadgar Hussaini Kunta, but later cancelled the tenders and refunded the earnest money deposited by the tenderes, and after a lapse of two years allotted this, work to his favourite Contractors without re-calling Tenders and without earnest money being deposited by them.

7. Sri C.N. Sastry, I.A.S. Special Officer, Municipal Corpration of Hyderabad, promoted a U.D.C. to the post of Superintendent-cum Reporter, ignoring to the seniority of others.

These are the seven charges. If you want I will place them on the Table of the House.

DISPUTE BETWEEN LOCAL HINDUS AND MUSLIMS OF KANDUKUR VILLAGE

332—

* 6198-A.–Sri M. Adinarayana Reddy :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that there is a dispute between local Hindus and Muslims of Kandukur village, Kandukur taluk, Prakasam district in respect of 'Jandah chettu' ;

(b) whether the Government are in receipt of a petition from Dr. Sultan Mohiuddin of Kandukur along with the covering letter of Sri M. Adinarayana Reddy, MLA,, in respect of the said matter during 1974 on behalf of local Muslims ;

(c) whether any enquiry has been made in the matter,

(d) if so, whether the substance of enquiry will be furnished to the House.

(e) whether there are any complaints against local officials in this matter; and

(f) if so, the action taken by the Government thereon?

Sri J. Vengala Rao :—(a) Yes Sir.

(b) Yes Sir.

(c) Yes Sir.

(d) The substance of enquiry is placed on the table of the House.

(e) & (f) The complaint against the local Police officials was found to be not true on enquiry.

SUBSTANCE OF ENQUIRY

(Vide answer to clause (d) of L.A.Q.) *6198–A

There is a 'Jandah tree' in Kandukur town. It has been in existance from a very long time and around it a square pial was constructed long back with Cuddapah slabs. There is also a wall on

western edge of the pial with niches on the eastern (inner) side for placing lights. The local muslims have been placing 'Jandahs' over this tree and have been celebrating 'Gandhamahotsavam' every year with active participation of both Muslims and Non-Muslimms. As the wall on the western edge of the pial came into disrepair and likely to collapse, the muslims took up the construction of new wall on 19-8-74 conforming to the old pattern. Some of the barbers who were attending to their profession in the open space on the western side to this wall objected to the said construction with the instigation of Village Munsiff and Sarpanch, Kaudukur. Further they have also given a representation to the Sub-Inspector, who inspected the spot on 23-8-74 made enquiries in the matter and asked the muslims to carry on the construction subject to the condition that they should conform to the old pattern and specifications of the wall. on 25-8-74 when the construction of the wall rose upto a height of about 5', the village Munsiff and his men threatened the muslims with dire consequences if they proceed further with the construction of the wall. The attempt of the Sarpanch to change the name of the tree into that of 'Mahalakshmi tree' did not succeed as many members objected to it. In view of the above position the Village Munsiff and his supporters filed a suit in the Court of the District Munsiff, Kandukur on 4-11-74 for the grant of temporary injunction restraining the Muslims from undertaking any new construction and interfering with the tree. The defendants represented to the court that the Village Munsiff and his supporters has nothing to do with the tree in question. The District Munsiff passed order on 4-11-74 to maintain 'status quo' till court pass final orders. In the meanwhile a compramise has been reached between the two parties on 23-1-75 to the effect that the construction of the wall may be raised to its old height, that the Muslims may carry on their worship etc. as before, that the barbers may continue their profession at the place as before and that the civil suit be withdrawn. The matter is thus settled amicably and there is no communal tension at present.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు):—కాంప్రమైజు కుదిరినట్లుగా ముఖ్యమంత్రి గారి జవాబులో చెబుతున్నారు. ఏ టరమ్సు మీద కాంప్రమైజు కుదిరింది? అందులో సూట్ విత్‌డ్రా చేయాలన్నారు. ఇంతవరకూ సూట్ విత్‌డ్రా చేయలేదు. అది ముస్లింమ్సుకు సంబంధించిన జండా చెట్టు అని స్పష్టంగా వున్నది. దానిని అక్కడ విలేజి మున్సబు, సర్పంచి మున్నగువారు మహాలక్ష్మమ్మ చెట్లుగా మార్చి స్థానిక రాజకీయ స్వార్థాలతో ఆ చెట్టు క్రింద మహాలక్ష్మమ్మ జాతర పెడతామని చెప్పడం జరుగుతున్నది. 19-2-75 వ తేదీన ఒంగోలు

ఎస్. పి. మళ్లా ఒక మీటింగు కన్వీన్ చేశారు. ముఖ్యమంత్రిగారి స్టేటుమెంటులో ఆ విషయం లేదు. అక్కడ తేలప్రోలు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి, పి. ఎం. కూ, సర్పంచికీ ఫాలోయరుగా వున్న వ్యక్తి మహాలక్ష్మమ్మ జాతర చేయబోతున్నాము అని ఎస్. పి. దగ్గర చాలెంజి చేయడం జరిగింది. దానితో సెటిల్మెంటు కుదర కుండానే వెళ్లిపోయారు. ముఖ్యమంత్రిగారు 28-1-75 వ తేదీన జరిగిన సంగతి చెబుతున్నారు. ఇదేమిటి ?

(శ్రీ) జె. వెంగళరావు :—(శ్రీ)నివాసులురెడ్డి గారు బుచెతున్న లేటెస్టు విషయం నాకు తెలియదు. నాకు తెలిసినంతవరకు కాంప్రమైజు ఎఫెక్టు అయింది. ఇద్దరూ కూడ ఒప్పుకొని సంతకాలు పెట్టారు.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీ)నివాసులురెడ్డి :—ఒంగోలు ఎస్. పి. ఫిబ్రవరి 19వ తేదీన మీటింగు ఏర్పాటు చేశారు. అందులో అఫీషియల్స్, నానఫీషియల్స్ ఉన్నారు. కమ్యూనల్ టెన్షన్స్‌ను సర్పంచి, వి. ఎం. ఎంకరేజి చేస్తున్నారని ముఖ్యమంత్రి గారే అంగీకరిస్తున్నారు. ముస్లిమ్స్‌కు సంబంధించిన దెండా చెట్టును మహా లక్ష్మమ్మ చెట్టుగా మార్చాలనీ, భార్యర్సును ముస్లిమ్సు మీద కత్తి కట్టించేటట్లు చేస్తున్నారనీ—వి. ఎం., సర్పంచి ప్రోత్సహిస్తున్నట్లుగా కూడా స్టేటుమెంటులో వున్నది. వారి మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు ?

(శ్రీ) జె. వెంగళరావు :—ఇదివరకు వీరందరినీ కూర్చోబెట్టి మూచువల్ ఎగ్రిమెంటుకు తీసుకురావడం జరిగింది. ఎగ్రిమెంటు రైటింగులో కూడా వున్నది. ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పే లేటెస్టు విషయం కూడా నేను కనుక్కొని చెబుతాను.

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీ)నివాసులురెడ్డి :—సూట్ విత్‌డ్రా చేయాలన్నారు కదా. ఎందుకు విత్‌డ్రా చేయలేదు ? ఫిబ్రవరి 19 న మళ్లా ఒక మీటింగు జరిగింది. ముఖ్యమంత్రి గారు టెలిఫోనులో నైనా కనుక్కొని చెబితే బాగుంటుంది.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ :—ముఖ్యమంత్రిగారికి డిపార్టుమెంటువారు 28-1-75న జరిగిన సమాచారం పంపించారు. 14-2-75 న ఎం. ఎల్. ఏ. (శ్రీ) ఆదినారాయణరెడ్డి గారు దానిని వయొలేట్ చేసిన దానిని గురించి మెమొరాండం పంపించారు ముఖ్యమంత్రి గారికి. అది ముఖ్యమంత్రి గారికి చేరినదా, చేరలేదా ? అందులో యిలా వుంది. "I am sorry to represent that the present Surpanch and village munsiff of Kandukur surprisingly voilated the peaceful settlement." 14-2-75 న వయొలేట్ చేశారని వస్తే ముఖ్యమంత్రి గారు 28-1-75 సమాచారం చెబితే ఎట్లా ?

(శ్రీ) జె. వెంగళరావు :—లేటెస్టు ఏమిటో కనుక్కొని మళ్లా సభ వారికి యిన్‌ఫారం చేస్తాను.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు :—14-2-75 వ తేదీన ఎం. ఎల్. ఏ. గారు వ్రాసిన లెటరు వున్నది. ఆ లెటరు పైన గవర్నమెంటు తీసుకున్న యాక్షన్ ఏమిటి ? ఆ లెటరు ముఖ్యమంత్రి గారి దృష్టికి వచ్చిందా లేదా ?

(శ్రీ) జె. వెంగళరావు :—నేను హాఫ్ హాండ్ గా చెప్పలేను. కనుక్కుని మళ్ళా లేఖెస్టు సమాచారం తెప్పించి చెబుతాను.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :—14-2-75 న ఎం. ఎల్. ఏ. ప్రవాసిన లెటరు ముఖ్య మంత్రి గారికి ఎడ్రస్ చేయబడినది వున్నది. డిపార్టుమెంటు వారు ముఖ్యమంత్రి గారికి సమాధానం పంపించేటప్పుడు లేఖెస్టు పొజిషన్ చెప్పకుండా ఎందుకు వున్నారు?

(శ్రీ) జె. వెంగళరావు :—నేను లేఖెస్టు పొజిషన్ ఏమిటో కనుక్కుని తెప్పించి చెబుతాను అన్నాను కదా.

Sri A. Sreeramulu :—The letter is dated 14-2-75 and answer is being given by the Chief Minister on 13-3-75 ; it means one month has gone. Why the Secretariat has not brought this to the notice of the Chief Minister. Why the Chief Minister should be in January when he is answering the question in March?

(శ్రీ) జె. వెంగళరావు :—శ్రీనివాసులురెడ్డి గారు ఫిబ్రవరి 19 న జరిగినదని చెబుతున్నారు. నేను లేఖెస్టు సమాచారం తెప్పించి చెబుతాను అన్నాను కదా.

Sri M. Nagireddy (Gurajala):— Village Munsif also is a Government servent ; he is involved in this communal tension; he is the man who is creating communal tension. Why not the Government take action against the village munsif?

(శ్రీ) జె. వెంగళరావు :—ఎవరైనా సరే నిష్పక్షపాతంగా యాక్షను తీసుకుంటాము. లేఖెస్ట్ విషయం కనుక్కొని చెబుతాను.

(శ్రీ) పి. నాగేశ్వరరావు (నందిగామ) :—ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు జనవరి 28 వ తేదీన ఎగ్రిమెంటు అయిన తరువాత 14-2-75 న మళ్లా 19-2-75 న అక్కడ మీటింగు జరపడం జరిగింది. 28 వ తేదీ ఎగ్రిమెంటులో అక్కడ సివిలు సూట్ విత్‌డ్రా చేసుకోవాలని వున్నది. అది జిల్లా స్థాయిలో అధికారులతో జరిగిన ఎగ్రిమెంటు. అయినా విత్‌డ్రా చేయడం జరగలేదు. మళ్లా రెండు మీటింగ్సు పిలిచారు అంటున్నారు. ఇంత ఉదాసీన వైఖరి అవలంబించడంలో—డిపార్టుమెంటువారికి కూడా కమ్యూనల్‌గా ఏమైనా సంబంధం వున్నదా? 14 వ తేదీ మీటింగులో ఆ గ్రామంలో ఎవరినీ రానియకుండా ఆ కర్ఫ్యూ పెట్టి, మునసబు—వారిద్దరు మాత్రమే మాట్లాడడం జరిగింది. ఈ వయొలేట్ చేయడంలో మునసబుకూ, సర్పంచికీ ప్రభుత్వాధికారుల మద్దతు ఉన్నదా? ప్రభుత్వం విచారణ వెంటనే జరిపించి యీనాడు పెరిగిపోతున్న కమ్యూనల్ టెన్షన్సును తగ్గించడానికి ఏమి ఆలోచన చేస్తున్నారో చెబుతారా?

(శ్రీ) జె. వెంగళరావు:—28 వ తేదీన జరిగిన వ్యవహారం—నేను ఎంక్వయిరీ చేయించి నిజంగా అట్లా వుంటే యాక్షను తీసుకుంటాము.

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఫిబ్రవరి 19 వ తేదీన ఎస్.పి. మీటింగు పిలిచారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి ఎందుకు తీసుకురాలేదు? 19 వ తేదీ మీటింగులో టరమ్ను కుదరలేదు, ఎబ్రప్టుగా లేచివెళ్ళిపోయారు, ఆ విషయం

వారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాకుండా మాకు వారు జనవరి 23వ తేదీ విషయం చెప్పడం ఘోరంగా వున్నది. వారు టెలిఫోనులో అయినా సమాచారం తెప్పించుకొని రేపు ప్రకటన చేస్తారా?

(శ్రీ జె. వెంగళరావు :—పోస్టుపోను చేసి—యిన్ఫర్మేషను తెప్పించి చెబుతాను.

Mr. Speaker :—The question is postponed.

(శ్రీ వి. శ్రీకృష్ణ :—కమ్యూనల్ టెన్షన్సు వచ్చే ప్రమాదమున్నది కాబట్టి యిమ్మీడియేట్‌గా అక్కడ పూజ జరగకుండా ముఖ్యమంత్రిగారు యిన్‌స్ట్రక్షన్సు పంపిస్తారా?.....

(శ్రీ జె. వెంగళరావు :—నాకు తెలుసు. ఆది నారాయణరెడ్డిగారు నాకు రిప్రజెంటేషను ఇచ్చారు. నేను ఎస్.పీని, కలెక్టరును అక్కడకు వెళ్లమని ఆర్డరు వేశాను. ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటున్నాము.

(శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) :—ఇది మైనారిటీలకు సంబంధించిన విషయం. ఈ తగాదాలలో స్థానికంగా వున్న గ్రామాధికారి పాల్గొంటున్నాడు కనుక, విచారణ విషయం ప్రక్కకు పెట్టి, ఆ గ్రామాధికారిని వెంటనే సస్పెండు చేస్తారా?

Mr. Speaker :—That does not arise. We go to the next question.

POSTING OF SHARE CONTRIBUTION OF THE EMPLOYEES IN THE P. F. CARDS BY A. P. S. R. T. C.

333—

*5272 Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that the Employees and Employers share of contribution have not been posted in the P. F. Cards from 1965-66 onwards by the A. P. S. R. T. C;

(b) whether it is also a fact that reconciliation of posting in the cards with control ledgers has not been effected;

(c) whether it is also a fact that amount of interest has not been credited to individual accounts;

(d) whether it is also a fact that no record is maintained to watch the unposted credits; and

(e) if so, the action taken by the Government and how long will it take to be brought upto date?

Sri J. Chokka Rao :—(a) The Provident Fund accounts upto 31-3-1968 have been closed and depositors' statements of accounts have been distributed to members. The remaining work is

being pulled up expeditiously by the Specially Cell created for this work.

b) The reconciliation of postings in the cards has been completed upto 31-3-1968 and for the remaining period the work is in progress.

c) The amount of interest has been credited to individual accounts upto 31-3-1968.

d) A record is maintained to watch the unposted credits.

e) The Corporation has createda Special Cell to clear the arrears and it expects to bring the work upto-date in a couple of years.

(శ్రీ జె. చొక్కారావు :—(ఎ) ఆర్. టి. సి. ఉద్యోగుల ప్రావిడెంటుఫండు కాతాలను 81-8-1968 వరకు పూర్తి చేశారు. మెంబర్సు కాతా పట్టికలను వారికి అందచేశారు. మిగిలిన పని శీఘ్రంగా పూర్తి చేయడానికి ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేసి కృషి చేస్తున్నారు.

(బి) ప్రావిడెంటు ఫండు కార్డులలో 68 వరకూ అన్ని పోస్టింగ్సూ సరి చేయడం పూర్తయింది. తరువాత సంవత్సరాలకు సంబంధించిన పని కొనసాగుతున్నది.

(సి) మెంబర్సు కాతాలకు 68 వరకూ చెందవలసిన వడ్డీ జమ చేశారు.

(డి) మెంబర్సు కాతాలకు జమకాని కాతాలను గమనించడానికి రికార్డు వున్నది.

(ఇ) పని బకాయి పూర్తి చేయడానికి కార్పొరేషన్ ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసింది. పని రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదు.

(శ్రీ ఎం. నాగిరెడ్డి :—ప్రావిడెంటు ఫండు చెల్లిస్తున్న వారికి కార్డులలో వ్రాయడం, లెక్కలలో వేయడం 1968 వ సంవత్సరము వరకూ జరిగింది అంటున్నారు. ఇప్పటికి 7 సంవత్సరాలై పోయింది. మిగతావి పూర్తి చేయడానికి యింకా రెండు సంవత్సరాలు కావాలి అంటున్నారు. ఇంత ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ఆలస్యమైతే రిటైరయ్యే వారికి కష్టమవుతుంది కదా?

(శ్రీ జె. చొక్కారావు :—ప్రతి ఉద్యోగి కార్డు లోనూ వ్రాయడానికి తగినంత స్టాఫ్ లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైంది. డిపోలు 1964-65 లో ఎక్కువగా పెరగడంవల్ల పని ఎక్కువగా పెరిగింది. 1972 లో ఒక ప్రత్యేక మైన సెల్ ఏర్పాటు చేసి 80 మంది ఉద్యోగులను నియమించి పని చురుకుగా చేయించడం జరుగుతున్నది. రిటైరయ్యే వారి విషయంలో వెంటనే లెక్కలు చూసి వారికి యివ్వవలసిన ప్రావిడెంటు ఫండు యిచ్చే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి.

8.50 a.m.

(శ్రీ వంకా సత్యనారాయణ :—మంత్రిగారు నిమ్మకు నీరెత్తినట్లు చెబుతున్నారు. 1968 వరకు ఫైనలైజ్ ఐనది, ఇంకా రెండు సంవత్సరాలట్లో

పూర్తి అవుతుంది అంటున్నారు. ఇప్పటికి ఏడు సంవత్సరాలైనది. ఇంకా రెండు సంవత్సరాలంటే తొమ్మిది సంవత్సరాలు కావాలన్న మాట. ఇదేమి సమాధానం? రిపైరైన వారికి ప్రత్యేకంగా ఇస్తామంటున్నారు. ఆర్.టి.సి. వారు ఆరు నెలల్లో దీనిని పూర్తి చేసేట్లు చర్య తీసుకుంటారా?

శ్రీ జె. చొక్కారావు :—30 మందితో ఒక సెల్‌ను ఏర్పాటు చేసాం. ఇది సాధారణంగా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం జరుగవలసి ఉంటుంది. ఏ కారణం వల్లనైనా జరుగనప్పుడు ప్రత్యేకంగా చేయవలసి ఉంటుంది. అందుకే 1972 జనవరి నుంచి ఒక సెల్‌ను ఇండివిడ్యుయల్ కార్డులలో నమోదు చేయడానికి వేయడం జరిగింది. 1968 వరకు పని పూర్తి అయినది. 1970 వరకు కూడా నమోదు చేసే పని చాలా వరకు పూర్తి అయినది. ఇంకా ఎక్కువ సెల్స్ వెయ్యాలంటే వెయ్యి, రెండు వేల మంది ఉద్యోగులను ఆదనంగా నియమించవలసి ఉంటుంది. అట్లా చేయవలసిన అవసరం లేదు. రిపైరైన వారికి ఇవ్వవలసిన ప్రావిడెంటు ఫండును లెక్కవేసి ఇవ్వడం జరుగుతుంది. కార్డులలో నమోదు చేసే పని పూర్వం సరిగా జరుగకపోయినా ఇప్పుడు అప్‌టుడేట్ చేసే కార్యక్రమం సరిగా జరుగుతోంది. రెండు సంవత్సరాలలో వారు పూర్తి చేస్తాం అంటున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆరు నెలల్లో కాకపోయినా సాధ్యమైనంత త్వరలో చేయాలని ప్రభుత్వం నుంచి కార్పరేషన్‌కు ఆదేశాలు ఇస్తాం.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఇప్పటికి ఏడు సంవత్సరాలైనది. దానిని భర్తీ చేసుకోడానికి 30 మందితో ఒక సెల్ పెట్టాం అంటున్నారు. ఈ ఆలస్యానికి బాధ్యులెవరు? వారిపై తీసుకున్న చర్య ఏమిటి? పి. ఎఫ్. మొత్తాన్ని ప్రత్యేక మైన ఎక్కౌంటులో డిపాజిటు చేసారా? లేక ఆ డబ్బునుకూడా ఆర్.టి.సి. విలాస ఖర్చులకు ఉపయోగించుకుంటున్నదా?

శ్రీ జె. చొక్కారావు :—ఎన్నో కార్యక్రమాలలో ఇదొక కార్యక్రమం. ఆలస్యం జరిగింది.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఎవరు బాధ్యులు? వారిపై ఏమి చర్య తీసుకున్నారు? ఎక్కౌంట్స్ ఆఫీసరు లేరా? ఇది బాంక్రప్టు మేనేజిమెంటు మాదిరి ఉంది.

శ్రీ జె. చొక్కారావు :—ఎక్కౌంట్స్ ఆఫీసరు ఉన్నారు. ఆడిటు ఉంటుంది. ఈ అంశాలు అన్నీ వస్తాయి. 1972 జనవరిలో సెల్ వేయడం జరిగింది. కార్యక్రమం జరుగుతోంది. డిపాజిటు స్వంత ఎక్కౌంట్‌లో ఉంటుందా, వేరే ఎక్కౌంటులో ఉంటుందా అనే వివరాలు నా వద్ద లేవు. ఉద్యోగులకు ఇవ్వవలసిన పి. ఎఫ్. సురక్షితంగా ఉంది. అందులో ఎటువంటి అనుమానం లేదు.

శ్రీ ఎ. శ్రీరాములు :—బాధ్యులైన వారిపై ఏమి చర్య తీసుకున్నారంటే సమాధానం రాదేమి? సెల్ వేయడం చర్య తీసుకోడం కాదు.

శ్రీ జె. చొక్కారావు :—స్టాఫ్ లేదు, ఎక్కువ స్టాఫ్ కావాలని వారు కోరారు. విచారణ చేసి స్టాఫ్‌ను వేసారు. ఏ ఉద్యోగులు తప్పు చేస్తారన్నది,

కార్పొరేషన్ ఎవరిపై చర్య తీసుకున్నది నా వద్ద సమాచారం లేదు. ఈ పనిని త్వరగా చేయించడమే ముఖ్యమైన అంశం.

శ్రీ సి. వి. కె. రావు :—ఈ మొత్తాన్ని ప్రావిడెంటు ఫండుకు సంబంధించిన రీజినల్ కమిషనరుకు జమ చేయాలి కదా. ఆ విధంగా జమ చేసారా? ఇచ్చే కార్డులు ఎపిఎస్ఆర్టిసి వారే ప్రత్యేకంగా ఇస్తున్నారా? రీజినల్ కమిషనరు నుంచి పిరియాడికల్‌గా స్టేటుమెంట్సు వస్తాయికదా. మంత్రిగారు చెప్పేదిచూస్తే చాలా పనులున్నాయి, అందులో ఇదొకటి అన్నట్లు ఉంది. వర్కరుకు ఎంత డబ్బు ఉన్నదో, అతని నుంచి తీసుకున్న డబ్బు, సరిగా లెక్క చెప్పలేని డిపార్టుమెంటు వర్కర్సు యెడల ఎటువంటి శ్రద్ధ తీసుకోగలదు? దీనిపై తక్షణం చర్య తీసుకుని ఇందుకు కారకులైన వారిపై చర్య తీసుకుంటారా అని అడుగుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు :—ఉద్యోగి ఎంత కంట్రిబ్యూట్ చేస్తాడో దానికి సమానంగా కార్పొరేషను కూడా కంట్రిబ్యూట్ చేస్తుంది. రిటైరయేవారికి లెక్క కట్టి ఇస్తారు. ఆలస్యానికి తీసుకున్న చర్య మనవి చేసాను. అంతకంటె మనవిచేసేది లేదు.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ) :—ఏడు సంవత్సరాలైనది. ఇంకా రెండు సంవత్సరాలు అంటున్నారు. ఈ ఆలస్యానికి బాధ్యులైనవారిపై చర్య తీసుకోడం ఒక విషయం. 1972 జనవరిలో సెల్ ఏర్పాటు చేసాం అన్నారు. ఇప్పటికి మూడు సంవత్సరాలైనది. ఇంకా రెండు సంవత్సరాలు తీసుకునే బదులు అదనంగా స్టాఫ్ నియమించి ఆరునెలల కాలంలో పూర్తి చేస్తారా?

శ్రీ జె. చొక్కారావు :—రిటైరైన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే లెక్క చూసి ఇచ్చే ఏర్పాటు ఉంటుంది. ఆరు నెలల్లో కాకపోయినా రెండు సంవత్సరాల కంటె తొందరగా చేయడానికి ప్రయత్నం చేయాలని కార్పొరేషనుకు ఆదేశాలు ఇస్తాము.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ప్రతి నెల వర్కర్ల నుంచి డబ్బు తీసుకుంటుంటే లెడ్జర్లలో పోస్టు చేస్తున్నారా? లేక ఆ పని కూడా మిగిలి ఉందా? కార్డులపై వేయడమే ఐతే అది అంత పైం తీసుకోవలసిన పని కాదు. తొందరగానే చేయవచ్చు. ఎప్పటికప్పుడు ఇండివిడ్యుయల్ కంట్రిబ్యూషన్స్ లెడ్జర్లలో పోస్టు అవుతున్నవా? లేక ప్రతి నే బిల్లు తీసుకుని పోస్టు చేసుకోవలసిన పరిస్థితి ఉందా?

శ్రీ జె. చొక్కారావు :—కంట్రిబ్యూషన్‌కు సంబంధించి 1970 వరకు ఇండివిడ్యుయల్ కార్డులమీద వేసేటప్పుడు అన్నీ టాలీ చేసుకునే వేయవలసి ఉంటుంది. రికార్డు లేకపోతే రిటైరైన వారికి వెంటనే ఎట్లా ఇవ్వగలుగుతాం?

PERSONS PUNISHED BY MOBILE COURTS IN TWIN CITIES

334—

*4865 Q.—Sri G. Bhoopathi (Neralla S.C.):—Will the Minister for Agriculture be pleased to state:

(a) the number of persons punished by the Mobile Courts in twin cities from the date of their inception; and

(b) the income derived by the R. T. C. through mobile courts?

Sri J. Chokka Rao :—(a) 15,472 persons were punished till the end of December, 1974.

b) Rs. 25,695-05 till the end of December, 1974.

(శ్రీ జె. చొక్కారావు :—(ఎ) డిసెంబరు 1974 చివరవరకు 15472 మంది వ్యక్తులు శిక్షించబడ్డారు. (బి) డిసెంబరు 1974 చివరవరకు రు. 25,695-05 పై.

(శ్రీ బి. భూపతి :—కార్పొరేషనుకు దొంగలనుంచే 25 వేలు వస్తే రోజుకు ఎంత ఆదాయం వస్తుందో చెబుతారా ?

(శ్రీ జె. చొక్కారావు :—ఒక్కొక్కరిమీద రూపాయి ఆ విధంగా శిక్ష వేస్తారు. అది కూడా లేకపోతే ఒక రోజు శిక్ష అనుభవించడం ఆ విధంగా ఉంటుంది. మొబైల్ కోర్టువల్ల ప్రతిరోజు సుమారు నాలుగైదు వేలు ఆదాయం పెరిగిందని అంచనా.

(శ్రీ వి. చక్రధరరావు (నిజామాబాద్) :—మొబైలు కోర్టులు పెట్టిన తరువాత కండక్టర్ల నిర్లక్ష్యం పెరిగిందని తెలుస్తున్నది, అది వాస్తవమేనా ?

(శ్రీ జె. చొక్కారావు :—అది వాస్తవంకాదు. 9-00 a. m.

(శ్రీ వి. నాగేశ్వరరావు :—మొబైలు కోర్టులు పెట్టడంవల్ల అవినీతి తగ్గిందని సగర్వంగా మంత్రిగారు చెబుతున్నారు. ప్రయాణీకుల అవినీతిని అపగలిగి ఉండవచ్చును కాని ఆర్. టి. సి. లో జరిగే కుంభకోణాలు కూడా విచారణ చేయడానికి ఉత్సాహం చూపుతారా ?

(శ్రీ జె. చొక్కారావు:—అన్ని రకాల లోపాలు తొలగించడానికి వీలైతే దానిలో కూడా ఉత్సాహం చూపెడతాం.

شری سید حسن (چارمینار) :— موبائل کورٹ کے جرمانوں سے جو آمدنی ہوتی ہے وہ آر ٹی سی کو کیوں جاتی ہے ۔ عدالتوں کو جانا چاہئے ۔

شری جے ۔ چکا راؤ ۔ کچھ آمدنی عدالتوں کو جاتی ہے اور کچھ آر ٹی سی کو جاتی ہے ۔ کیونکہ موبائل کورٹس کے لئے آر ٹی سی بسس فراہم کرتی ہے ۔

(శ్రీ పి. రామచంద్రారెడ్డి :—మొబైలు కోర్టులు చాలా ఉపయోగకరమని తెలిసినది. కనుక వీలైతే జిల్లాకు అటువంటి మొబైలు కోర్టులు పెడతారా ?

(శ్రీ జె. చొక్కారావు:—దానికి ఆలోచిస్తాం.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఇటీవల గత నెలాఖరులో ఒక ఉద్యోగి లా గ్రాడ్యుయేటు బస్సులో ప్రయాణం చేస్తుంటే మూడుసార్లు

చెకింగ్ వారు వచ్చి బస్సు నిలిపి డిలే చేశారు. ఆఫీసు టైము కావస్తున్నదని ఆ ప్రయాణం చేస్తున్న ఉద్యోగి అంటే వెంటనే సబ్ ఇన్‌స్పెక్టరును పిలిచి మొబైలు కోర్టుకు తీసుకుని వెళ్ళడం, నేను ఏమీ పొరపాటు చేయలేదు, ఆలస్యం కాకుండా బస్సు మూవ్‌మెంట్‌లోనే చెకింగ్ చేస్తే బాగుంటుందని చెప్పినా వినకుండా అబ్‌స్ట్రక్టింగ్ ఎ పబ్లిక్ సర్వెంట్ ప్రం డూయింగ్ హిజ్ డ్యూటీ అనే ఐ పి. సి. సెక్షను క్రింద 10 రూపాయలు జరిమానా అది చెల్లించకపోతే మూడు రోజులు శిక్ష విధించారు. అతని దగ్గర 10 రూపాయలు లేకపోతే ఒక మర్చెంటును అడిగి కట్టారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

(శ్రీ) జె. చొక్కారావు :—అధ్యక్షా, ఈ సంఘటన మా దృష్టికి రాలేదు. ఏ డేటున జరిగిందో చెబితే తప్పకుండా దానిని విచారిస్తాను.

(శ్రీ) చీకటి పరశురాంనాయుడు :—అధ్యక్షా, మొబైలు కోర్టువల్ల అన్యాయం జరగడానికి అవకాశం ఉంది. పాసెంజర్సును హెరాస్ చేస్తున్నారు. మొబైలు కోర్టు ద్వారా పాసెంజర్సును కన్‌విక్టు చేయడం తప్పుడు పాలసీ. కనుక మొబైలు కోర్టును అబాలిష్ చేస్తారా ?

(శ్రీ) జె. చొక్కారావు :—అటువంటిది ఏమీ తెలియలేదు. (శ్రీ)నివాసులు రెడ్డిగారు చెప్పినది మొదటిసారి విన్నాను. కాని మొబైలు కోర్టును రద్దుచేసే ఆలోచన లేదు.

(శ్రీ) ఎం. నాగిరెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు పిల్‌ఫరేజీని అరికట్టడంకోసం తీసుకునే చర్యలలో ఒకటి మొబైలు కోర్టు అనుకుంటాను. అసలు మన స్టేటులో పిల్ఫరేజి ఏ మోతాదులో ఉంది ? ఇతర స్టేటులలో ఏ మోతాదులో ఉంది. వాటికంటె మన దగ్గర ఎక్కువ ఉందా తక్కువ ఉందా ? పిల్ఫరేజిని అరికట్టడానికి మొబైలు కోర్టులతోపాటు యింకా ఏ ఏ చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది ?

(శ్రీ) జె. చొక్కారావు :—టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారిని, ఫుట్-బోర్డు మీద ప్రయాణం చేసేవారిని బస్సు నడుస్తుంటే పరుగెత్తి ఎక్కేవారిని నిరోధించడానికి మొబైలు కోర్టును పెట్టడం జరిగింది. జిల్లాలలో మాత్రం మొబైలు కోర్టులు లేవు. అక్కడ చెకింగ్ స్టాఫ్‌ను ఎక్కువచేసి చెకింగ్ చేయడం కూడా జరుగుతున్నది. గత సంవత్సరం కంటే దీని లోపాలు దినదినం తక్కువ అవుతున్నవి.

(శ్రీ) ఎం. వాగిరెడ్డి :—పిల్ఫరేజి ఏ శాతంలో ఉంది ?

(శ్రీ) జె. చొక్కారావు :—నా దగ్గరలేదు. మొబైల్ వ్యాను పెట్టి నందువల్ల ఇదివరకటి కంటె ఆదాయం పెరిగింది.

(శ్రీ) ఎన్. వెంకటయ్య (కొడంగల్) :—అధ్యక్షా. జిల్లాలలో పాసెంజర్స్ మీద చాలా అక్రమాలు జరుగుతున్నది. 50 సీట్సు ఉన్న బస్సులో 150 మందిని ఎక్కించి 50 టిక్కట్లు మాత్రమే యిచ్చి తక్కిన 100 టిక్కెట్లు డబ్బు తీసేయడం జరుగుతున్నది, అందుచేత జిల్లాలలో కూడా మొబైలు కోర్టును పెట్టే ఆలోచన ఉందా ?

(శ్రీ) జె. చొక్కారావు :—అది ఆలోచనలో ఉంది.

(శ్రీ) చీకటి పరశురాం నాయుడు :—అధ్యక్షా. ఈ కేసులలో స్టాఫ్ మీద పెట్టినవి ఎన్ని కేసులు? పాసెంజర్సు మీద పెట్టిన కేసులు ఎన్ని? పాసెంజర్సు మీద పెట్టిన కేసుల నేచరు ఏమిటి?

(శ్రీ) జె. చొక్కారావు :—వివరాలు నా దగ్గరలేవు.

(శ్రీమతి) జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా. మొబైలు కోర్టును పెట్టడం చాలా మంచిది. పాసెంజర్సు హరీబరీగా ఎక్కుతారు. కనుక ఎక్కక ముందే అడ్వాన్సుగా టిక్కెట్టు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) జె. చొక్కారావు :—పీక్ అవర్సులో ఈ పద్ధతి ఉంది. అడ్వాన్స్‌గా టిక్కెట్టు యివ్వడం యింకా ఎక్కువ చేయాలనే ప్రయత్నం చేస్తుంది కార్పొరేషను.

(శ్రీ) సి.వి.కె. రావు :—మంత్రి గారికి ఒక సూచన చేస్తున్నాను. ఒక రహస్య వేషములో నాతో వస్తే ప్రయాణం చేస్తే టిక్కెట్టు కొనుక్కుని ప్రయాణం చేస్తే యినస్పెక్టర్సు ఏ విధంగా డిక్టటోరియల్‌గా ప్రవర్తిస్తారో మంత్రి గారికే పది రూపాయలు జరిమానా పడే పరిస్థితి ఎట్లా వస్తుందో తెలుసుకోవచ్చును. కనుక రహస్య వేశంలో రావడానికి అంగీకరిస్తారా?

(శ్రీ) జె. చొక్కారావు :—అధ్యక్షా. నేను మారువేషములో పోవలసిన అవసరం లేదు. ఏమి లోపాలున్నవో తమ దయవల్ల నాకు తెలుస్తూనే ఉంది.

(శ్రీ) సి.వి.కె. రావు :—సర్వజ్ఞులమని అనుకోకండి. మారువేషంలో రావడానికి అంగీకరించండి.

(శ్రీ) జె. వెంగళరావు :—ఆడవేషం వేయమంటారా, మగవేషం వేయమంటారా?

(నవ్వులు)

(శ్రీ) వంకా సత్యనారాయణ :—దయచేసి ఆడవేషం మాత్రం వద్దనండి.

(శ్రీ) ఎన్. అమరనాధరెడ్డి (వాయిల్ పాడు) :—టిక్కెట్టు రేట్లు పెంచిన తరువాత ఆదాయం పెరిగినదా లేక మొబైలు కోర్టును పెట్టినందువల్ల ఆదాయం పెరిగినదంటారా? దేనివల్ల ఎంత పర్సంటేజి పెరిగింది?

(శ్రీ) జె. చొక్కారావు :—టిక్కెట్టు రేట్లు పెంచకపూర్వం మొబైలు కోర్టువల్ల కొంత ఆదాయం పెరిగింది. టిక్కెట్టు రేట్లు పెంచిన తరువాత కూడా కొంత పెరిగినమాట వాస్తవం.

VACANT POSTS OF CIVIL ASST. SURGEONS IN THE STATE.

335—

*5815 Q.—Sri Nallapa reddy Sreenivasulreddy :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of vacant posts of Civil Assistant Surgeons existing in the State by the end of November, 1974 ; and

(b) why those posts have not so far been filled up ?

The Minister for Health and Medical (Sri K. Rajamallu):—

(a) 145 vacancies on regular side 101 vacancies under Family Planning Programme.

(b) 145 vacancies of Civil Assistant Surgeons on regular side have since been filled up by making temporary appointments of 145 Medical Graduates in G. O. M. S. No. 195 Health dated 4-3-1975. As regards the 101 vacancies under Family Planning Programme, these posts cannot be filled up as the Government of India who are meeting cent percent expenditure on these posts, have imposed cut in allocation of funds under Family Planning Programme.

(శ్రీ) నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, యమ్.బి.బి.యస్. పాసైన ఏ బేచ్ వారి వరకు ఉద్యోగాలు యిచ్చారు ? ఇంకా ఎంత మంది మిగిలి వున్నారు ? 1974 నవంబరు వరకు వున్న పరిస్థితి చెప్పారు. ఈ నాటి వరకు ఫామిలీ ప్లానింగ్‌లో గాని, రెగ్యులర్ లైనులో గాని ఎన్ని సివిల్ అసిస్టెంటు
9-10 a. m. సర్జెన్స్ పోస్టులు ఖాళీలు వున్నవి. వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ?

(శ్రీ) కె. రాజమల్లు :—ఫామిలీ ప్లానింగ్ మేరకు 101 పోస్టులు ఖాళీగా వున్నవి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి మొత్తము గ్రాంటు రావాలి. అది రాలేదు. మిగతా పోస్టులు ఫిల్ అవ్ చేశాము. ఇంకా 1800 మందికి పైగా వున్నారు. 1968 వ బేచ్ వరకు యివ్వడం జరిగింది. ఆ బ్యాచ్‌లో కూడ కొంత మంది మిగిలి వున్నారు.

Sri A. Sreeramulu:—What is the basis on which the Selection of the candidates has been made for the temporary appointments ?

Sri K. Rajamallu:—The basis, I have already explained. Keeping in view the number of Medical Graduates, and the availability of vacancies, and their numbers in each district, the appointments are made.

Sri A. Sreeramulu:—It is a highly complicated method. I have not understood.

(No reply)

(శ్రీ) సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు):—జిల్లా స్థాయిలో వున్న ఖాళీలను బట్టి రిక్రూట్ చేస్తామంటున్నారు. డాక్టర్ కోర్సు చాల ఖరీదైన చదువు. పేదవర్గాల నుంచి వచ్చినవారు కూడ చదువుకొంటున్నారు. వారికి కూడ ఉద్యోగాలు దొరకడం లేదు. సంవత్సరం వారీగా రిక్రూట్ చేస్తున్నారు. పేద వర్గాల నుంచి వచ్చిన వారనేది గమనించి వారికి త్వరగా పోస్టింగ్ యిచ్చే విషయాన్ని ఆలోచిస్తారా ?

(శ్రీ) కె. రాజమల్లు :—వారికి కేటాయించిన 14, 4 శాతము పరిహారము వారికి యివ్వడము జరుగుతున్నది.

(శ్రీ) ఎ. శ్రీరాములు :—ఏ జిల్లాకు చెందినవారిని ఆ జిల్లాకే వేశా మంటున్నారు. Is this not violative of Article 16 of the Constitution, because Government has absolutely no right to select people from a particular area and post them to a particular area. Secondly, is the merit the criteria or the year of passing the criteria? మెరిట్ కన్సిడరేషన్ తీసుకొన్నారా? ఇయర్ ఆఫ్ పాసింగ్ క్రియిటీరియాగా తీసుకొన్నారా?

Sri K. Rajamallu:—Year of passing is the criterion. I have already stated that the appointments were made on adhoc basis. Again these candidates have to go to Public Service Commission and complete all the other formalities.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—ఫామిలీ ప్లానింగ్ దానికి ఇండియా ప్రభుత్వం పూర్తి డబ్బు యిస్తారు. మనము రిక్రూట్ చేయకుండా వుండుటవల్ల ఆ డబ్బును యివ్వడం మానివేశారా? ఇన్ యాంటిసిపేషను మనము రిక్రూట్ చేయవచ్చును కదా. తరువాత డబ్బు డ్రా చేయవచ్చు. అసలు కేంద్ర ప్రభుత్వం తన కమిట్ మెంటును విత్ డ్రా చేసుకొన్నారా?

(శ్రీ) కె. రాజమల్లు :—విత్ డ్రా చేసుకొనలేదు. డబ్బు కొరతవల్ల దేశంలోని అన్ని రాష్ట్రములలోనుకూడ ఫామిలీ ప్లానింగ్ అలాట్ మెంటును కట్ చేశారు. పిలైనంత త్వరలో కొంతఅయినా రెస్టోర్ చేయాలి. అప్పుడు ఈ పోస్టులను ఫిల్ అప్ చేయడానికి వీలుంటుంది.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమును అబాన్‌డన్ చేయలేదు. మొత్తం డబ్బు వారిస్తున్నారు. ఇన్ యాంటిసిపేషన్ మనం ఎందుకు ఫిల్ అప్ చేయకూడదు?

Mr. Speaker :—They have not abandoned. The cut has been imposed on allocation of funds.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—కట్ ఇంపోజ్ చేశారంటున్నారు. కేంద్రం ఈ స్కీమును అబాన్‌డన్ చేయలేదు. The Government can recruit Doctors

Sri K. Rajamallu:—How can we do that unless we get financial aid from Government of India. We are trying to get the aid restored. As soon as it is restored, we will take action.

(శ్రీ) జె. దామోదరరావు (బుగ్గారం) :—డాక్టర్లు గవర్నమెంటు ఉద్యోగాలకు కలవుపెట్టి ప్రైవేటు ప్రాక్టీసు చేసుకొంటున్నారు. అటువంటి ఖాళీలు ఎన్నివున్నాయి? వారికి నోటీసులు యిచ్చి వారిని ఆ పదవులనుంచి తొలగించి ఆ ఖాళీలను పూర్తిచేసే దాన్ని గురించి విచారిస్తారా?

(శ్రీ) కె. రాజమల్లు :—ప్రభుత్వము విచారిస్తున్నది. అటువంటి కేసులు ఎన్ని వున్నవో ఎగ్జామిన్ చేయిస్తున్నాము. ఎవరైతే పనిలో లేరో వాటిని ఫిల్ అప్ చేయడానికి చర్య తీసుకొనబోతున్నాము.

(శ్రీమతి) జె. ఈశ్వరీబాయి :—ఫిల్ అప్ చేసిన వాటిల్లో షెడ్యూల్డ్ కాస్టు, షెడ్యూల్డు ట్రైబ్స్ వారికి సంబంధించిన లిస్టు మెయిన్ టెయిన్ చేస్తున్నారా?

అడ్‌హాక్‌గా వేశాము పబ్లిక్ సర్వీస్ కమీషన్ కూర్చోవాలంటున్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎన్ని సంవత్సరములకొకసారి కూర్చొంటుంది?

(శ్రీ) కె. రాజమల్లు :—ఎగ్జాక్టు ఫిగర్ నాకు జ్ఞాపకము లేదు. 14, 4 శాతము లెక్క ప్రకారము మెయిన్ టెయిన్ చేస్తున్నాము, 45 లోను 11, 12 మెడ్యూల్డ్ కాస్టు వారికి వచ్చినవి. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి వచ్చినవి. రిక్రూట్‌మెంటు పైన బ్యాన్ వుండుటవల్ల ఈ మధ్య ఫిల్ అప్ చేయలేదు. ఇప్పుడు సర్వీస్ కమీషన్‌కి పంపుతున్నాము.

Sri Ramchandra Reddy :—There are about 1800 non-employed Medical Graduates. Whether the Government will consider the suggestion of grouping a few villages and appointng them temporarily; for a group of villages, and give them compensatory allowance, till they get regular jobs.

Sri K. Rajamallu ;—I have already mentioned in my Budget Speech, that we are going to utilise the services of all these unemployed Doctors.

(శ్రీ) పి. (శ్రీ) రామమూర్తి (నాగరికటకం) :—హాఫ్ ఎ మిలియన్ జాబ్స్ స్కీము క్రింద కేంద్రం యిచ్చిన ఫండ్స్‌తో కొంతమంది డాక్టర్లను నెలకట్టు చేసి సం. రం పాటు నెలకు 400 రూ. లు జీతము యిస్తూ ఉద్యోగాలు యిచ్చారు. వారికి ఉద్యోగాలు దొరికినవని ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజెస్‌లో వారి పేర్లు తొలగించారు. వారిని ఇప్పుడు కంటిన్యూ చేయడం లేదు. అటువంటి వారికి ఈ ఖాళీలలో ఫిల్ అప్ చేయడానికి ప్రిఫరెన్స్ యిస్తారా?

(శ్రీ) కె. రాజమల్లు :—ప్రిఫరెన్స్ యిస్తారు. అటువంటివారు వుంటే తప్పనిసరిగా ఆలోచిస్తాము.

(శ్రీ) సి. పీటర్ పాల్ :—14 శాతము మెయిన్ టెయిన్ చేస్తున్నామంటున్నారు. ఆ 14 శాతానికే లిమిట్ చేస్తున్నారా? జనరల్ పూల్‌లో కూడ మెరిట్ వున్నప్పుడు మెరిట్ ప్రకారముగా రిక్రూట్ చేస్తారా?

(శ్రీ) కె. రాజమల్లు :—మెరిట్‌లో వచ్చినవారిని లెక్కలోకి తీసుకొన కూడదని ఆలోచిస్తున్నాము.

(శ్రీ) యమ్ నాగిరెడ్డి :—1969 వరకు తీసుకొన్నామన్నారు. అంటే 1969 లో పాస్ అయినవారనా లేక అంతవరకు హౌస్ సర్జెన్స్ కోర్స్‌ని పూర్తి చేసిన వారనా? ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించడానికి నిర్ణయము తీసుకొన్నట్లు ప్రకటనలు వస్తున్నవి. అది ఎప్పటినుంచి అమలులోకి వస్తుంది?

Sri K. Rajamallu :—It is under the active consideration of the Government. Very soon we are going to take a decision.

1969 అంటే హౌస్ సర్జెన్ కోర్సు పూర్తిచేస్తే నే మొత్తము కోర్సు పూర్తి చేసినట్లు, హౌస్ సర్జెన్ కోర్సు పూర్తిచేయకుండా వుంటే కోర్సు కంప్లీట్ కాదు.

(శ్రీ) యమ్. నాగిరెడ్డి :—1969 వరకు వున్న డాక్టర్లను ఆప్పాయింట్ చేశామన్నారు. 1969 నాటికి హౌస్ సర్జెన్ కోర్స్ పూర్తి అయినవారనా?

(శ్రీ) కె. రాజమల్లు :—హౌస్ సర్జెన్ కోర్సు పూర్తి చేస్తేనే డాక్టరుగా తీసుకొనే అవకాశము వుంటుంది.

(శ్రీ) పి. చక్రధరరావు :—నిజామాబాదు హాస్పిటల్ లో 4 మాసాల నుంచి అనస్తీషియిస్ట్ లేక ఆపరేషన్స్‌కి చాల యిబ్బందిగా వుంటున్నది. మంత్రిగారికి పిటిషన్ కూడ యిచ్చి వున్నాము. ఆపరేషన్స్‌కి హైదరాబాదు రావలసి వస్తున్నది. వెంటనే అక్కడ అనస్తీషియిస్ట్‌ని పోస్ట్ చేస్తారా ?

(శ్రీ) కె. రాజమల్లు :—వేస్తాము.

Sri Syed Hasan (Charminar):—Sir, all over the globe, even in the advanced countries our Medical Graduates were welcomed. But even they are being refused just as the Engineers from India.

Yesterday, the Minister said that he was thinking of reducing the number of Medical Students. Since the time he has taken over, he had been promising he would fill up the vacancies. But when would that be done ?

Sri K. Rajamallu :—We have filled up almost all the posts, excepting one or two which required Specialists. That may be here and there.

As far as the reduction in the intake of students is concerned, this problem is very seriously being looked into, and I would invite suggestions from all the Hon'ble Members when we are about to participate in the Budget Discussion. Then I will be able to give my mind as well as the Government's.

(శ్రీ) డి. ప్రకాశం (అద్దంకి) :—అధ్యక్షా, ప్రతి సంవత్సరమూ మెడికల్ కాలేజీలనుండి చాలామంది వస్తున్నప్పటికి తాలూకా హెడ్‌క్వార్టర్సులో ప్రభుత్వ హాస్పిటల్స్‌ను డెవలప్ చేయలేని పరిస్థితిలో వున్నారు అద్దంకి తాలూకా హెడ్ క్వార్టర్సు అయిన తరువాత ప్రభుత్వ హాస్పిటల్‌ను చేయాలని పదే పదే చెప్పడం జరిగింది. కాని జరుగలేదు. అలా అప్ గ్రేడ్ చేసినందువల్ల నలుగురైదుగురిని అజ్జార్వ్ చేసుకోడానికి వీలు అవుతుంది గదా, అలా చేస్తారా ?

(శ్రీ) కె. రాజమల్లు :—చాలా తాలూకా హెడ్ క్వార్టర్సును అయిదవ ప్లాను చివరలో అప్‌గ్రేడు చేయాలని వుంది.

Sri D. Venkatesam :—The hon. Minister said that he has told every thing about the skilled people and how to employ them. So far the Demand has not come to the House. In this connection I request the Minister to say what are the proposals before the Government to utilise these skilled people and on what basis and on what lines ?

Sri K. Rajamallu :—Is it about the Medical Graduates ?

Sri D. Venkatesam :—You said that some 1800 people are still unemployed.

Sri K. Rajamallu :—You have not gone through my Budget Speech. It is to-day.

Sri D. Venkatesam :—Kindly enlighten us.

Sri K. Rajamallu :—Yes.

9-20 a. m. No. Of Posts Existing in the Intermediate Cadre in Health and Medical Department

336—

*5589 Q.—Sri Nallapareddi Sreenivasulreddi:—Will the Minister for Health and Medical be pleased to state:

(a) the number of posts existing in the Indermediate cadre i.e. between Civil Assistant Surgeons and Civil Surgeons in the state; and

(b) whether there is any proposal to increase the number of posts in the Intermediate cadre?

The Minister for Health & Medical (Sri K. Rajamallu):— (a)100 Posts of Deputy Civil Surgeons between Civil Assistant Surgeons and Civil Surgeons in the scale of Rs. 600-1000 have been created recently in G.O.Ms. Fo. 67, Health, dated 28-1-1975.

(b) The cadre itself has been created only recently. Immediafely there is no proposal as such. However it will be takenup for consideration as and when the finances permit.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, 1969 లో డి. ఎం. ఎస్. ఒక ప్రపోజలు పంపించారు, 600 పోస్టులు యింటర్మీడియరీ కేడరులో సృష్టిస్తే బాగుంటుందని, యిప్పటికి అసిస్టెంటు సర్జన్స్ 600 బేసిక్ అందుకొని వున్నారు, ఎడిషనల్ ఎక్స్‌టెండిచరు రెండు లక్షల పైగా వుండరు. 600 పోస్టులు క్రియేట్ చేసినప్పటికి, అందువల్ల పునరాలోచన చేసి 600 పోస్టులు క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ కె. రాజమల్లు :—సివిల్ అసిస్టెంటు సర్జన్స్‌తో మాట్లాడాను. ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నాము. 15 పర్సెంటు ఆఫ్ ది టోటల్ పోస్టును అని ఒప్పుకోవడం జరిగింది. డబ్బు లేనందువల్ల in a phased programme we will take up. డబ్బు పరిస్థితి బాగున్నప్పుడు చేస్తాం. 15 పర్సెంటు అంటే మీరు చెప్పిన నెంబరే వస్తుంది.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—ముఖ్యమంత్రి గారు ఏలూరు పోయినప్పుడు చెప్పారు. 600 పోస్టులు, రెండు లక్షల రూపాయలకు ఒప్పుకున్నారు. ఇప్పుడు ఆ మాట మీద నిలబడడం లేదా?

(శ్రీ కె. వెంగళరావు :—ఆ మాట మీద నిలబడుతున్నాను, అప్పుడే స్టేటు మెంటు చేశాను, శ్రీరాములు గారు కూడా వున్నారు. రెండు లక్షలు అయితే ఒప్పుకుంటాను అన్నాను.

Sri N. Amaranatha Reddy :—Whether ad-hoc rules were framed for the intermediary posts or not? Whether the intermediary cader applies to Dental Faculty also?

Sri K. Rajamallu :—Ad hoc rules have been framed and they have been sent to the Government They are under consideration. Within a couple of days they are coming out, According to the decission taken we that are going to take up the implementation of the 100 posts. It applies to Dental Faculty also.

Sri S. Jaipalreddi (Kalvakurthi):—When the Government admits that the financial implication to increase the number of 600 posts, is only Rs. 2 lakhs and odd in the financial year 1975-76, why not the Government make a commitment to this effort right now?

శ్రీ జె. వెంగళరావు:—కమిట్‌మెంటు యిక్కడగాదు అక్కడ చేశాను. రెండు లక్షలు అమలు చేస్తాము, రెండు లక్షలకంటే ఎక్కువ అయితే కన్సిడరు చేస్తాను అని చెప్పాను.

Sri A. Sriramulu:—The figure Rs. 2 lakhs need not be so very sacrosanct. After all it is an approximate figure. I am sure the Finance Department would exaggerate this figure and make it impossible either for the Health Minister or the Chief Minister to accept it. There is a way of calculating the expenditure. The Finance Department takes the verage of the new scale. They don't take what exactly is the addiaonal money that is likely to go into the pands of the Doctors and that is not worked out. Most of the Doctors are already drawing more than Rs. 600/—That is why I want to ask the Minister, whether he will prepare a list of all the Doctors who are eligible for this post with the paesent pay drawn by them and then calcutate the additional expenditure to be guided by the averages.

Sri J. Vengala Rao:—In principle we have agreed for this 15%

శ్రీరాములు గారు చెప్పినట్లు ప్రభుత్వం చాలా సింఫథిక్‌గా వుంది. వారిని ఎంకరేజ్ చేయాలనే వుంది.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఫై నాన్స్ డిపార్టుమెంటు యావరేజ్ క్యాలిక్యులేషన్ అని చేస్తుంది, 600–1200 స్కేల్, 1200 ప్లస్ 600, 1800 బై రెండు, 900 అంటే 300 డిఫరెన్స్ వస్తుంది. ఈ పద్ధతిలో లెక్కలు చేస్తూ ఏది కూడా దళాభ్దాలుగా శాంక్షన్ గాకుండా చేస్తున్నది. దయచేసి యిది దృష్టిలో పెట్టుకొని ఫండమెంటల్ రూల్సు లోని ఎడిషనల్ ఎక్స్‌పెండిచరు చేసే విధానము గాకుండా యాక్చువల్‌గా వర్కవుట్ చేసేట్లు చూస్తారా?

Sri K. Rajamallu :—I will do that.

AMENDMENT TO ANDHRA INAMS ABOLITION ACT.

337—

*4485 Q.—Sri D. Venkatesam (Kuppam) :—Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Board of Revenue has recommended to the Government to bring forth an amendment to Andhra Inams Abolition Act of Andhra Region so as to keep control over the communal Poramboke and Devadaya lands in Inam villages as in the case of zamindars;

(b) if so, the stage at which it stands now; and

(c) whether the Government will bring forth the amendments to save thousands of families who were thrown out of their lands due to the lacuna in the Act?

The Minister for Revenue (Sri P. Narasa Reddy):—(a) *Yes, Sir.

(b) (c):—The Government have decided to undertake legislation for amending the Act suitably. A Bill for the purpose is under preparation.

Sri D. Venkatesam:—May I know what are the recommendations made by the Board.

Sri P. Narasa Reddy:—It is a long list.

(1) The tanants have been customarily possessed of occupancy rights in ryotwari. The provisions of this Act relating to Inams and Inam villages will apply to them.

(2) The Revenue Divisional Officer if he is satisfied that the person has been in possession as a tanant for a number of year, then within six months of the Amendment Act he will grant occupancy rights to the person who has been in possession. Even if he is dispossessed he will be put in possession.

(3) Vesting of communal lands in the Government service was not there.

(4) confirment of revision powers to the Board of Ravenue;

(5) Confirment of ryotwari pattas on alienees of unenfranchised inams in case where alienees have purchased for valuable consideration.

These are the five points.

(శ్రీ వి. నరసింహారావు:—అధ్యక్షా, 1956 నుండి యీ చట్టం అమలులోకి వచ్చింది. ఇనాము భూములను జిరాయితు భూములుగా లెక్కకట్టి శిస్తులు వసూలు చేయడం తప్ప చట్టములో వున్న మిగతా విషయాలను చేయడం లేదు. మిగతా విషయాలు కూడా యినాము రైతులకు సంబంధించినంతవరకు అమలు పరచడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ పి. నర్సారెడ్డి:—మిగతా విషయాలు ఏమిటి? చదివిన ఆ విషయాల గురించి ఆమెండుమెండు తెస్తున్నాము. ఇంకేమైన యిబ్బందులు రైతులకు కలిగితే చూస్తాము.

(శ్రీ యం. నాగిరెడ్డి:—ఇనాందారీ యాక్టు అమలు జరుగుతున్నప్పటికి కూడా ఎన్ని సంవత్సరాలు గడిచినా. ఒక ప్లానుతయారు చేయడం గాని డిఫార్మ్

డాక్టర్ ఎం. ఆర్. డీన్ (విశాఖపట్టణం-1):—అధ్యక్షా, ఆరోగ్య మైత్రి డిమాండులను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. అన్నింటికంటె ప్రధానమైనది మానవుని ఆరోగ్యం. ఈ బడ్జెటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఉప-కేంద్రాలకు 800 బెడ్స్ చొప్పున పెట్టబోతున్నారు. సర్జరీ ఆపరేషన్సు గైనకాలజీ కూడా ప్రయిమరీ హెల్తు సెంటర్సులో పెట్టబోతున్నారు. శ్రీకాకుళంలో సాలూరు ఏజెన్సీలో మొట్టమొదటిసారిగా అక్కడ ఒక ప్రయిమరీ హెల్తు సెంటరు ఓపెన్ చేయడం అడ్-హాక్ బేసిస్ పైన డాక్టర్సును డెంటిస్టులను నియమించడం నర్సులను పెంచించడం వారి స్టాయిపెండులను పెంచించడం గ్రామీణ ప్రజలకు అంబులెన్సు సౌకర్యం కల్పించి దూరంగా ఉండే హెడ్ క్వార్టర్సు హాస్పిటలుకు రావడానికి వీలు కలిగే నదుపాయాలు చేసినందుకు నేను హెల్తు మినిస్టరుగారిని అభినందిస్తూ కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. ఇందులో ఇన్ సెన్సివ్ కొరోనరీ కేర్ సెంటర్సు గుంటూరులో, కర్నూలులో కొంత డబ్బు కేటాయించారు. అలాగే తక్కిన హాస్పిటల్సు విషయం కేటాయించడం అవసరం. హార్టు ఎటాక్సు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఆహారంలో కల్తీలవల్ల యిది జరుగుతున్నది. కనుక ఈ రోజులలో చాలా ముఖ్యమైన యూనిట్సును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో అవి ఫుల్ ఫ్లెడ్జ్‌డ్ కాకపోయినా జనరలు హాస్పిటల్సులో ఉండే స్పెషలిస్టులు విజిటు చేస్తే జనరల్ హాస్పటల్సులోని రష్ తగ్గుతుంది. అది తప్పకుండా అమలుపరుస్తారని అనుకుంటున్నాను. ఈ మధ్య ఈ నెల ఒకటో తారీఖున జరిగిన కారు యాక్సిడెంటులో 5 గురు చనిపోయారు. వారిలో కంచర్ల శ్రీరామమూర్తి గారు ఎక్స్—ఎం.ఎల్.ఏ. గారు కూడా చనిపోయారు.

చవిఫోక ముందు గుంటూరు హాస్పిటలులో చేర్చడానికి తీసుకొని వెళ్ళితే అవసరమైన ఆక్సిజను సిలిండరు తీసుకురమ్మంటే తీసుకుని వెళ్లేవారు ఎవరూ లేకపోయారు. వారి తాలూకు వారే కొందరు వెళ్ళి సిలిండరు తెచ్చుకున్నారు. అక్కడ సిలిండరు వినియోగించడానికి, రెంచి లేదు, టెవెన్ చేయడానికి. అటువంటి ఎమెర్జెన్సీ కేసెన్‌లో ఆక్సిజను గాస్ మనిషికి ఎంతో అవసరం. అటువంటిది సమయానికి లేకపోతే అడ్మినిస్ట్రేషను ఏమి చేస్తున్నట్లు? వారి తాలూకు వారు నాకీ సంగతి చెప్పారు. దీనిగురించి మంత్రిగారు యిన్వెస్టిగేటు చేయాలని కోరుతున్నాను. కె జి హాస్పిటల్ ఆంధ్ర రాష్ట్రంలో చరిత్రాత్మకమైనది. అన్నింటికంటె పెద్ద హాస్పిటలు. కింగు జార్జి హాస్పిటలుకు యివ్వవలసిన ప్రాధాన్యత ఎక్కువగా యివ్వడం లేదు దానిని చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇన్‌టెన్సివ్ కొరోనరీ కేర్ యూనిట్స్ ఎక్కువగా ఏర్పాటు చేయాలి. చేయలేదు. అందులో 200 ఎం. ఎం. ఎక్స్‌రే కోశాల్ట్ యూనిట్ పని చేయడంలేదు. ఇప్పటినుంచే కాదు, కనీసం రెండు మూడు సంవత్సరాలనుండి పడి ఉంది. తమరు వెంటనే దానికి చర్య తీసుకుని అక్కడ స్పెషలిస్టును లేకపోతే స్పెన్‌లిస్టులను నియమించాలని కోరుతున్నాను ఇ. సి. జి. మెషిన్లు నాలుగైదు ఉన్నవి వాటిలో మూడు నాలుగు ప్రతి సంవత్సరం రిపెయిరుకు వస్తాయి. దానిని రిపెయిరు చేయడానికి హైదరాబాదు నుంచి మూడు సార్లు వస్తూ పోతూ ఉన్నందువల్ల సంవత్సరానికి మూడు వేల రూపాయలు ఖర్చవుతుంది. అంత ఖర్చు కాకుండా లోకల్ మాన్‌ను అపాయింటు చేస్తే బాగుంటుంది. హైదరాబాదు నుంచి వచ్చి రిపెయిర్ చేయాలంటే ఈ లోగా పేషెంట్సు ఏమి కావాలి? నేను ఒక పర్యాయం వెళ్ళితే అక్కడ ఇ.సి.జి. మెషిను చెడిపోయినందువల్ల స్పెషలిస్టు ప్రయివేటు ఇ.సి జి. మెషిను తెచ్చి ఎగ్జామినేషను చేశాడు. అటువంటివి కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కింగు జార్జి హాస్పిటలులో రిలీవింగు డాక్టర్సు రిజర్వు డాక్టర్సు చాలా కాలం నుంచి లేరు. వారి అపాయింటుమెంటు కూడా చేయాలి. ఆర్థోపేడిక్ వార్డులో కాలు పెట్టడానికి కూడా జాగా లేకుండా క్రిక్కిరిసి వుంది. వరండాలో వేసినా పేషెంట్సు కాలు తీసి కాలు పెట్టడానికి వీలు లేకుండా ఉంది. దానిని డెవలప్ చేయడానికి వెంటనే చర్య తీసుకోకపోతే చాలా కష్టంగా ఉంటుంది. మెన్స్ స్పెషల్ వార్డును, విమెన్స్ స్పెషల్ వార్డులను పెంచితే రెమ్యూనరేటివ్‌గా వుంటుంది. జనరల్ వార్డులలో రద్దీ తక్కువవుతుంది. ఉస్మానియా హాస్పిటలులో స్పెషలు రూమ్సువల్ల గత సంవత్సరం ఒక లక్ష రూపాయలు ఆదాయం వచ్చింది. కనుక మనం స్పెషలు వార్డును గురించి స్పెషలుగా కేరు తీసుకుంటే ప్రభుత్వానికి లాభం ఉంటుంది, కె. జి. హాస్పిటలులో స్పెషలు రూమ్సులో పేషెంటులకు బ్రెక్ ఫాస్టు తెచ్చియిచ్చేవారు లేరు. వారు డబ్బు యివ్వడానికి తయారుగా ఉన్నప్పటికీ వసతులు ఉండడం లేదు. స్పెషలు వార్డులలో డయటు సప్లయిచేస్తే వారు డబ్బు యివ్వడానికి సిద్ధముగా ఉన్నారు. డయటు రెగ్యులరుగా సప్లయి చేసేటట్లు చూడాలని కోరుతున్నాను. ఆంధ్రలో వంద రూపాయలు అదాయం వస్తే చార్జి చేస్తున్నారు. ఇంతకుముందు ఈ ప్రశ్న వచ్చింది. చార్జి చేసినప్పుడు వారికి స్పెషల్‌గా టీట్‌మెంటు యిచ్చి వారికి కొంచెం మర్యాదగా చూస్తే ఎంతో

భాగుంటుంది. ఎవరైతే డబ్బు యిస్తున్నారో వారిని ఖాతరు చేయకుండా నిర్లక్ష్యం చేయడం చాలా అన్యాయం. హాస్పిటలు కమిటిని ఆపాయింటు చేశారు బాగానే ఉంది. నేను అక్కడ సూపరింటెండెంటు దగ్గరకు వెళ్ళి ఒక మాటు విజిటు చేయాలని ఉందన్నాను. ఆమెకు ఏమీ తెలియలేదు. నెల రోజులనుంచి అపాయింటు చేశారు కమిటీని అని చెప్పాము, సర్క్యులరు చూపిస్తే ఆమె ఆశ్చర్య పోయింది. ఈ విధముగా ఉంటే మేము హాస్పిటల్సును విజిటు చేయడం ఎట్లా సాధ్యం ఆవుతుంది? అందుచేత అందరికీ సర్క్యులర్సు అందేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. మునిసిపల్ హాస్పిటల్స్ ఎట్లావున్నవి మంత్రిగారు కర్నూలులో చూశారు. ఇద్దరు సివిల్ అసిస్టెంటు సర్జెన్స్ పైముకు హాస్పిటల్‌కి అటెండ్ కాలేదని చర్య తీసుకొన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ మునిసినల్ హాస్పిటల్‌లోను డాక్టరు సరిగా పైముకురారు. వచ్చిన తరువాత ఒక గంట కూర్చొని వెళ్ళిపోతూ వుంటారు. మానవత్వము ఉన్న డాక్టర్లు కొంతమంది పైముకు వచ్చి సరిగా చూడవచ్చు, కాని విశాఖపట్టణములో వున్న మూడుహాస్పిటల్స్‌లోను ఎప్పుడు చూసినా డాక్టర్లు వుండరు. అటెండెన్స్ వేయడానికివస్తూ వుంటారు. మందులులేకపోతే మేము ఏమిచేస్తాం అంటారు అందువల్ల ఈ విషయములో మంత్రిగారు తగు చర్య తీసుకోవాలి. డెంటల్ సర్జెన్స్‌ని అపాయింట్ చేసినందుకు మంత్రిగారికి నా ధన్యవాదాలు. 10 సంవత్సరాల తరువాత మరల యిప్పుడు అపాయింట్‌మెంట్స్ అవుతున్నవి. ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ లో కూడ చాలా అవసరము. మౌత్ కాన్సర్స్ ఎక్కువగా వస్తున్నవి. విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లాలో చుట్టకు ముట్టించిన అగ్గి నోట్లో పెట్టుకొని పొగపీలుస్తూ వుంటారు. మౌత్ కాన్సర్ చాలా మందికి అక్కడ వస్తూ వుంటుంది. Mouth is the gateway of body. It is the only channel through which we can provide nourishment to body. Therefore, it is essential that Dental Surgeons should be immediately appointed wherever there are the General Surgeons and the Gynaecologists. When mouth is infected, i.e. when there is vocal infection it will affect the whole body. Therefore, it must be given special attention and the dental surgeons should be appointed. This profession of Dentastry should be given prominence డి. యమ్. ఎన్ గారు విశాఖ పట్టణానికి వస్తూవుంటారు. వారి టూర్ ప్రోగ్రామ్ మాకు ఎప్పుడూ రాదు. అదిచాల విచారకరమైన విషయము. దానివల్ల వారితో పాటు వెళ్ళి ఇన్ స్పెక్టు చేయడానికి అవకాశము దొరకడము లేదు. మెంటల్ హాస్పిటల్ కూడ చాల పెద్ద హాస్పిటల్ చాల కాలముగా వున్నది. కింగ్ జార్జి హాస్పిటల్ పెట్టి 100 సంవత్సరములు అయినది. సెంటెనరీ చేయబోతున్నారు. మెంటల్ హాస్పిటల్‌లోని రోగులను ఒక విజిట్ చేసి చూడండి. గోనె బట్టలు తొడుక్కొని తిరుగుతూ ఉంటారు. వారు పశువులకంటె అన్యాయంగా తిరుగుతూ ఉంటారు. వారి విషయములో కూడ తగిన శ్రద్ధ తీసుకోవాలి. అడల్టేషన్‌కి సంబంధించి నిమ్ హాన్స్ విభాగము తెరచిన దగ్గరకు సంతోషించాను. అడల్టేషన్ ఎక్కువగా మాన్యుఫ్యాక్చరింగు పాయింటులో జరుగుతున్నది. అక్కడ పట్టుకొన కుండా చిన్న వర్తకుల పైన దాడి చేసి వారినుంచి లంచాలు తీసుకొనడము ఎక్కువ అయినది. ఆయిల్ మిల్స్ ఉంటాయి. మిల్స్ దగ్గర చెక్ చేయరు. 12-30 p.m.

వారిని విడిచిపెట్టి చిల్లర వర్తకులు డబ్బాలు తెచ్చుకొని విడిగా అమ్ముకొంటూ వుంటే వారిని పట్టుకోంటారు. అది మంచి పద్ధతి కాదు యునానీ, ఆయుర్వేద హాస్పిటల్స్ విశాఖపట్టణము, శ్రీకాకుళం జిల్లాల్లో ఎక్కువలేవు. ఆ జిల్లాల్లో కూడ ఆ హాస్పిటల్స్‌ని ఓపెన్ చేయాలని కోరుతున్నాను.

* డాక్టర్ వి. చక్రధరరావు (నిజామాబాదు):— అధ్యక్షా, వైద్య శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. వైద్యశాఖ మనిషికి ప్రాణమిచ్చే శాఖ కాని డాక్టర్లకు యిచ్చే జీతభత్యాలు చాల తక్కువగా ఉన్నవి. వైద్య శాఖ అంతా అవినీతితో నిండివుందని మనము అంటున్నాము. 5 సం.లు యం. బి. బి. యస్. చదివి, ఒక సంవత్సరం హౌస్ సర్జెన్స్ కోర్సు అయి వచ్చిన వారికి 400-800 రూ.లు జీతము యిస్తే వారు ఏమి సర్వీస్ చేయగలుగుతారు? 8000 మంది డాక్టర్సు వుంటే 600 మందికే ప్రమోషన్స్‌కి అవకాశాలు ఉన్నవి. రెవెన్యూ డిపార్టుమెంటులో చూస్తే ప్రమోషన్సుకి ఎక్కువ అవకాశాలు వున్నాయి. కాని వీరికి ప్రమోషన్స్‌కి అవకాశము తక్కువే. జీతభత్యాలు తక్కువే. ఇటువంటి పరిస్థితిలో మనమే డాక్టర్లను అవినీతికి ప్రోత్సహిస్తున్నట్లు అవుతున్నది. ఐ ఎ. యస్. కి సెలక్టు అయిన వారు 2 సంవత్సరములు ట్రెయినింగు పొంది వచ్చేటప్పటికి వారిని 900 రూ. ల స్కేలులో కూర్చోబెడుతున్నాము. కాని వైద్య విద్యను రాత్రింబవళ్లు కష్టపడి చదివిన వారికి 400 రూ. లలో కూర్చోబెడుతున్నాము. ఉద్యోగము కోసము కాదు, ఏదో మజాకోసమని వైద్యవిద్య చదివే విద్యార్థులు కూడా ఎక్కువ శ్రద్ధ తీసుకోనడము లేదు. 25 సం. ల క్రితము ఉన్న యల్. యం. పి. లు, యల్. ఐ. యం. ల స్టాండర్డ్సు యీ రోజున ఉన్న యమ్. బి బి. యస్. డాక్టర్లకు లేదు. బయట ప్రైవేటు ప్రాక్టిసు పెడితే బాగా వైద్యము చేయలేను అనే భయము ఉంది. అనరరీ రూరల్ ప్రాక్టిషనర్స్‌కి మొదటి సంవత్సరం 500, రెండవ సంవత్సరం 400, మూడవ సంవత్సరం 800 రూపాయలు యిస్తూ మందుల కోసమని 100 రూపాయలు యిస్తూ ఎంతోమందిని ప్రభుత్వము తీసుకొన్నది. డాక్టర్ల దగ్గర 2, 3 సం.లు కాంపౌండర్‌గా పని చేసినవారు పల్లెటూళ్ళలో వైద్య వృత్తిలో నిలబడి మంచిగా పని చేస్తున్నారు. డాక్టర్లు పల్లెలకు ఎందుకు పోరు? అక్కడకు పోయి వైద్యము చేయడానికి భయపడుతున్నారు. చదువుకొన్న వాళ్ళందరికి ఉద్యోగాలు యివ్వలేదని అంటున్నాము. కాని వారి కాళ్ళ పైన వారు నిలబడడానికి ప్రయత్నము చేయవలసి వుంటుంది. కాకినాడ, వరంగల్లు వైద్య కళాశాలల్లో కేపిటేషన్ ఫీజు ఉంది. వరంగల్లు కాలేజీలో తెలంగాణా వారికయితే 7000. ఆంధ్రవారికి గాని, ఇతరులకు కాని అయితే 15000 రూపాయలు పెట్టారు, ఇట్లా కట్టి రెండు సంవత్సరములు పెట్టుకొంటే ఏదో వరకట్నం వస్తుందనే ధోరణి కన్పిస్తున్నది. నర్సుల జీతం 140-250 రూపాయలు వుంది. 5 సంవత్సరములు నర్సింగ్ ట్రెయినింగు పీరియడ్‌లో నర్సులకు 110 రూపాయలు స్టయిఫండు ఇస్తున్నారు. హౌస్ సర్జన్ కోర్సు పొందే వారికి సమ్మెచేసిన తరువాత 250 రూ. లు ఇస్తున్నారు. అట్లాగే పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ స్టూడెంట్లకు 800 రూ. లు ఇస్తున్నారు. నర్సులకు తక్కువ స్టయిఫండు యివ్వడము వల్ల స్టాండర్డు ఉన్నవారు రావడము లేదు. జీతాలు

తక్కువ ఇవ్వడము వల్ల స్టాండర్డ్సు ఉన్నవారు రావడము లేదు. ఇది ఏవిధంగా కుదురుతుంది. ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు డిస్పెన్సరీలలో ఆపరేషన్స్ చేసి డబ్బును సంపాదించుకొంటున్నప్పుడు ప్రభుత్వ నర్సులు కూడ ప్రైవేటు డిస్పెన్సరీలలో పని చేసుకొని డబ్బు సంపాదించుకొనే అవకాశమును విదేశాలలో ఉన్నట్లు మనము కూడ ఎందుకు అనుమతించకూడదు అని అడుగుతున్నాను. జిల్లా హాస్పిటల్స్‌లో రెంటల్ రూమ్స్ కట్టి రెంటుపెంచారు. స్టాఫ్‌ని ఏదైనా కేటాయించారా అని అడుగుతున్నాను. నిజామాబాదు హాస్పిటల్‌లో రెంటల్ రూమ్స్ రెట్టింపు చేశారు. కాని స్టాఫ్ లేదు. శానిటరీ కండిషన్స్ ఏమీ బాగా లేదు. 12-40 p.m
మీరు శానిటేషన్ కండిషన్స్ పెట్టలేని పరిస్థితిలో వున్నప్పుడు హాస్పిటల్ స్టాఫ్‌ను పెంచలేని పరిస్థితిలో వున్నప్పుడు రెంటల్ రూమ్స్ ఓపెన్ చేయవలసిన అవసరం యేమి ఉంది? విజిట్ చేయడానికి పోయినపుడు నింద, డబ్బు యిస్తున్నామని. ఒక రూపాయి యిచ్చినా, పది రూపాయలు యిచ్చినా డబ్బు యిచ్చినామంటారు. మా పరిస్థితి యేమిటంటారు. 10 నుంచి 20 రూపాయలు పెంచండి కాని కండిషన్స్ యెందుకు ఫుల్‌ఫిల్ చేయరు? సర్వీసెస్ చార్జెస్ చేయండి కానీ సరియైన విధానంలో చేయండీ. వారికి అన్నివిధాల సర్వీసు అవకాశం కలిగేటట్లు చూడాలి. పోతే ఇండియన్ మెడిసిన్—ఆయుర్వేదిక్, యూనాని, హోమియోపతి, నేచరోపతి వాలుగు రకాలు ఉన్నాయి. వాటికి ప్లాన్ క్రింద ఒక లక్షా 50 వేలు కేటాయించారు. అవి అభివృద్ధి చెందవలసి వున్నవి. హోమియోపతి చాలా చక్కని ట్రీట్‌మెంట్. ప్రజలకు దాని గురించిన అనుభవం లేదు. ప్రజలలో అభిమానం తీసుకురావాలంటే ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వం అక్కడక్కడ చికిత్సా కేంద్రాలను పెట్టాలి. హోమియో వైద్యంలో చికిత్స పొందడానికి వీలుంటుంది. ప్రభుత్వం మీద ఆర్థిక భారం పడదు. ప్రతి తాలూకాలో మునిస్పాలిటీలకు, ఆదేశాలు యిచ్చి ప్రయివేటు సంస్థలలో హోమియోపతి, ఆయుర్వేదిక్ హాస్పిటాల్సు పెట్టాలని చెబుతున్నాను. ఈనాడు డాక్టర్సు ఎంతో మంది నిరుద్యోగులుగా వున్నారు. నిజాంషుగర్ కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలో ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న డాక్టరు వచ్చి పార్ట్‌టైముగా పని చేస్తున్నాడు వారు 4, 5 వందలు యిచ్చి ఒక డాక్టరును అప్పాయింట్ చేసుకోవచ్చును కదా. గవర్నమెంటు డాక్టరు అంటే అక్కడ యిక్కడా పనిచేయకుండా చేస్తున్నారు. అది మంచి లక్షణంకాదు. ఇయస్ ఐ. హాస్పిటాల్స్ లేని చోట 100 మంది కంటే ఎక్కువ పనిచేసే ప్రయివేటు సంస్థలు ఉంటే అక్కడ ఒక హాస్పిటాల్ పెట్టి అక్కడి కార్మికులకే కాకుండా వేరే వారికి వైద్యం చేస్తే చార్జెస్ వసూలు చేయవచ్చునని చెప్పి ఆదేశాలు యివ్వాలి. పోతే నిజామాబాదు హాస్పిటలుకు సంబంధించి డెంటల్ సర్జను గురించి మేము ఎన్నో పిటిషన్స్ పెట్టుకున్నాము. అతనికి వైద్యం రాదు. అతను ఎల్. డి. ఎస్. సి, క్యాండిడేట్. ఎందుకు పెట్టవలసి వచ్చిందో అర్థం కాదు. మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. హాస్పిటల్సులో చాలా అవినీతి వుంది. జీతాలు పెంచినా అరికట్టబడదు. ఫ్లయింగు స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేయడముతోనే సరిపోదు. హాస్పిటల్సులో డాక్టర్లు సైముకు వచ్చి పని చేస్తున్నారా లేదా అనేది చూడాలి. మొబైలు యూనిట్సు పెట్టి ప్రతి గ్రామం వెళ్ళి కవరు.

చేసే విధంగా వుండాలి. చిల్డ్రన్ స్పెషలిస్టు వారానికి యిన్ని గ్రామాలు తిరుగాలని యిప్పుడు పెట్టారు. అదే విధంగా మొబైల్ యూనిట్స్ పెట్టి గ్రామాలను చెకప్ చేయడానికి వీలు కల్పించకపోతే రూరలు పాపులేషను అధ్వాన్న స్థితిలో వుండిపోతుంది. రూరల్ సైడ్ ప్రభుత్వ హాస్పిటల్స్ వైద్యం వేదవారికి లభించడం లేదు. యిన్ పేషెంట్స్ వున్నవారికి లభిస్తున్నది. అన్యాయంగా నీచంగా వుంది. నిజామాబాదులో మంచి డాక్టరు రాకపోతే మంత్రిగారికి చెప్పడం జరిగింది. చెడ్డవారిని పంపించే బదులు వృత్తిలో వున్న మేము రాజకీయాలు వదిలిపెట్టి వైద్య వృత్తి చేసుకుంటామని చెప్పడం జరిగింది. మంచి డాక్టరును పంపకపోతే ఏల్లా హాస్పిటలు స్టాండర్డు లేకపోతే ఎట్లా? డైరక్టరుగారు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. సబ్జెక్టు తెలియకపోతే ఏ విధంగా వుంటుంది. పోతే హాస్పిటల్స్‌లో డైట్ సిస్టం వుంది. కొంత మంది యిన్ పేషంట్సు ఎవరైతే డైటు తెచ్చుకోగలరో డబ్బు యివ్వగలరో వారు జనరల్ వార్డులో వుంటేనే పరీక్ష చేయించుకోడానికి మిగతా వాటికి వీలు వుంటుందనే దృష్టితో ప్రత్యేక వార్డులో వుండరు. కాని వారు యింటినుండి డైటు తెప్పించుకుంటారు. డబ్బు యివ్వగలవారు, డైటు తెప్పించుకొనగలిగేవారు ఎవరైతే వుంటారో వారి లిస్టును మొదటనే తీసుకొని చేయడం జాగుంటుంది. వారి నుండి డబ్బు వసూలు చేయడానికి వీలుంటుంది. ఎప్పుడూ వెనకటి పద్ధతిలోనే పోతే ఎట్లా? చేంజెస్ తీసుకురాకపోతే ఎట్లా? లేనివాడికి ఏమీ దొరకడం లేదు. పోతే హాస్పిటల్సుకు కావలసిన మెటీరియల్, మందుల పర్చేజ్ విషయంవుంది. రు 5,000 దాటితే కొటేషన్సు కాల్ ఫర్ చేయాలి. ఎన్నో హాస్పిటల్స్‌లో టెండర్సు కాల్ ఫర్ చేయకుండా ఒక గుత్తాధిపత్యం ఏర్పాటు చేసుకొని యిన్ని సామాన్లు కొంటే సూపరింటెండుకు రిఫరిజిరేటరు లేక మరొకటి యిచ్చాలని వుంటుంది. ఒక బ్లడ్ ప్రెషర్ ఆపరేటస్ ఒక మాసములో 155 రూపాయలు పెట్టి కొంటే అదే మాసములో మళ్ళీ రు. 300 పెట్టి కొన్నారు. దానిగురించి చర్య తీసుకోకపోతే ఎట్లా? మెడిసిన్స్ తీసుకోడములో కూడా కంపెనీ రేట్సు కంటే 25 శాతం పైన యిస్తున్నారు, దానిని చెక్ చేసేది ఎవరు? ఆడిట్ వున్నారంటే వారికి మెడిసిన్స్ విషయం ఏమి తెలుసు? దాని గురించి ఆలోచించాలి. ఇకపోతే ఇండియన్ మెడిసిన్ బోర్డులో వున్నటువంటి మెంబర్సుకు 100 కి 90 మందికి వైద్య విధానం తెలియదు. వైద్యం చేసుకుని బ్రతకలేరు. కేవలం బోర్డు మెంబర్సుగా వుండి వారు చేసే అవినీతి యింత అంతా అని గాదు. కాల్ ఎటెన్షనులో చెప్పాను, ఆ బోర్డును మార్చి కొత్త బోర్డు రీకానిస్టిట్యూట్ చేయాలని మంత్రిగారికి చెప్పడం జరిగింది, కాని అది యింత వరకు జరగలేదు. వైద్య విధానం తెలియనివారికి పాన్ దుకానాల వారికి 500, 1000 రూపాయలు తీసుకొని సర్టిఫికేట్సు యిప్పిస్తామని చెప్పడం జరుగుతుంది. ఒకవేళ బోర్డు మెంబర్సు ఒప్పుకోకపోతే ఆ లంచం క్రింద యిచ్చిన డబ్బును వాపసుయివ్వమంటే యివ్వకపోగా తన్ని పంపిస్తున్నారు. ఈ సందర్భములో సత్యనారాయణస్వామి పేరు చెప్పకతప్పదు. వారు చేసే అవినీతి యింతా అంతా అని గాదు. అయన యిండియన్ మెడిసన్ బోర్డులో మెంబరు. నేను ఢిల్లీ పోయి మోడరన్ మెడిసన్ కొరకు ప్రయత్నం

చేస్తున్నాను, రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్సు అంతా ఒటిగా వుండండి అని చెప్పాడు, పత్రికలలో వచ్చింది, యిండియన్ మెడిసిన్ బోర్డు మెంబరు మోడరన్ మెడిసిన్ కొరకు ప్రయత్నం చేస్తున్నానని చెప్పడం ఏమిటి? అటువంటివారిని అందులో ఎట్లా వుంచుతున్నారు? వారిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వారు సంపాదించింది యింతా అంతా అని గాదు. చాలా అవినీతిపరంగా వుంది. మంత్రిగారు ఆబోర్డును తిరిగి రీకానిస్టిట్యూట్ చేసి కొంత చదువుకొని వైద్యములో కొంత విజ్ఞానం వున్నవారికి మెడికల్ ప్రాక్టీషనర్సుగా సర్టిఫికెట్సు యివ్వడానికి చూడాలి. పోతే డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో నర్సెస్ సరిగా లేరు, 5 బెడ్స్‌కు ఒక నర్సు వుండాలి, 20 బెడ్స్‌కు ఒక నర్సు వుండి పిప్పు సిస్టం కూడా సరిగా లేదు. వారు నిరాశతో వుండి వేషంట్సు అంటే విసుగులో వుంటున్నారు. వేషంటుకు మనశ్శాంతి లేకపోతే బాగుపడడం కష్టం. వారు నర్సెస్ మీద ఆధారపడి వుంటారు. స్టాఫ్ నర్సెస్‌ను పెంచాలి. వారి జీతాలు పెంచాలి. లేకపోతే వారి డ్యూటి పైము అయిపోయిన తరువాత ప్రైవేటులో పని చేసుకోడానికి అవకాశం కల్పించాలి. ఆర్. టి. సి. మంత్రిగారి క్రింద పెద్ద పెద్ద ఆర్. టి. సి. డిపోలు వున్నవి. పబ్లిక్ అండర్ టేకింగ్సు వున్నవి. అలాంటి సంస్థలలో ఆయుర్వేదిక్, హోమియోపతి, వేదరోపతి, యిలాంటివి పెట్టడానికి అవకాశాలు కల్పించాలి. ఇండియన్ మెడిసిన్ పలుకుబడి పెరగడానికి ఆదేశాలు యివ్వాలి. అవకాశాలు కల్పించాలి. పోతే చాలా అవసరమైన మందులు దొరకడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎ. టి. ఎస్. కూడా పెట్టడం లేదు. యు. పి. నుండి తెప్పిస్తున్నామని వ్రాశారు. బజార్లో అయితే దొరకడం లేదు, కంపెనీల వద్ద లేవంటున్నారు, కాని బ్లాకులో మాత్రం దొరుకుతున్నాయి. క్యాల్షియం విత్ గ్లూకోజ్ 25 పర్సంటు, 50 పర్సంటు యాంపుల్స్ కూడా దొరకడం లేదు. ఇర్గాపైరిన్, ఎనాల్టిన్, నవాల్టిన్ లాంటివి వున్నవి. నవాల్టిన్ కంపెనీ రేటు 28 పైసలు వుంటే 48 పైసలకు అమ్ముతున్నారు, దాని గురించి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఎడల్టరేషన్ విషయములో విజిలెన్సు సెల్ వేసాము. అంటున్నారు, మంత్రిగారు ప్రతి జిల్లాకు ఎస్. ఐ. నీ పెడుతామంటున్నారు, మామూళ్లు కలక్ట్ చేసుకోడానికి పెట్టండి, అసలు ఎడల్టరేషన్ ఏ విధంగా అరికట్ట గలుగుతారు? దీనిని అరికట్టడానికి ఎన్ని డిపార్టమెంట్సు పెట్టినా లాభం లేదు. ఎడల్టరేషన్ చేశారని మీసా క్రింద పెడితే రెండు మాసాలు లోపల కూర్చుని తరువాత బయటకు వస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి అప్రతిష్ట తప్ప మరేమీ లేదు. దీనిమీద మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి...

శ్రీ యం. వాగిరెడ్డి:—మీరు మీరు అని అంటున్నారు. ఈ మధ్యనే మీరు కాంగ్రెస్‌లో చేరింది మరచిపోయి రాజమల్లుగారిని మీరు మీరు అంటున్నారు.

*డా. వి. చక్రధరరావు:-కాంగ్రెసులో చేరినంతమాత్రాన నిజంచాస్తామా? 12-50 p.m.
అధ్యక్షా, ఈ నిమ్న విభాగం వారు సరిగా పని చేయడం లేదు. కల్తి దారులకు సరయిన శిక్ష విధించడం లేదు. చట్టము సవరించి యీ శిక్షలు సరిగా

పడేట్లుగానూ నిఘా విభాగం వారు సక్రమంగా పని చేసేట్లుగానూ చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. వెంకటసుబ్బారెడ్డి (ఆళ్ళగడ్డ):—అధ్యక్షా, మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కాని పల్లె ప్రాంతాలలో కూలీల, పేదల, మధ్యతరగతి వారి ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహిస్తున్నారు. జిల్లా స్థాయి ఆసుపత్రులలోను, రాష్ట్ర స్థాయి ఆసుపత్రులలోనూ ఆ ఆసుపత్రులు బాగా పనిచేసేట్లుగా చూస్తున్నారు కాని తాలూకా స్థాయిలో ఉన్న ఆసుపత్రుల పయిన దృష్టి కేంద్రీకరించడం లేదు. తాలూకా ఆసుపత్రులలో లేడి డాక్టర్సు ఉండడం లేదు. ప్రతి తాలూకా ఆసుపత్రిలోను ఒక లేడి డాక్టరు తప్పకుండా ఉండాలి. కనీసం ప్రతి తాలూకా ఆసుపత్రిలోనూ పది బెడ్స్ ఉండాలి మా కర్నూలు జిల్లా ఆలగడ్డ తాలూకా ఆసుపత్రిలో లేడి డాక్టరు లేరు. ఆ ఆసుపత్రికి మూడు వేల రూ.లు మందుల నిమిత్తం ఇస్తున్నారు. అవి చాలడం లేదు. అక్కడి ప్రజలు ప్రభుత్వముకు 50 వేల రూ లు ఇస్తాము మాకు ఒక లేడి డాక్టరును, 25 బెడ్స్ స్ట్రెంత్ ఇస్తె అంటున్నారు. మూడు సంవత్సరాల నుంచి ఆ కాగితం ఆఫీసుకు నాకు మధ్య తిరుగుతున్నది కాని ఇప్పటివరకూ ఏ విధమయిన చర్య తీసుకోలేదు. వెంటనే చర్యలు తీసుకుని తాలూకా ఆసుపత్రులు ఇంప్రూవ్ చేయాలని కోరుతున్నాను. ఇక ప్రసుమరి హెల్త్ సెంటర్సులో డాక్టరులు లేరు. మేము ప్రతి పి. హెచ్. సెంటరులోనూ డాక్టరును వేసి పది బెడ్స్ ఉండేట్లుగా చూడాలని చెప్పాము. ప్రతి పి. హెచ్. సెంటరులోనూ తప్పకుండా డాక్టరు ఉండి నాలుగు బెడ్స్ ఉండాలి. తరువాత అపిడిమిక్ డిసీజెస్ కలరా స్మాల్ పాక్స్ లాంటి అంటువ్యాధులు వస్తె డబ్బు ఎవరు ఖర్చు చేయాలో చూసెటప్పటికి డి. యం. అండ్ హెచ్. ఒ. ఖర్చు చేయాలా ఎవరు ఖర్చు చేయాలి అని చూసెటప్పటికి పుణ్యకాలం కాస్తా అయిపోయి వేపంట్సు కన్నుమూస్తున్నారు. కాబట్టి డి. యం. అండ్ హెచ్. ఒ. జిల్లాపరిషత్తు చుట్టూ తిరగకుండా డి. యం. అండ్ హెచ్. యస్‌కు కొంత నిధి ఉండాలి. ఇటువంటి సందర్భాలలో వారు ఆ నిధి నుంచి ఖర్చు చేసేట్లుగా ఉండాలి. మంత్రిగారు 1800 మంది డాక్టర్సు నిరుద్యోగులుగా ఉన్నారని చెప్పారు. ప్రతి సంవత్సరం నాలుగువందలమంది డాక్టర్లు పాసయి వస్తున్నారు. పల్లెలకు వైద్యసహాయం లభించడంలేదు. కాబట్టి ప్రతి డాక్టరు నాలుగయిదు గ్రామాలు ఇచ్చి కొంత సబ్‌సిస్టెన్సు అలెవెన్సు ఇచ్చి 200 రూ.లు అలవెన్సుగా ఇచ్చి వెహికల్ అలవెన్సు 100 రూ.లు ఇచ్చి అరు ఏడు గ్రామాలు ప్రతి డాక్టరు చూడాలని నిబంధన ఉండాలి. అప్పుడు నిరుద్యోగం సాల్వ్ చేయవచ్చు పల్లెలకు వైద్య సహాయం కూడా అందివ్వవచ్చు. మనకు క్లీన్ అండ్ నీట్ అడ్మినిస్ట్రేషను ఉండాలంటె ప్రస్తుతం ఉన్న డైరక్టరేట్‌ను డి—సెంట్రలైజేషను చేయాలి. కర్నూలు, గుంటూరు హైదరాబాదులలో ఏమి జరుగుతున్నదో ఎవరికీ తెలియదు. డి—సెంట్రలైజు చేస్తే ఎఫెక్టివ్ అడ్మినిస్ట్రేషను ఉండడానికి అవకాశం ఉంది. తరువాత ఎంక్వైరీను పరిశుభ్రవిషయం చూస్తే ఇంగ్లీషులో పరిశ్రా పత్రాలు ఇస్తున్నారు. అన్సర్సు ఇంగ్లీషులో వ్రాయాలి. గ్రామస్థాయిలో తాలూకా

స్థాయిలో ఇంగ్లీషు మీడియం స్కూల్సు లేవు. తెలుగులో చదువుకుంటారు. వారు ఇంగ్లీషులో వ్రాయడం కష్టం. కాబట్టి పరీక్షా పత్రాలు అయా రిజినల్ లాంగ్వేజిలో ఇవ్వాలి. ఆన్సర్సుకూడా రిజినల్ లాంగ్వేజిలో వ్రాసేట్లుగా ఉండాలి. తరువాత ధర్మాసుపత్రులలో ధర్మం ఎలాగ ఉందంటే నేతి బీర కాయలో నేయి ఎంత ఉందో ధర్మాసుపత్రులలో ధర్మం అంతగా ఉంది. స్పెషల్ స్క్వాడ్‌ను వేసి రాష్ట్ర స్థాయిలో ఉన్న ధర్మ ఆసుపత్రులలో ఎలాంటి అవినీతి జరుగుతున్నదో పరిశీలించడానికీ ఎవరికీ తెలియకుండా వెళ్ళేట్లుగా సి.ఐ.డి.వారిని వేసి యీ అవినీతిని అరికట్టాలి. లేకపోతే మనం చెప్పే మాటలు బూటకాలుగా ఉంటాయని చిన్న చిన్న ఆసుపత్రులకు కూడా స్పెషల్ స్క్వాడ్ ద్వారా అవినీతిని అరికట్టేట్లుగా ప్రయత్నించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, మెడికల్ కోర్సు సులువయిన కోర్సుకాదు. దాని విలువ వనకు తెలియదు. వారి జీతాలు 800 నుంచి ఇప్పుడు నాలుగువందలకు పెంచారు. చదువురాని వ్యానుకు ఇచ్చే జీతము అరు సంవత్సరములు కష్టపడి చదువుకున్న డాక్టరుకు ఇస్తున్నారు. డాక్టరుకు ఉద్యోగాలు లేవు. రూరల్ ఏరియాస్‌లో ఉన్న ఆసుపత్రులలో డాక్టర్సు లేరు. నిరుద్యోగులుగా ఉన్న డాక్టరుతో ఆ కాళీలు ఎందుకని భర్తి చేయరు? తరువాత కరప్షను విషయం చూస్తే కరప్షను లేకండా ఏ డిపార్టుమెంటూ లేదు. కరప్షను పోవాలంటే వారి జీతాలు పెంచాలి. నాలుగువందల రూ. లతో ఎలాగ బ్రతుకుతాడు? జీతాలు పెంచితే కరప్షను తగ్గుతుంది. వారికి కడుపునిండా అన్నం ఉంటే కరప్షను ఎందుకు చేస్తారు? ప్రభుత్వం ఇది నేర్చుకోవాలి. గాంధి ఆసుపత్రిలో ఖాళీలు ఉంటే అవి భర్తి చేయడంలేదు. పేషంట్సుకు ఉస్మానియా ఆసుపత్రిలోను, గాంధీ ఆసుపత్రిలోనూ ఇప్పుడున్న బెడ్ స్ట్రెంత్ ఇంకా పెంచాలి.

(Sri Yellappa in the Chair)

తరువాత పేషెంట్సుకు పాలు, రొట్టె, అన్నము మొదలయిన డైట్ సరిగా ఇవ్వడంలేదు. పేషంట్సును అక్కడున్న వార్డుబాయిస్, నర్సులు సరిగా ట్రీట్ చేయడంలేదు. పేషంటుతో సుముఖంగా మాట్లాడరు. బెడ్ పాన్స్ పేషెంట్సుకు ఇవ్వరు. తరువాత గాంధి ఆసుపత్రి డోర్స్ చూస్తే అవి ఎప్పటివో విరిగిపోయి ఉంటాయి. అవి మార్చాలి. తరువాత కవెర్డ్స్, వాష్ బేసిన్ ఎప్పటివో పాతవి అవి కొత్తవిగా మార్చాలి. ఎక్స్‌రే ప్లాంటుకు ఒక వర్కుషాపు ఉండాలి. ప్రతిదానికి మదార్సీసు రిపేరుకు వెళ్లి రావాలంటే కష్టము. మనకు ఎక్స్‌రే ఫిల్మ్సు కూడా లేవు. తరువాత గాంధీ ఆసుపత్రిలో బాయిస్ అండ్ గరల్స్ డాక్టర్సు ఉంటారు. వారు నైట్ డ్యూటి చేయాలంటే వారికి సెపరేట్ రూమ్స్ లేవు. పది ఇరవై మంది డాక్టర్సు నైట్ డ్యూటిలో ఉంటే రెండు బెడ్సు ఉంటాయి. ముఖ్యంగా గరల్ డాక్టర్సుకు కష్టంగా ఉంది కాబట్టి యీ బెడ్సు సౌకర్యం పెంచాలి. సికింద్రాబాదులో కంటి ఐ స్పెషలిస్టు ఉన్నారు. కాని బెడ్సు లేవు. అక్కడనుంచి సరోజినిదేవి ఆసుపత్రికి పేషెంటు కంటి బాధతో పోవాలంటే కష్టం. బస్సు చార్జిలు కూడా పెరిగాయి కాబట్టి అక్కడ కనీసం పది బెడ్స్ అయినా

1-00 p. m. సికింద్రాబాదు ఐ ఆసుపత్రి వార్డులో ఉండాలి. అలాగయితే వేదలకు సౌకర్యముగా ఉంటుంది. ప్రతివారు పేయింగు వార్డు కావాలని అంటారు. అటువంటప్పుడు మీరు ఎందుకు ఎక్కువ చేయకూడదని అడుగుతున్నాను. సికింద్రాబాదులో కొన్ని వార్డు పెంచినట్లు ఉంది. అయినా అవి చాలవు ఇంకా పెంచాలని మనవి చేస్తున్నాను. పాత హైదరాబాదులో ఒక పద్ధతి ఉండేది అప్పుడు పెద్ద పెద్ద భూస్వాములందరూ ఒక్కొక్క రూము కట్టించేవారు. అది బ్రిటిష్ వారి పద్ధతి. మీరు ఆ విధంగా వారిపేరుమీద కొన్ని రూమ్సు కట్టిస్తే బాగుంటుంది. గవర్నమెంటు దగ్గర ఎప్పుడూ డబ్బు ఉండదు. ఇది బ్యాంక్రప్టు గవర్నమెంటు. మీరు అలాగ చేద్దామని అంటే వారు సంతోషంగా వచ్చి దానే పన్ను ఇస్తారని మనవిచేస్తున్నాను. టీచింగు హాస్పిటల్సుకు ఎటాచ్‌డు కాలేజీలు ఉండాలి. ఎక్కడినుంచో వారు రావాలని అంటే పైము వృధా అయిపోతుంది. కాబట్టి దానిని గురించి ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. డిస్ట్రిక్టుల లోని హాస్పిటల్సు ఎంతో అధ్వాన్నంగా ఉన్నాయి. అసలు బెడ్సు లేవు: మేము కమిటీతో పోయినప్పుడు కొన్ని హాస్పిటల్సులో వాపు బెడ్సు కూడా చూశాము. సగం బెడ్ పోయింది.

(శ్రీ) కె. రాజమల్లు:— ఎప్పటి సంగతో చెబుతారెందుకు? ఇప్పటి సంగతి చెప్పండి.

(శ్రీమతి) జె. ఈశ్వరీబాయి:— ఇంకా చాలా ఇంప్రూవ్‌మెంటు కావాలి డిస్ట్రిక్టు హాస్పిటల్సులోను తాలూకా హాస్పిటల్స్‌లోను బెడ్సులేవు. అక్కడ రెడ్ బ్లాంకెట్సు ఇస్తారు. అవన్నీ రంధ్రాలు పడి పనికిరాకుండా ఉంటాయి. వాటిని కుక్కలు కూడా పట్టుకొని ఈడ్చుకొనిపోతూ ఉంటాయి. ఇది నా నియోజకవర్గంలోని పరిస్థితి. హాస్పిటల్సులో మందులు కూడా లేవు. ఆ డాక్టర్సు యొక్క టన్ పేషెంట్సుకు మాత్రమే బెడ్సు, మందులు దొరుకుతాయి. వేదవారి దగ్గర 50 రూపాయలు తీసుకొని అపరేషన్ చేస్తున్నారు. జిల్లాలలో అసలు మందులే లేవు. వారు మందులకోసం ఇక్కడికి వచ్చినా ఆ పైములో మందులు దొరకపు. తాలూకాలలో మెటర్నిటీహోమ్సు లేవు. మనకు స్వాతంత్ర్యంవచ్చి 27 సంవత్సరాలైనా గ్రామాలలోని ప్రజలను మనుష్యులుగా చూడడం లేదు. నా నియోజకవర్గంలోని ప్రజలు 10 మైళ్ల పోవలసిఉంటుంది. అక్కడ లేడీడాక్టర్సులేరు. వారు గ్రామాలకు పోవాలంటే భయపడతారు. దానికి నేను ఒప్పుకుంటాను. ఆ హాస్పిటల్సు ఎక్కడో దూరంగా ఉండడంవల్ల ప్రజలకు కష్టంగా ఉంటున్నది. కష్టమైన కాన్పులు ఉంటే అక్కడికిపోవాలి. అక్కడికి పోయేవ్పటికి అ పేషంట్స్ చనిపోతారు. కాబట్టి 4, 5 గ్రామాలు ఉన్నచోట ఒక మెటర్నిటీ హోము పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు చాలా హాస్పిటల్సులో పోస్టు మార్టమ్ చేయాలని అంటే ఆపరేషన్ థియేటర్సు లేవు. ఎక్కడైనా గుట్టలుంటే అక్కడ చేసేస్తున్నారు. (శ్రీ) రాజమల్లు గారి హయాములో అటువంటివి లేవని చెబితే చాలా సంతోషిస్తాము. మా నియోజక వర్గంలో గాంధారి అనే గ్రామం ఉంది. అక్కడ డాక్టరు లేడు. నేను చెప్పగా ఒక డాక్టరును వేశారు. అక్కడ ఒక నెల వుండి వచ్చి

వేళాడు ఈవేళ కూడా మాకు డాక్టరులేడు. అక్కడి ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారు. ఆ విధంగా ప్రతిచోట ఉంది.

ఫ్యామిలీ ప్లానింగు గురించి మనమంత్రిగారు రేడియో ఎనౌన్స్‌మెంటుకూడా చేసారు. ఫ్యామిలీ ప్లానింగుకూడా సక్సెస్ కాలేదు. 16-18 సంవత్సరాల బాయిస్‌ను తీసుకొనివచ్చి ఆపరేషన్సు చేసారు. ఆపరేషన్సు చేసేటప్పుడు కొంత మంది చచ్చిపోయినవారు ఉన్నారు. కాబట్టి కొంచెము జాగ్రత్తగా చూడవలసిని బాధ్యత ప్రభుత్వంమీద ఉందని మనవి చేస్తున్నాను. అయుర్వేద, యూనాన గురించి కొంచెము చెప్పవలసి ఉంటుంది. గ్రామాలలో వీరిని వేస్తే ప్రజలకు కొంచెములో కొంచెము అయినా ప్రయోజనము కలుగుతుందని మనవిచేస్తున్నాను. హెల్తు సెంటర్సులో ఒక రూము ఉంది. అది సెంటరునుంచి వచ్చినటువంటి డిజైను అందులో విండోసుకూడా లేవు. అక్కడ డాక్టర్సు కూర్చోవడానికి కుర్చీలులేవు. పేషంట్సుకు చూచుటకు కనీసం కేబిలుకూడా లేదు. కాబట్టి దానిని పరిశీలించాలని కోరుతున్నాను. ఆపరేషను థియెటరులో పవర్ ప్రోబ్లమ్ ఉంటున్నది. అటువంటి చోట జనరేటరు పెట్టుకుంటే బాగుంటుంది. లేకపోతే పేషంట్సు చచ్చిపోతారు. ఎన్.జి.ఓ.ల డాక్టర్సు దగ్గరకు 2, 3 వందల మంది వస్తారు. ఒకడాక్టరును ఒక నర్సును ఇస్తారు. అక్కడ వారిను సర్జనును ఎందుకు అప్పాయింటు చేయరు? ఒక డాక్టరు, ఒక నర్సు ఎలాగ అంత మందిని చూడగలరు? ఫారిన్ కంట్రీస్‌లో ఇంజక్షను చేసిన తరువాత ఆ సీడిల్ పారవేస్తారు. ఇక్కడ ఒక సీడిల్‌తో 20 మందికి ఇస్తారు. అది గుచ్చుకోకపోయినా ఎద్దులకు పొడిచినట్లుగా పొడుస్తారు. పేషంటు వస్తే వారికి ఏమి ఉందని పరీక్షించకుండా ఏవో మందులు ఇచ్చి వేస్తున్నారు. వారు పేషంట్సును సరిగా ట్రీట్ చేయటం లేదు.

శ్రీ కె. రాజమల్లు :—వారికి జీతాలు సరిపోవటంలేదు. ఎక్కువ జీతాలు చేయమని చెప్పారుకదా.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వారికి జీతాలు పెంచాలి. వారి ఎడ్యుకేషనుకు రెస్పెక్టు ఇవ్వాలని చెబుతున్నాను. మెడికల్ ఎడ్యుకేషన్ అంటే ఏమిటో, డాక్టర్సు అంటే ఏమిటో గుర్తించాలి. మునిసిపల్ డిస్పెన్సరీస్ ఉన్నాయి. పంచాయితీ సమితీ డిస్పెన్సరీస్ ఉన్నవి. వారికి గవర్నమెంటుయే పే చేస్తున్నది. ఆ మునిసిపల్ డిస్పెన్సరీస్‌లో డాక్టర్స్ సరిగా పనిచేయటంలేదు. వాటిని గవర్నమెంటు తీసుకోవాలని కోరుతున్నాను, మునిసిపల్ డిస్పెన్సరీస్‌ను మీరు తీసుకోండి. గోపాలరావు ఎక్కోటేగారు మునిసిపల్ మంత్రిగా ఉండినపుడు అ మునిసిపాలిటీస్‌లో ఉన్నవి గవర్నమెంటు తీసుకొంటే బాగుంటుంది అన్నారు. మీరు వార్డ్‌సైజ్ డిస్పెన్సరీస్ పెట్టండి. రైల్వేవారు వార్డువైజు డిస్పెన్సరీస్ పెడుతున్నారు. అట్లాగే మనంకూడ పెట్టాలి. మనకు వేన్స్ లేవు. అంబులెన్సెస్ లేవు. మొన్న ట్రైన్ వారికి యాక్సిడెంటు అయితే—అప్పుడు వర్షం పడుతుంటే—వారిని అంబులెన్స్‌లో తెస్తుంటే—వర్షం నీరంతా అంబులెన్స్ లోపల కురవటం జరిగింది. అసలు వారు దెబ్బలతో బాధపడుతుంటే యీ వర్షం నీరుతో అవస్థ పడటం జరిగింది. జిల్లాలలో యాక్సిడెంట్సు జరిగినపుడు వారిని హైదరాబాదు సికింద్రాబాదు తీసుకురావటానికి అంబులెన్స్ ఉండాలి.

అంబులెన్స్ సరిగ్గా సరైన కండిషన్‌లో ఉండాలి. మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్ ఇదివరకు మనకు ఉండేది. ఇపుడు లేదు. దోమల బాధ నివారించడానికి డి.డి.టి చల్లటంలేదు. ఏరియల్ స్ప్రే వేయించటం లేదు. అందువల్ల దోమల బాధ పడలేకుండా ఉన్నాము. పెద్దవారి ఇండ్లలో ఫ్యాన్స్ ఉంటాయి. కాబట్టి వారికి దోమలబాధ తెలియదు. కాని పేద ప్రజలకు చాలా బాధగా ఉంది. కలరా వచ్చిన దని తెలిసిన వెంటనే—ప్రజలకు కలరా నిరోధక ఇంజక్షన్స్ ఇవ్వటానికి హెల్తు మినిస్టరుగారు హెచ్చు శ్రద్ధ తీసుకోవాలి ఎక్కడైతే కలరా స్టార్టు అవుతుందో వెంటనే మాస్‌కు ఇంజక్షన్స్ ఇవ్వాలి. లెప్రొసీ గురించి చెప్పారు. 20 బెడ్స్‌తో హాస్పిటల్ తెరుస్తున్నామని అన్నారు శివానంద రిహాబిలిటేషన్ హోమ్‌అని పెడుతున్నాము అన్నారు. లెప్రొసీ చాలా స్ప్రెడ్ అవుతున్నది. హాస్పిటల్స్‌ముందు చూసినా, మార్కెట్‌లో చూసినా, ఎక్కడచూసినా లెప్రొసీ పీపుల్ కూర్చుని ఉంటారు. గాంధీ హాస్పిటల్ ఎదుట ఆ మెంపుల్ దగ్గర లెప్రొసీవారు కూర్చుని ఉంటారు. తిరుపతిలో ఆ మెట్లమీద వారు కూర్చుని ఉంటారు. లెప్రొసీ అంటు వ్యాధి. కాబట్టి వారిని దూరంగా ఉంచటానికి ప్రయత్నం చేయాలి. లాలగూడాలో వారికోసం పెద్ద బంగళా తీసి వారిని పెద్ద కాంపౌండులో పెడితే—వారికి బిచ్చ మెత్తటం అలవాటుగా ఉంది. కాబట్టి వారు అందులో ఉండటం లేదు. మీరు పోలీసు సహాయం తీసుకొని వారిని అందులో పెట్టాలి. వారికొరకు ఇండస్ట్రీస్ పెట్టి వారందరిని ఒక జాగాలో పెడితే బాగుంటుంది. ఫారినర్స్ ప్లెయిన్‌నుండి ప్రెయిన్‌నుండి దిగగానే యీ లెప్రొసీవారు పోయి వెంటనే వారి చేయి పట్టుకొంటారు. ఫారెన్ కంట్రీస్‌లో మనమందరం బెగ్గర్స్ అనే నినాదం ఏర్పడింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే యీ ప్రాబ్లమ్ పరిష్కరిస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

شری مسعود احمد (عادل آباد) — جناب صدر - میں ایوان کا زیادہ وقت نہ لیتے ہوئے چند چیزیں آپکے توسط سے حکومت کے علم میں لاؤنگا - سب سے پہلے میں ریاستی وزیر صحت کو مبارکباد دونگا کہ انہوں نے محکمہ صحت طبابت جیسے پیچیدہ قلمدان کو حاصل کرنے کے بعد نہ صرف شہری بلکہ دیہی علاقوں میں بھی میڈیکل اڈمنسٹریشن ڈاکٹروں کے تعلق سے عوام کا جو خیال تھا اسکو تبدیل کرنے کیلئے موصوف نے کارہائے نمایاں انجام دئے -

یہی وجہ ہے کہ آج ڈاکٹروں کے تعلق سے عوام کی رائے میں تیزی کے ساتھ تبدیلی آرہی ہے جسکے لئے میں وزیر موصوف کو بدھائی دیتا ہوں - لیکن میں کہونگا کہ اسمیں پھر بھی چند بنیادی تبدیلیوں کی ضرورت باقی ہے - مثال کے طور پر میڈیکل ڈپارٹمنٹ میں ایک ڈائرکٹر اور اڈیشنل ڈائرکٹرس ہیں - اڈمنسٹریٹیو پوائنٹ آف ویو (انتظامی نقطہ نظر) سے ایک کمپونڈر سے لیکر دیگر چھوٹی چھوٹی جائیدادوں سے متعلقہ باتیں مثلاً پے فیکزیشن - انکریمنٹس وغیرہ کے تعلق سے ڈائرکٹوریٹ کے چکر کاٹنا پڑتا ہے اسلئے میں چاہونگا کہ میڈیکل اینڈ ہلتھ ڈپارٹمنٹ کچھ اسطرح کا انتظام کیا جائے کہ ڈی ایم اینڈ ایچ او کو

زیادہ سے زیادہ اختیارات دئے جائیں تا کہ وہ ترقیات ۔ رخصتوں ۔ سلکشن گریڈ وغیرہ کے تعلق سے تصفیہ کرسکے ۔

ہمارے پاس دو اڈیشنل ڈائرکٹرس ہیں ، انکو زونس بنا کر دورہ کرنا چاہئے اور جہاں تک ڈائرکٹر میڈیکل اینڈ ہلتھ کے دوروں کا تعلق ہے انکو زیادہ تر ہیڈ کوارٹر پر رہکر ہی اڈمنسٹریشن کو ٹھیک کرنا چاہئے ۔

قبل اسکے کہ میں میڈیکل گرائجویٹس کے تعلق سے کچھ کہوں اس تعلق سے بھی حکومت قابل مبارکباد ہے کہ حال ہی میں ۱۳۰ میڈیکل گرائجویٹس کا تقرر کیا گیا ، اسکے بعد میں سمجھتا ہوں کہ پرائمری ہلتھ سنٹرس میں ڈائرکٹروں کی کمی دور ہوجائیگی ۔ اسکے ساتھ ساتھ آپ بخوبی واقف ہیں کہ میڈیکل گرائجویشن کی بیروزگاری دور کرنے کیلئے سلف امپلائمنٹ اسکیم کا نفاذ عمل میں لایا گیا اور آپ اسبارے میں بھی واقف ہیں کہ اسکا کیا حشر ہوا حالانکہ یہ ایک اچھی اسکیم ہے جسکے تحت پہلے، دوسرے اور تیسرے سال میں تین سو ، چار سو اور پانچسو روپیہ تنخواہ مقرر کی گئی ہے ۔ لیکن میں کہونگا کہ وہ ڈاکٹرس جو سرکاری ملازمت میں ہیں انکی پرائیویٹ پراکٹس میں پابندی عائد کرنے کیلئے حکومت کو از سر نو غور کرنا چاہئے کیونکہ ہمارے پاس ہزاروں کی تعداد میں ایسے ڈاکٹرس ہیں جنہیں کوئی روزگار نہیں ہے ۔ اسلئے اگر آپ سرکاری ڈاکٹروں کی پراکٹس پر پابندی عائد کریں تو انکے لئے نیا راستہ نکل آئیگا ۔

اسسٹیٹ سرجن اور سیول سرجن کے درمیان ایک اور کیڈر قائم کر رہے یقیناً یہ ایک اچھی بات ہے ۔ میں چاہوں گا کہ ڈسٹرکٹ ہیڈ کوارٹرس میں جہاں مختلف قسم کے وارڈس ہیں وہاں اس گریڈ کے ڈاکٹرس مقرر کئے جائیں ۔

غذائی اجناس اور دواؤں میں آلٹریشن کے تعلق سے جو چند اقدامات کئے گئے ہیں ۔

میں تجویز کرونگا کہ مرکز کے فوڈ اڈلٹیریشن ونگ سے امداد لیکر کام کیا جائے تو ملاوٹ کا سونہ جو شہروں سے نکل کر دیہاتوں تک پہنچ چکا ہے اسکا تدارک ہوسکیگا ۔ اس خصوص میں توجہ دینا ضروری ہے ۔

عادل آباد ایک نیا گورڈ ایریا ہے ۔ حکومت کے پاس متعدد بار نمائندگی کیگئی کہ وہاں امبولنس نہیں ہے ۔ وہاں عوام کی جانب سے کوئی اسی ہزار روپیہ پبلک ڈونیشن کے طور پر وصول ہوا اور کلکٹر ضلع نے دائرکٹر میڈیکل کو خط لکھا لیکن اس تعلق سے کوئی مناسب جواب نہیں دیا گیا ، آج وہاں کے مقامی لوگ امبولنس حاصل کرنے کی کوشش کر رہے ہیں ، میں سمجھتا ہوں کہ اس تعلق سے حکومت کو دلچسپی لینی چاہئے ۔

عادل آباد ڈسٹرکٹ ہیڈ کوارٹر شاید پورے آندھرا پردیش میں ایک ایسا ڈسٹرکٹ ہیڈ کوارٹر ہے جہاں صرف ۱۲۰ بیڈ ہیں، اس کمی کو محسوب کرتے ہوئے ۳۶ لاکھ روپیہ کے صرفہ سے ایک ہاسپٹل کی تعمیر کی منظوری دیگئی جسکا گورنر نے فونڈیشن اسٹون رکھا لیکن بعد میں یہ کارروائی روک دیگئی ۔ اسبارے میں عاجلانا کارروائی کی جانی چاہئے ۔

پرائمری ہلتھ سنٹرس میں صرف ۲ بیڈس کی گنجائش رکھی گئی ہے، اتنور کے دواخانہ میں اپ گریڈ (Upgrade) کیا گیا ہے ۔ لیکن نظام کے زمانہ سے اے بی اور سی کلاس کے جو دواخانے ہیں وہ ویسے ہی باقی رہ گئے ہیں علاقہ تلنگانہ میں عام طور پر بی گریڈ کے دواخانہ پائے جاتے ہیں، نرمل کے دواخانہ میں تین سال سے کوئی لیڈی ڈاکٹر نہیں ہے، وہاں ایک لیڈی ڈاکٹر کو پوسٹ کیا جائے ۔

ملازمین کی شکایات کو دور کرنے کے تعلق سے ضلع لیول پر ایک جوائنٹ اسٹاف کونسل قائم کرنے کا فیصلہ کیا گیا ہے لیکن یہ کونسل کام نہیں کررہی ہے۔ اسکی وجہ سے ملازمین کے گریوینس بڑھتے جارہے ہیں ۔ اس پر توجہ کرنا ضروری ہے ۔ اسیطرح دواخانوں میں اڈوائزری کمیٹیز کا قائم کرنے کا اعلان کیا لیکن یہ کمیٹیز بھی کوئی کام نہیں کررہی ہیں ۔ عادل آباد میں یہ حالت ہے کہ سلکشن گریڈ وارڈ بوائز اور ٹیکنیشنس کو دیا گیا ہے ۔ لیکن عادل آباد ہیڈ کوارٹر اسپلائز کو یہ گریڈ آجتک نہیں دیا گیا ۔ اسبات کو ایک سال سے زیادہ کا عرصہ ہوچکا ہے ۔ دوائیں حاصل کرنے کیلئے دو سال کا کنٹراک دیا گیا لیکن اس اثنا میں قیمتیں بڑھ گئیں اسلئے دواؤں کے حصول اور انکی سربراہی میں کافی دقت پیش آرہی ہے میں سمجھتا ہوں کہ دواخانوں میں سربراہی کیلئے حکومت دوا سازی کا ایک کارخانہ قائم کرے تو یہ بات ہماری ریاست کے مفاد میں ہوگا ۔

میں آپکا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے موقع دیا —

1.20 p.m. (శ్రీ పి. కిషన్ రావు :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండ్‌ను బలపరుస్తూ, అభినందిస్తూ నేను రెండు మూడు విషయాలు చెప్పాలి అనుకున్నాను. హాస్పటల్స్‌లో వైద్య సౌకర్యం చూచుకొన్నప్పుడు మందుల సరఫరా చూచుకొన్నప్పుడు దాని విషయంలో ఇంత కాలంనుంచి ఏమి శ్రద్ధ వహిస్తున్నామో ఒక సారి ఆలోచించవలసిన విషయం. ప్రభుత్వం యిచ్చిన బడ్జెట్ కొంచెమే యీ మందులు సక్రమంగా సకాలంలో సరఫరా అవుతున్నాయా అని అడుగుతున్నాను. ఎందుకు కావడం లేదు. ఏ కారణంచేత కావడం లేదు. దీనికి అడ్మినిస్ట్రేషన్ యిబ్బంది యున్నదా ? ఎక్కడనో మద్రాసులో ఉండే ఫరమ్‌కు ఆర్డర్స్ ఇవ్వడం అవి సకాలంలో రాకపోవడం, మనం యిచ్చే వైద్యం సరిగా ప్రజలకు అందక

పోవడం చాల శోచనీయంగా యున్నది, మంత్రిగారు శ్రద్ధ వహించి ఈ లాప్ సెస్ ఎట్లా పూర్తి చేస్తారో చేయాలని మనవి చేస్తున్నాను. యునిసెఫ్ నుంచి ప్రైమరి హెల్త్ సెంటర్స్‌కు వెహికల్స్ అందజేశారు. ఆ వెహికల్స్ రెండు సంవత్సరాల కాలంగా పని జేయకుండా ఉన్నాయి. ప్రైమరి హెల్త్ సెంటర్స్ పెట్టి, డాక్టర్‌ను పెట్టి, చాల ఏరియా పెట్టి ఎట్లా మనం వైద్య సౌకర్యం అంద జేస్తాము అని ఆలోచించుకోలేదు. దీనికికూడ మంత్రిగారు తగు శ్రద్ధ తీసుకొని వెహికల్స్ ఉన్నవాటిని అయినా సక్రమంగా ఉపయోగించే పద్ధతి చేస్తే బాగా ఉంటుంది. అడ్మినిస్ట్రేషన్ వైపు ఈ రెండు విషయాలలో తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారు ఈ పదవి తీసుకొన్న తరువాత చాల కష్ట పడుతున్నారు. ఈ అడ్మినిస్ట్రేషను చక్కబరచాలని ప్రయత్నం చేస్తున్నారు. మంత్రిగారు శ్రద్ధ తీసుకుంటున్నారు. దానిలో ఏమాత్రం అనుమానం లేదు. ఈ అడ్మినిస్ట్రేషన్ బూజు పట్టిన తీరుగా యున్నది. మందులు మద్రాసునుంచి రావాలి. వెహికల్స్ రిపేర్ కావాలంటే హైదరాబాదు పోవాలి. అంతా బూజు పట్టిన అడ్మినిస్ట్రేషన్ యున్నది. దానిని సక్రమం చేయాలి అని మనవి చేస్తున్నాను, మా దగ్గర మెటరినరి సెంటర్, చైల్డ్ వెల్‌ఫేర్ సెంటర్ 50 వేల రూపాయలతో భవనం కట్టారు కాని పూర్తి చేయలేదు. మంత్రిగారు లక్నెట్టిపేట సందర్శించినప్పుడు పూర్తి చేస్తామని ఒప్పుకున్నారు. 20 వేల రూపాయలు కంట్రిబ్యూషన్ కూడ యిచ్చాము. ఇచ్చి కూడ మాసం కన్న ఎక్కువే అయింది. దానిలో ఏమి చలనం కనబడడం లేదు. మంత్రిగారు తొందరగా పూర్తి చేస్తామని అంటారు గాని ఈ బడ్జెటులో దాని విషయం ఏమి లేదు, కాగితం యిస్తే కాగితం కదలనే కదలదు. దాని వెనక తిరిగినా కదలదు. మంత్రిగారు ఈ విషయమై శ్రద్ధ తీసుకొని ఈ సంవత్సరమే ఆ సెంటర్‌ను పూర్తి చేయాలని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ విరమిస్తున్నాను.

1-29 p.m.

Mr. Chairman :—Now the House stands adjourned to meet at 4-00 p. m. to-day, the 13th March, 1975.

(Then the House adjourned.)

The House reassumbled at 4-00 p. m.

(Mr. Speaker in the Chair)

4-00 p.m.

శ్రీ వై. చన్నయ్య (రేపల్లె) :—అధ్యక్షా, ఆరోగ్య వైద్య శాఖల పద్దులను నేను బలపరుస్తూ కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. మానవులకు ముఖ్యంగా కావలసింది ఆరోగ్యం. అందువల్ల ఇంకా ఎక్కువ మొత్తం దీనికొరకు వ్యయంచేసి వుంటే బాగుండేది. ఆరోగ్యమే మహాభాగ్యం మనవారు చెప్పే మాటలను నేను మరొకసారి ప్రత్యేకంగా గుర్తు చేయవలసిన అవసరం లేదు. ప్రతి వారూ ఆరోగ్యంగా వుండాలి. అందుచేత దీనికి ఎక్కువ కేటాయించడం మంచిదని నేను సూచిస్తున్నాను.

అధ్యక్షా, గుంటూరు జిల్లాలో, ముఖ్యంగా మంగళగిరిలో టి.బి. హాస్పిటల్ ఉంది. టి. బి. ఎటువంటిదో మనకు తెలుసు. అక్కడికి అనేకమంది వస్తున్నారు.

కాని అక్కడ సరియైన సౌకర్యాలు లేవు. ఆ హాస్పిటల్‌కు ఎక్కువ మందులు యిచ్చి, అక్కడకు వెళ్ళిన వారికి అవసరమైన సౌకర్యాలు చేయాలి. ఇంక, మా రేపల్లె టౌన్‌లో, జనరల్ హాస్పిటల్‌కు సంబంధించి రూ. 6 లక్షల లతో, 20 బెడ్స్‌కుగాను, ఒక స్కీము తయారుచేశారు. కాని, గవర్నరుగారి పరిపాలనలో ఇంకోదానికి దానిని మళ్ళించేశారు. ఇది చాలా అన్యాయం. ముఖ్యంగా, మా రేపల్లె జనరల్ హాస్పిటల్‌కు, ఆ 20-బెడ్స్ వచ్చేట్లు, న్యాయం చేయవలసినదిగా కోరుతున్నాను.

ఇంక, ముఖ్యంగా టౌన్, మునిసిపాలిటీస్‌లో వున్న హాస్పిటల్స్-ధర్మాసుపత్రులు ఎక్కువ అభివృద్ధి కావడం లేదు. ప్రైవేటు హాస్పిటల్ వెడితే ఎంతమంది వెడుతున్నారో చూడండి. ధర్మాసుపత్రులలో సరియైన సౌకర్యాలు వుండడం లేదు; మందులు వుండడం లేదు. రోగులు చాలా బాధలో వెడతారు. వారు పోయినప్పుడు డాక్టర్లు చక్కగా మాట్లాడి, మందులు యిస్తేతప్ప ఆ రోగాలు నయం కావు. రోగులకు ఎక్కువ సౌకర్యాలు చేయాలని కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :— Mr. Speaker, there are proposals which deserve both appreciation and in certain aspect depreciation. I have no hesitation in making one statement that this Minister is bringing forth on this department an assertive activity which I have been uring all the while. There are problems of long-standing nature and there are certain problems which do call for very energetic tackling. These problems have been there traditionally and we are faced with a set of officers who are not accustomed to the new order of society which we want to bring forth. Therefore have an attitude which should suit our society and requirements. In one respect this department is very fortunate in the sense that this department also is not headed by an I.A.S. officer. In that case wooden attitude would have been the rule. Therefore, while contributing my bit of appreciation for the dynamic activity that this Minister has brought forward to streamline this department, I first of all pick up one best proposal of his budgest demand and that is the institution of honorary rural medical officer. It is really a sign of fresh thinking. I will read out this statement as a very significant statement. The State is producing about thousand doctors every year, but is able to absorb in the Medical Department only 10%. That is the sine-qua-non of the state of things in the entire departments, in the entire Governmental activity. If there are thousand doctors that are produced every year, there are 1,800 already in the unemployment list and in six years there will be 6,000. There are now in each taluk about 20 doctors. Most of them unfortunate of them have no work. Most of them are living below the standard of normal means of livelihood, no decent means of livelihood and now we are

adding 7,800. Even deviding between the 200 taluks 1,800 are now unemplayed and it will be adding 9 more. So, 30 for each taluk and thls 6,000 means another 30. So, 60 for each taluk. That will be really something unthinkable, something which should be viewed with equanimity. Therefore, I do agree that either we shall find avocation, find avenues of employment or atleast help the parents not to contribute all those earnings to the ultimate frustration of the young boys after emerging out of the oolleges. I was suggesting while speaking on the budget in general that some of these technical colleges are better closed rather than allowing the parents to spend all the money and the boys to spend their energies and talents and ultimately find themselves in frustration in the streets for over years and years. Post-graduates are unemployed even till today. After seven years of being vacant 2,000 of them had been selected for the purpose of training under the Half a Million employment scheme. When 2,000 were selected not even 200 could be absorbed. That is the unfortunate position in which we are. This is a problem which has to be tackled by fresh thinking. The boldness of the hon. Chief Minister will have to be brought forward with its dynamic impact in order to solve this problem. After all we can distribute Rs. 25 crores between various requirements and that is not afterall a great function. The real function is to spot these problems and tackle them energiticall and dynamically. In respect of this there is a proposal here which absorbed 800. 800 is not sufficient and the provision of 800 is not sufficiently attractive. It will not keep them in rural area. There is a degradation. There shall be atleast a minimum of 500, provided for them by way of contribution to attract them to the rural areas and keep them up and then there is the other question. Not only these graduates, there will be thousand graduates every year. Then that about the Ayurvedic graduates and other graduates that you are producing. We have Homeopathic colleges, I think there are three and one is going to be established. There will be another 1000. So, every year we are contributing 2,000 graduates into the field of employment and unemployment. Employment is 10%. It is there already. So, what is the provision being made of them? You cannot be partial. You cannot forget them. You connot simply ignore Afterall we have so much solicitude for our own systems. We want to encourage those systems and graduates are coming out of it. 4 1/2 years of time is spent upon them and as much money as is spent upon these M.B.B.S. graduates is spent upon those people are to be naive so, they also shall have to be included in this scheme. 4-10 p. m. Not 800. You are selecting only villages from each Panchayat Samithi; but select more. Invest mere money, that will really relieve frustration in the society. You are spending more on allopathy. There is very good responce from the people and they coming forward by paying Rs. 10,000 for a seat. Those two Colleges will better be abolished.

It is a very condemned system. We have condemned it for the last so many years and why they are allowed to be continued ? There is a proposal of reduction of seats. Instead of reducing seats in the Government Colleges, those two colleges can be abolished. I say it is a malpractice. They are taking Rs. 10,000 from each candidate. It appears a Gentleman in Kakinada-in respect of Kakinada College-had a premium of 25 seats for contributed certain money and establishment of that College and those 25 seats were sold in the market by auction ; and therefore it will have to be put down. These two Colleges have to be abolished. There is a proposal to collect 25 Np. from each patient. For this, I have to differ with all strength of conviction. This will certainly lead to a sort of malpractse. After all you will be getting Rs. 35 lakhs but this amount will certainly be misused. We all know that there are so many cases of misuse of such money. Why private practice is allowed ? There are coolies and there are persons who can. not pay even this 25 Paise. You know the nation's average income is 50 Paise. What that is so, 25 Paise is not a small amount. Therefore, I request that this provision may be dropped.

There is a leprosy control progamme. It is a very laudable programme. All lepors should be rounded up. They shall not be permitted to roam about. They shall be brought to a place and they should be provided suitable occupations and obsorb them in the society.

Family Planning:—It is my pet subject. To affectively bring about family planning is the mother of our problem. On this front, we have miserably fa led. The population of this country is growing by crores every year. Unless we utilise all our sources, it will be very difficult to check this. We must utilise the services of all the unemployed medical graduates. By this you will be solving the unemployment problem the national problem. I have read the Hindu editorial wherein I find that in Kerala to-day that the enrolment of children has fallen down. It has fallen down because, there is a good control of human production and they have suceeeded. Why can't we succeed. Our Government cannot claim to be less efficient. It is communist manned Government. Mr. Rajamallu will have to allot more funds for this purpose and make it a successful one, For this purpose, I go to the extent of even appreciating the proposal of Hariyana Government which is penalising criminally of the human production beyond certain level. So out of respect to the Hon'ble Chair, I resume my seat.

శ్రీ సి. పీటర్ పాల్ :—అధ్యక్షా, ఆరోగ్య శాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తూ, వారు గత సంవత్సరంలో యీ మంత్రి పదవి చేపట్టినప్పటినుంచీ తీసుకొంటున్న ధైర్యమైన, సాహసవంతమైన చర్యలను అభినందిస్తున్నాను. ఈ బడ్జట్‌లో కేటాయించిన మొత్తం కంటే ఎక్కువ మొత్తం కేటాయించాలని కూడా నేను మనవి చేస్తున్నాను. వైద్య రక్షణ, శిక్షణ నిమిత్తం

వారు చేస్తున్న దానికి అభినందిస్తున్నాను. పనరుల సేకరణకుగాను జనరలు హాస్పిటల్సులో చేరే ప్రతి వారినుంచి, వారు పెద్దవారైనా, పేదవారైనా సరే 25 పైసలు వసూలు చేయాలని యింజనీరింగ్ లో ప్రతిపాదించారు. నిజంగా పేదవారికి యిది చాలా హానికరమని మనవి చేస్తున్నాను. ధనవంతులై ప్రయివేటు హాస్పిటలుకు పోగలిగినవారికి, హోదాతో వుండి ఎక్కువ జీతాలు తీసుకొంటున్నవారికీ స్పెషల్ వార్డులు మున్నగు సదుపాయాలున్నాయి. సామాన్య మానవునికి కూడా అటు వంటి సదుపాయాలు కలిగించినవాడు అందరితో సమానంగా వీరినుంచి కూడా తీసుకుంటామంటే బాగుంటుంది. సమసమాజం స్థాపించాలనే ధ్యేయంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. స్పెషల్ వార్డులలో సౌకర్యాలు పొందేవారితో సమానంగా పేదవారినుంచి కూడా యీ విధంగా వసూలు చేయడం మంచిది కాదు. ధనవంతులైన వారినుంచి ఎక్కువ డబ్బు తీసుకొనే విధానం రూపొందించి పనర్లు పెంచుకోవాలని కోరుతున్నాను. ప్రైమ్ పాస్ కావడంకోసం—కాగితాలు పోగొట్టుకుని వస్తారని కొందరు సభ్యులు అన్నారు. కానీ పేదవారు అట్లా చేయరు. స్పెషల్ వార్డులు లేకుండా, అందరికీ సమానమైన స్థాయిలో వార్డులు వుండే విధానం రూపొందించాలని మనవి చేస్తున్నాను. మెడికల్ కాలేజీలలో వంద సీట్లు తగ్గిస్తే వంద లక్షల రూపాయలు ప్రభుత్వానికి మిగులుతాయని తెలుస్తోంది. ఎక్కువ సీట్లు తగ్గించాలని కోరుతున్నాను. డబ్బు వున్నవారే మెడిసన్, ఇంజనీరింగు చదవడం జరుగుతోంది. వీటిలో చేరడమనేది చిత్తానుసారం, శ్రద్ధానక్తులను అనుసరించి కాకుండా పెద్దవారి కడుపుల్సై నా కూడా చేరేవారు ఎక్కువమంది ఉంటున్నారు. ఫారిన్ పోవడానికి శక్తిసామర్థ్యాలు కలవారుకూడా కాలేజీలలో చేరడం జరుగుతోంది. పేదవారు—స్కాలర్ షిప్ మీద చదివేవారు—ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించే పరిస్థితి లేనప్పుడు ప్రయివేటు ప్రాక్టీసు పెట్టుకోడానికి అప్పుగాగానీ, ప్రభుత్వ సహాయంగాగాని డబ్బు యిచ్చి పేదవారికి ఎంప్లాయిమెంటు కల్పించే విధానం రూపొందించాలని కోరుతున్నాను. అనరరీ గ్రామీణ వైద్యాధికారులను వేయాలని ప్రభుత్వం సంకల్పించినందుకు నేను ప్రభుత్వమును అభినందిస్తున్నాను మంత్రిగారిని అభినందిస్తున్నాను. గ్రామాలలో ఉన్న వైద్యాధికారులకు తగిన సౌకర్యాలు కావాలంటే ప్రతి ఉపకేంద్రంలోను కనీసం ఇద్దరు డాక్టర్లు ఉంటే తప్ప చుట్టుప్రక్కల పది గ్రామాలకు వైద్య సహాయం అందదు. వారికిచ్చే జీతాలు కూడా పెంచాలి. మొదటి సంవత్సరం రు. 500 లు. రెండవ సంవత్సరం రు. 400 లు. తరువాత రు. 300 లు చొప్పున ఇస్తామని అన్నారు వైద్య సదుపాయాలు, మందులు విషయంలో ఎక్కువ సదుపాయాలు కల్పించాలని మనవిచేస్తున్నాను. వైద్య కళాశాలల్లో సీటు ఇచ్చే విషయంలో హరిజనులకు వెనుకబడిన వారికి మైనార్టీలకు ఇస్తున్న సీట్లు సరైన రేషియో అంటున్నారు కాని అది సక్రమంగా లేదు. మెరిట్ ఉన్న స్టూడెంటు కూడా రేషియోలో పడిపోయి మెరిట్ లిస్టులో కాకుండాపోతున్నాడు. మెరిటు ఉన్న జనరలు లిస్టులో వస్తే మిగిలిన వారికి అవకాశం లభిస్తుంది. మైనార్టీలకు ఉన్న 1 శాతం పెంచాలని కోరుతున్నాను. మంత్రులు కాని పెద్ద ఉద్యోగులు కాని జనరల్ వార్డులో చేరితే బాగుంటుంది కాని మంత్రులకు పెద్ది అధికారులకు స్పెషల్ ట్రీట్ మెంటు ఇవ్వడం ప్రభుత్వ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉందని మనవి

4.20 p.m.

చేస్తున్నాను. గ్రామీణ అధికారులుగా ఉద్యోగాలు ఇస్తే రాష్ట్రం మొత్తం మీద నిరుద్యోగులుగా ఉన్న మెడికల్ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు ఇవ్వగలము. నర్సుల విషయంలో అనేకమంది అనేక విషయాలు చెప్పి ఉన్నారు. ఐదారు వందల మంది నర్సులు నిరుద్యోగులుగా ఉన్నారు. వారు చేస్తున్న సేవ గణనీయమైనది. వారు నాలుగైదుసంవత్సరాలుగా నిరుద్యోగులుగా ఉన్నప్పుడు ప్రతి ప్రాథమిక కేంద్రంలోను స్టాఫ్ నర్స్‌ను అప్పాయంట్ చేయాలని కోరుతున్నాను. అన్ని కేంద్రాలలోను సరైన రవాణా సౌకర్యాలు లేవు. ప్రాథమిక కేంద్రాలలో జీపులు, వెహికల్స్ లేక పోవడంవల్ల పల్లెలకు వెళ్ళి వైద్యం చేయడానికి వీలు గా లేవు. మందులు సరిగా లేవు. మందులు ఇదివరకు కంటె కూడా తక్కువగా ఉన్నాయని ఎక్కువగా ఇస్తే తప్ప గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయాలుసరిగ్గా జరుగవని చెబుతున్నారు. హెల్తు విజిటర్లకు గ్రామ సేవికలను ఇటువంటి వారిని సరైన విధంగా సూపర్‌వైజ్ చేయడానికి డాక్టర్లకు సరైన పరిస్థితులు కల్పించాలి. ప్రాథమిక కేంద్రాలున్న భవనాలు కొన్ని పంచాయతీల యాజ మాన్యంలో ఉన్నాయి. కొన్ని ప్రభుత్వ పరంగా ఉన్నాయి. కొన్ని ధర్మకర్తలు ధర్మంచేసినవి ఉన్నాయి వారు హాండోవర్ చేసిన తరువాత ప్రభుత్వం కాని పంచా యతీలు కాని పట్టించుకోడం లేదు. వాటికి రిపేర్సు కూడా చేయడం లేదు. కొన్ని కోట్ల కరెంటు కూడా లేదు. ఇటువంటి అవకాశాలు కల్పిస్తే తప్ప మోడరన్ ఎక్సిస్ మెంటును డాక్టర్లు ఉపయోగించుకోలేక పోతున్నారు. మా నాదెళ్ళ సమితిలో పంచాయతీ ఇచ్చిన భవనానికి సున్నం లేదు. కరెంటు లేదు. డాక్టర్లు ఎంత ఉత్సాహంగా పని చేయాలి అనుకున్నా వీలు కాదు. ఇటువంటి పరిస్థితులు చక్కచేస్తారని ఆశిస్తున్నాను. మన సమాజంలో అందరికి అవకాశాలు కలిగించడానికి మంత్రి గారు ధైర్యంగా ముందుకు పోవాలని డైరక్టరేటు పని విభజించేటప్పుడు ఎడల్టరేషన్ గురించి వేసిన పోలీసు అధికారిని కంటిన్యూ చేయా లని చెబుతున్నాను. నిజాయతీపరుడైన అధికారిని అప్పాయంట్ చేసారని అభి నందిస్తున్నారు. అనేకమైన అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని వేసారు. ఎన్‌ఫోర్సు మెంటులో ఇటువంటి వారుంటే మంచిది. జిల్లా స్థాయిలో కూడా వారికి నమ్మకం ఉన్న వారిని ఎన్‌ఫోర్సుమెంటు చక్కగా చేసుకునే వారిని చేయాలని వారికి సంపూర్ణమైన అవకాశం ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందలలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరులో ఉన్నమాదిరిగా ఒక హాస్పిటలును పెట్టుకోలేకపోయాం. దురదృష్టం. ఎంత సేపూ ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితి వస్తే సరయిన ఎక్విప్ మెంటు, అల్టా మోడరన్ ఎక్విప్ మెంటు లేదుకనుక ప్రతి ఒక్కరు నెల్లూరు వెళ్ళవలసిన పరిస్థితి వస్తున్నది. అందువల్ల మూడు రీజియన్లలోను, ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలలో మూడు అల్టా మోడరన్ ఎక్విప్ మెంటుతో పెద్ద హాస్పిటల్సు పెట్టి ప్రజానీకం ఎక్కడకు పోవలసిన అవసరం లేకుండా చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. నెలరోజులనాడు మంత్రిగారు సర్వేసెన్ గురించి చెబుతూ డైరెక్టరేటును రీ ఆర్గనైజ్ చేస్తానని అన్నారు. 25 రోజులు గడిచాయి. ఇంకా ఐదు రోజులు మిగిలాయి. 31 వ తేదీ

దాటితే మాకు అడగడానికి అవకాశం ఉండదు. తమరు చేయడానికి అవకాశం ఉండదు. డి. ఎమ్. ఎస్. లు అందరూ రిటైర్ అయేవరకు ఇటువంటి పరిస్థితి కొనసాగే పరిస్థితి ఉందిగనుక 25 వ తేదీన ఎప్రొప్రియేషన్ బిల్లు వస్తుందిగనుక ఆ లోపల చేయగలిగితే బాగుంటుందని లేకపోతే మాకు అడిగే అవకాశంకూడా ఉండదని మనవిచేస్తున్నాను. ఆ విధంగా చేస్తానని హామీ ఇవ్వాలని కోరుతున్నాను. సీనియర్ హౌస్ సర్జన్స్‌ని రద్దు చేశారు. నిరుద్యోగులుగా తిరుగుతున్న మెడికల్ గ్రాడ్యుయేట్లు ప్రొద్దుపోక ఇండ్లలో కాలక్షేపం చేస్తున్నారు. దానిని ఎందుకు రద్దు చేశారు? వారికి ఉద్యోగాలా యివ్వలేక పోతున్నారు. హౌస్ సర్జన్సీ ఐన తరువాత ఉద్యోగాలు లేనప్పుడు పి.జి కోర్సు కైనా వెడతారు, లేదా సీనియర్ హౌస్ సర్జన్సీఐనా చేస్తారు. ఆ అవకాశం యివ్వండి. ఇంటివద్ద ఏమీ లేకుండా కాలక్షేపం చేస్తే చదువుకున్నదికూడా మరచిపోయే ప్రమాదం ఉంది. ఎందుకూ పనికిరాని వ్యక్తులుగా తయారయే ప్రమాదం ఉంది. ఇటీవల శాసనసభలో ప్రశ్నోత్తరాలు వచ్చినప్పుడు హాస్పిటల్సులోని ఎక్విప్‌మెంటును రిపేరు చేయించడానికి ఏర్పాటు చేస్తానని అన్నారు. ఎప్పటిలోపల రిపేర్సు పూర్తి చేయిస్తారో స్పష్టంగా ఈరోజున చెప్పాలని కోరుతున్నాను. వారిచ్చే జవాబులో ఆంధ్రప్రదేశ్‌లోని హాస్పిటల్సులోను టీచింగ్ హాస్పిటల్స్‌లోను ఉన్న ఎక్విప్‌మెంటును 20 రోజుల లోపల, లేదా నెలరోజుల లోపల రిపేరు చేయిస్తాను అని వారు చెప్పకపోతే సంవత్సరాల తరబడి ఉన్న దుస్థితి కొనసాగే పరిస్థితి ఉందని అంటున్నాను. గత నెలలో జరిగిన ఎం.బి.బి.ఎస్. ప్రవేశ పరీక్షలో మాల్ ప్రాక్టీసెస్ జరిగాయని గుంటూరు, విజయవాడలలో ముందురోజున ప్రశ్నా పత్రాలను బాహాటంగా అమ్మారని ఆరోపణలు వస్తే యింతవరకు శాసనసభలో మంత్రిగారి నోటివెంట సమాధానం లేకపోవడం విచారకరం. దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. చేకూరి కాశయ్యగారు. శాసనసభ్యుడు ఆరోపణ చేస్తే, దినపత్రికలలో మొదటిపేజీలో వేస్తే, ప్రభుత్వం దానిని కాదనలేదు అటువంటిది జరుగలేదని చెప్పలేదంటే ఘోరమైన విషయం. ఈ పూటఅయినా మంత్రిగారు స్పష్టంగా చెబుతారని అనుకుంటాను. శాసన సభ్యులుకాని కౌన్సిలు సభ్యులుకాని డి.ఎమ్.ఎస్. వద్దకు వెళ్ళినా, ఉస్మానియా హాస్పిటలుకు వెళ్ళినా మేము కోరేది చిరునవ్వుమాత్రమే. కొంతమంది ఏదో బెట్టుసరిగా పోజ్ యిచ్చి దివినుంచి భువికి దిగివచ్చిన దేవతలమాదిరి ప్రవర్తిస్తుంటే, చెప్పేది చెవులకు ఎక్కకపోతే ఏమి న్యాయంగా వుంటుంది? ఏ శాసనసభ్యుడైనా చిరునవ్వునే కోరుకుంటాడు. చిరునవ్వుతో రిసీవ్ చేసుకుంటే సంతోషిస్తాడు—వని చేసినా చేయకపోయినా. ప్రజాప్రతినిధులను గుర్తించకపోతే చాలా ఘోరమైన పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. రెండు మంచుముక్కలు మెడమీద వేస్తే అవి జారి చక్కలిగిలి కలిగి నవ్వుతారేమో అనిపిస్తుంది, కొంతమంది వ్యవహారం చూస్తుంటే. శాసనసభ్యులు ఎదురుగా ఉండగా డి.ఎమ్.ఎస్. తన సఫారీడ్రెస్సును తిట్టడం మంచిది కాదు. పెద్ద పోజ్ యిచ్చి సఫారీడ్రెస్సును తిడితే గొప్పవాడను అనుకుంటే పొరపాటు. ఏమైనా వుంటే సఫారీడ్రెస్సును ప్రయివేటుగా మందలించుకోవచ్చును. శాసనసభ్యుని ఎదుట తన స్టాఫ్‌ను మందలించడం, దబాయించడం మంచిదికాదని చెబుతున్నాను. ఇటువంటివి సరిచేసుకొనవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాము. వెంకటగిరిలో ఒక ఫైరింగ్

జరిగింది. దానికి అక్కడవున్న డాక్టర్ కారకుడు. ఆవిధంగానే కలెక్టరుగారు రిపోర్టు పంపాడు. డి.ఎమ్.ఎస్ యీ విషయాన్ని డి.ఎమ్ హెచ్.ఓ. కు రిఫర్ చేశారు. ఆ డాక్టరు అక్కడ వుంటే ప్రమాదమని వారుకూడా భాయం చేస్తూ రిపోర్టు పంపారు. రాజమల్లుగారు ఆ డాక్టరును బదిలీ చేశారు. ఆ డాక్టరు చట్ట విరుద్ధంగా రెండవ భార్యను పెండ్లి చేసుకున్నాడు. ఇటువంటి వ్యక్తిని తనవల్ల పైరింగ్ జరిగిన వ్యక్తిని కలెక్టరు, డి.ఎమ్.హెచ్ ఓ. అందరూ బదిలీ చేయాలని చెప్పిన వ్యక్తిని మంత్రిగారు బదిలీ చేసినతరువాత ముఖ్యమంత్రిగారు టెలిఫోను చేయించి కాన్సిల్ చేయడం మరొక పైరింగ్‌కు దారితీస్తుందేమో ఆలోచించారా అని అడుగుతున్నాను. శాంతి భద్రతల సమస్యపై ఇన్‌వాల్వ్ అప్పుడు ఈవిధంగా కాన్సిల్ చేయడం సరైనదని కాదు. ఇటువంటి శాంతి భద్రతల సమస్యపై ఇన్‌వాల్వ్ అవుతాడుకనుక ఆ డాక్టరును సంవత్సరం మధ్యలో అప్పటికి బదిలీ చేయాలని నేను కోరాను. వేరే పరిస్థితిలో సంవత్సరం మధ్యలో బదిలీ చేయాలని నేను చెప్పేవాడ్ని కాదు. ఇటువంటి విషయాలలో ముఖ్యమంత్రిగారు జోక్యం పెట్టుకోవడం, మంత్రిగారు చేసిన ట్రాన్స్‌ఫర్‌ను వారు

4.30 p.m. కాన్సిల్ చేయడం ఘోరమైన విషయమని మనవి చేస్తున్నాను. ఆనరరీ సర్జన్సు పదవి రద్దుచేశారు. ఆనరరీ ఫిజీషియన్స్ పదవి రద్దుచేశారు. అది ఎంతవరకు న్యాయంగా ఉందని అడుగుతున్నాను. గవర్నమెంటు హాస్పిటల్సుకి సంబంధించి వారి సేవలు చాలా అవసరం. ఎవరైతే ఆ ఫీల్డులో ఎక్స్‌పర్ట్సు ఉన్నారో వారి సేవలను ప్రభుత్వ హాస్పిటల్సుకోల్పోయినవి. పార్ట్-టైం వచ్చి ఆపరేషన్సు చేస్తూ జూనియర్సుకు నేర్పించే పరిస్థితి ఉండినది. అటువంటి ఎక్స్‌పర్టు సర్వీసెస్‌ను కోల్పోయినారు. ఆనరరీ సర్జెన్సు పదవులమ ఫిజీషియన్సు పదవులను రద్దుచేసినందువల్లనని రాజమల్లుగారికి చెబుతున్నాను. వారికి మాత్రం ఏ విషయమూ పట్టకుండా ఉంది, ఒకరు చెబితే వినే అలవాటు ఉన్నట్లు కనిపించడం లేదు. ఎక్విప్ మెంటు ప్రతి దానికి డి. ఎం. ఎస్. క్లియరెన్సు యిస్తేనే కొనాలి. మెడికల్ స్టోర్సునుంచి వారు చెప్పిన ఎక్విప్ మెంటు కొనాలి. 16,000 రూపాయల విలువగల ఎక్విప్ మెంటు ఆర్డరు చేస్తే 4,000 రూపాయల విలువగల ఎక్విప్ మెంటు మాత్రమే సరఫరా చేస్తారు. మిగిలినవి ఎక్విప్ మెంటు లేదంటారు. రెండు సంవత్సరాలకు సరఫరా చేస్తారు. ఆంధ్ర ప్రాంతంలో రాయలసీమ ప్రాంతంలో హాస్పిటల్సుకి సంబంధించి యిండెంట్సు అంతా హైదరాబాదుకు వచ్చి డైరెక్టరు దగ్గర పర్సనల్‌గా తీసుకోవడంలో ఆలస్యంవల్ల ప్రతి సంవత్సరం లాప్స్ అవుతుంది. లాప్స్ కాబోయే గ్రాంట్సును హైదరాబాదుకి డైవర్టుచేసిన సంఘటనలు ఉన్నాయి. అది జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మంత్రిగారి పైన ఉంది. ఫ్యామిలీ ప్లానింగుకి సంబంధించిన ఉద్యోగాలు 101 ఈ సంవత్సరం ఖాళీగా ఉన్నాయి. కారణం కేంద్రప్రభుత్వం యిచ్చినటువంటి నిధులలో కోత పెట్టిందన్నారు. కోతను డాక్టర్ల నియామకానికే ఎందుకు అన్వయించుకోవాలి. ప్రచార శాఖకు తగ్గించుకోవచ్చు. దానికి కావలసిన ప్రచారం యిదివరకే జరిగి పోయింది. ఇక ప్రచారం అనవసరం కనుక ఆ సిబ్బందిని తగ్గించి డాక్టర్సు పోస్టులను ఫిలప్ చేసుకుంటే బాగుంటుందంటున్నాను. లోకల్ ఫండు

డిస్పెన్సరీలు సమితి కంట్రోలులో ఉన్నవి. అక్కడ మందులుంచే డాక్టర్లు ఉండరు. డాక్టర్లుకు జీతాలిచ్చే జనరల్ ఫండు ఉండదు. నాన్-డెల్టా ఏరియాలో ఉన్న సమితులు ఎం. బి. బి. ఎస్. డాక్టర్లును పోషించలేని పరిస్థితి ఉంది. కాబట్టి లోకల్ ఫండు ఆలోపతిక్ డిస్పెన్సరీస్‌ను ప్రొవిన్షియలైజు చేసి రాష్ట్రప్రభుత్వం తీసుకుంటేతప్ప ఆ హాస్పిటల్సు సక్రమంగా నడవడానికి అవకాశం లేదు. లెప్రసీ కంట్రోలు యూనిట్సును సక్రమంగా వినియోగించుకోవడంలేదు. ఇక ఆసుపత్రుల విషయం చూస్తే ఏ ఆసుపత్రికి పోయినా ఘోరమైన పరిస్థితి ఉంది. ఎక్కడా శుభ్రత కనిపించడంలేదు. ఒకసారి రూయీ హాస్పిటల్‌కు పోయి చూడండి. ఎంత ఘోరంగా ఉంది. ప్రయిమరీ హెల్త్ సెంటర్సు సమితి కంట్రోలులో ఉండేవాటిని ప్రభుత్వం తీసుకోబోతున్నట్లు తెలుస్తున్నది. వాటిని ప్రభుత్వం కంట్రోలు చేయడం కష్టం. వికేంద్రీకరణ పద్ధతి అంటూ మళ్ళీ కేంద్రీకృతం చేయడంవల్ల వచ్చే ఉపయోగం ఏమీలేదు. ఫ్యామిలీ ప్లానింగుకు యిచ్చే డబ్బును మనం అనేక సంవత్సరాలు లాప్స్ చేసినాము. ఇంతకుముందు కేంద్ర ప్రభుత్వం మనకు ఎంత యిచ్చింది, అది మనం ఎంతవరకు వినియోగించుకున్నాము అనే వివరాలు మంత్రిగారు చెప్పవలసినదిగా కోరుతున్నాను. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సుకి, మెటర్నిటీ అసిస్టెంట్సుకు 120 రూపాయలు మాత్రమే యిస్తున్నారు. దానితో వారు బ్రతకడం కష్టం. రూరల్ డిస్పెన్సరీలకు 120 రూపాయలు సబ్సిడీ యిచ్చి దానితో జీవిద్దామంటే ప్రాణాలు పిడికిట్లో పెట్టుకుని బ్రతకాల్సినదేగాని అంతకంటె మార్గంలేదు. అటువంటి దుస్థితిలో ఉన్నారు. వాటిని రెగ్యులరైజు చేసే మార్గం, జీతాలు పెంచే మార్గం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందని గుర్తించాలి. ఏ సమితి ఆసుపత్రిలోనూ కూడా మందులు లేని పరిస్థితి ఉంది. వాటిని కొనే పరిస్థితి సమితి జనరల్ ఫండ్సుకు లేదు. ఇది గమనించి తగిన సహాయం చేయాలి. స్మాల్‌పాక్సును ఎరాడికేటు చేయగలిగి దాము. దురదృష్టవశాత్తు ఒకటో రెండో కేసులు అక్కడక్కడ కనిపిస్తున్నవి. వాక్సినేషను చేసి ఎరాడికేటు చేయగలిగినాము. మలేరియాను ఎరాడికేటు చేయడంలో దోమల బాధను పోగొట్టుకొనడానికి డి. డి. టి. వినియోగించాం. కాని ఈ మధ్య దోమలు విరివిగా దండయాత్రలు చేస్తున్నాయి. ఎందుకు వాటిని పూర్తిగా నిర్మూలించలేకపోతున్నామనేది అర్థం కాకుండా ఉంది. మనరాష్ట్రంలో 1800 మంది అనంప్లాయిడ్ ఎం. బి. బి. ఎస్. లు పోస్టు గ్రాడ్యుయేట్సు ఉన్నారు. వారికి మనం పని చూపించకపోతే విదేశాలకు పోయేవారి సంఖ్యలో చేరిపోయే ప్రమాదం ఉంది. వారు నర్సింగ్ హోమ్సు పెట్టుకోవాలన్నా కమర్షియల్ బ్యాంక్సునుంచి యిప్పించుతున్నామా? ఏమీ లేకుండా వారిని దేశంమీద వదిలేస్తున్నాం. అంతటితో ప్రభుత్వ బాధ్యత తీరిపోయిందనుకుంటున్నారు. ఆఖరు పాయింటు పైడి శ్రీరామమూర్తిగారు చెప్పినట్లు ఆముదాలవలసలో మెటర్నిటీ హాస్పిటలు బిల్డింగు కట్టడానికి 2½ వేల రూపాయలు వినియోగించడంలో ఆలస్యం చేయడం బాగులేదని మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షుమహాశయా, మెడికల్ అండ్ హెల్త్ డిమాండు మీద చాల విషయాలు కోపోద్రిక్తులై చెప్పారు. ఆవేశముతో

చెప్పారు. స్నేహితంగా చెప్పారు. మంత్రిగారు ఎట్లా రిసీవ్ చేస్తారో వారి పెర్ ఫార్మెన్స్‌మీద ఆధారపడి ఉంటుంది. 1978 నుంచి పెర్ఫార్మెన్స్ బడ్జెటు పెట్టుకున్నామని మంత్రిగారు చెప్పారు, వ్రాయడం జరుగుతుంది. ఇంత చేశాము యింత కోరినాము అనేదానికి పెర్ఫార్మెన్స్ ఏమీలేదు. దయచేసి పెర్ఫార్మెన్స్ యివ్వాలని మనవిచేస్తున్నాను. సెంట్రల్ బడ్జెటులో కూడా వారు ప్రెజెంటేషను చేసేటప్పుడు డాక్యుమెంట్సు ద్వారా పెర్ ఫార్మెన్స్ యిస్తుంటారు. ఇంత చేసినాము యింకా యింత కవర్ చేయాలని ఒక ఐడియా వస్తుంది. ఇంత డబ్బుంది. డాక్టర్సుకి యింతడబ్బు యిచ్చామని చెప్పడమేతప్ప మన బడ్జెటులో మన అవసరాలు ఏమిటి వాటిని ఎంతవరకు తీర్చినాము అనే అంశం చెప్పడంలేదు. ఉదయవ్యాధి విషయంగాని లెప్రసీ గురించిగాని ఎంత విస్తృతంగా వ్యాధి ఉంది, ఎంత కృషి జరిగింది, యింకా ఎంత జరగవలసి ఉంది అని స్పష్టంగా చెబితే మాకు కొంత అవగాహన కలుగుతుందని మనవిచేస్తున్నాను.

పెర్ ఫార్మెన్స్ బడ్జెటు యివ్వాలని కోరుతున్నాను. బ్రెయిన్ డ్రెయిన్ 4.40 p.m. కూర్చి చాలమంది పెద్దలు మాట్లాడుతున్నారు రెండు విధాలుగా బ్రెయిన్ డ్రెయిన్ జరుగుతున్నది. మనదేశంలో చదువుకొన్నవారు విదేశాలకు పోవడం ఒకటి, దానిమీద మాకు అంత విచారం లేదు. ఒక్కొక్క గ్రాడ్యుయేట్ మీద 90 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చుచేస్తున్నాము. వారిని ఎట్లా వినియోగించుకోవాలనేది ఆలోచించకుండా చాల చులకనగా తీసి వేస్తున్నాము. విదేశాలకు పోతున్నారు. నా తమ్ముడు మెడికల్ గ్రాడ్యుయేట్, ఇంజనీరో అనుకోండి. గ్రామం నుంచి వచ్చినవాడైనప్పటికి మరల గ్రామమునకు పోయి సర్వీసు చేయడు. గ్రామానికి వచ్చి సర్వ్ చేయడానికి యిష్టపడడు. ఏ రాజమల్లుగారి సిఫార్సునో, వెంగళరావుగారి సిఫార్సునో పట్టుకొని విదేశాలకు వెళ్ళిపోతున్నాడు. ఇక్కడ లక్ష రూపాయలు ఖర్చుచెట్టి చదివినది ఇదే చదువు అమెరికాలో చదువుకోవాలంటే 11 లక్షలు అవుతుంది. వానికి 11 లక్షలు సేవ్ చేసినవారమవుతున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ గ్రాడ్యుయేట్స్ చాల మంది వున్నారు. వారిని మనం సరిగా ఉపయోగించుకొనడంలేదు. గ్రామస్థులను నెగ్లెక్టు చేస్తున్నాము. దానితోపాటు తెలంగాణాకు నెగ్లెక్టు చేస్తున్నారు. మంగళగిరి, విజయవాడ, ప్రత్తిపాడు, జమ్మలమడుగు ఇట్లా అన్ని ఆంధ్ర ప్రాంతంలోని హాస్పిటల్స్‌లోని పడకల సంఖ్యను పెంచడానికి పెట్టారు. తెలంగాణా ఏరియాలో తెలంగాణాకు చెందిన మంత్రి అయినప్పటికి ఎందుకు పడకల సంఖ్య పెంచడం లేదు? ప్రజల దృష్టి దీనిపైన పడ్డంలేదు. మంత్రిగారు దానిని తట్టుకోవాలని మనవిచేస్తున్నాను. హైదరాబాదు నగరము ఉమ్మడి ప్రదేశము. అందరికి సంబంధించిన ప్రదేశం. ఇక్కడ జగడా చేసుకొనేది లేదు. తెలంగాణలో డెవలప్ చేసినది ఎక్కడా లేదు. మెడికల్ అడ్మినిస్ట్రేషన్ బాగా పెరిగింది. ఒక్కమనిషి చేసే శాఖ కాదు. మీరు ప్రొద్దున నుంచి సాయంత్రం వరకు చూస్తున్నారు. అన్ని డిపార్టుమెంట్సులోను ఉద్యోగుల గొడవ తప్ప ప్రజల గొడవను ఒక్కరూ వినడంలేదు. ఒక ఉద్యోగి ఇంకొక ఉద్యోగితో కొట్లాట పెట్టుకొని ఎక్స్‌ప్లోట్ చేసుకొనడం తప్ప పని ఏమీ జరగడం లేదు. మెడికల్ కాలేజెస్‌కి ప్రత్యేక

డైరెక్టరేట్‌ని పెట్టి, వాటికి సంబంధించిన హాస్పిటల్స్‌ని ఆ డైరెక్టరేటుకు మారిస్తే అడ్మినిస్ట్రేషన్ బాగుంటుంది, ఆరోగం వచ్చే విద్యార్థులకయినా తగలకుండా వుంటుంది. తాలూకాహాస్పిటల్స్‌ని టీచింగ్ హాస్పిటల్స్‌కి అటాచ్ చేయవలసిన సమయం వస్తున్నది. తాలూకా హాస్పిటల్స్ డాక్టర్లు ఎక్కువగా లేరు. స్పెషలిస్టుల్ను తాలూకాలలో వుండరు. మొబైల్ యూనిట్ ద్వారా అటాచ్ చేసే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. డాక్టర్స్ కోర్సు చదువుకొన్నవారు చాలమంది విదేశాలకు వెళ్ళిపోతున్నారు. ఇక్కడ వున్నవారైనా అడ్మినిస్ట్రేషన్‌తో సహకరిస్తున్నారా అంటే లేదని చెప్పాలి. ప్రొద్దున నుంచి సాయంత్రం వరకు డబ్బును ఎట్లా సంపాదించడమా అనే ఆలోచనే తప్ప రోగి ఎందుకు వచ్చాడు, ఏ రోగంతో బాధపడుతున్నాడు? అనేదాన్ని గురించి ఆలోచించే పరిస్థితే లేదు. రూపాయలు యిస్తేనే చూస్తాను అనేరకంగా వుంటున్నది. పి. వి. నరసింహారావు హెల్తు మినిస్టరుగా వుండగా ప్రైవేటు ప్రాక్టీసుపైన బ్యాన్ పెట్టారు. దానికి సంబంధించిన కేసుల విషయం మంత్రి రాజమల్లుగారికి బాగా తెలుసు. బ్రహ్మానందరెడ్డిగారిపైన వత్తిడి రావడంతో బాన్ తీసివేయడం జరిగింది. వరంగల్లుకు సంబంధించి ఒక రిప్రజెంటేషను ముఖ్యమంత్రిగారికి యిచ్చాను. రాజమల్లుగారి దగ్గరకు వెడితే వెంటనే చర్య తీసుకోవటామన్నారు. ఒక డాక్టరును ఎ. సి. బి. పట్టుకొన్నది. లంచం తీసుకొంటూ వుండగా పట్టుకొన్నారు. తీసుకుపోయారు. డాక్టర్లలో కూడ ట్రేడ్ యూనియన్ మనస్తత్వం మంచిపని కోసం వుంటే మంచిదే. మేము కూడ ఎంకరేజి చేస్తాము. కాని డాక్టరు లంచం తీసుకొంటూ వుండగా పట్టుకొన్నారు. వారిని సేవ్ చేయడానికి స్టూడెంట్సు అందరూ డబ్బు యివ్వకపోతే స్టూడెంట్సుని ఫెయిల్ చేస్తామన్నారు మిగతా డాక్టర్సు. శాసన సభ్యులు ఏమి చేస్తారు? మంత్రిగారు ఏమి చేస్తారు? ఈరకమైన క్యారెక్టరు డెవలప్ అయినందుకు చాల బాధగావుంది. మంత్రిగారు ఏ చర్య తీసుకొనలేదు. కాని కర్నూలులో డాక్టరు హాస్పిటల్‌కి ఆలస్యంగా వచ్చినందుకు సస్పెండుచేశారు. స్టూడెంట్సు వచ్చి అప్లికేషను పెడితే ఎందుకు చర్య తీసుకొనలేదు? అక్కడ ఒక పద్ధతి, ఇక్కడ ఒక పద్ధతా అని అడుగుతున్నాను. ఈ పద్ధతి వల్ల అడ్మినిస్ట్రేషన్ దెబ్బ తింటుంది. ప్రభుత్వం మీద విశ్వాసం వుండదు. 40 కోట్ల రూపాయల బడ్జెటును అడిగారు. కాని ఒక్క పైసయినా గ్రామాలకు పోవడంలేదు. నూటికి 80 వంతుల మంది జనాభా గ్రామాలలో వున్నది. నూటికి 20 మంచే సిటీలలో వున్నారు. గ్రామాలకు చేస్తున్న సేవ ఏమిటి అని అడుగుతున్నాను. ప్రైమరీ హెల్తు సెంటర్లకు ఒక కోటి రూపాయలు, మిగతా 89 కోట్లు పట్టణాలలోని హాస్పిటల్స్ డెవలప్ మెంటుకి యిచ్చారు. దానిని ఎట్లా సమర్థిస్తారని అడుగుతున్నాను. గ్రామాలకు పోయి ఓటు అడిగే హక్కు కాంగ్రెసు పార్టీకి వుండదు. ప్రైమరీ హెల్తు సెంటరులో డాక్టరు వుంటాడు. వానికి వెహికిల్ వుండదు. వెహికిలు వుంటే మందులు వుండవు. మందులు వుంటే బిల్డింగు వుండదు. వీలే జర్సుని పూర్తిగా నెగ్లక్టు చేస్తూ ఈ బడ్జెటును పాస్ చేయడంలో అర్థం లేదని మనవిచేస్తున్నాను. లెప్రసీ వంటి అంటువ్యాధుల విషయంలో ఏమిచేశారు? లెప్రసీ పేషెంటు భోజనానికి ఒక రూపాయి పెట్టారు. వేరే పేషెంట్లకు రెండున్నర రూపాయలు పెట్టారు. ఇది వారిచ్చిన రిపోర్టులోనే వ్రాసి వుంది.

ఫామిలీ ప్లానింగుకి సంబంధించి కేంద్రప్రభుత్వం నుంచి చాల తక్కువ డబ్బు వస్తున్నది. వార్ పుటింగ్ పైన పనిచేస్తామని చెప్పారు. కాని దానిని కమ్మి చేశారు. దాన్నిగురించి ఏమిచేస్తున్నది మంత్రిగారు చెప్పాలి. గత సంవత్సరం నిరోధులు 6 కోట్లు సప్లయిచేసినట్లు వుంది. ఈ సం.రం 7 కోట్లకు పెంచుతున్నట్లు వ్రాశారు. అది సరిపోదు. ఇంకా ఎక్కువ చేయాలి. టి. బి. కేసులు దినదినం పెరుగుతున్నవి. హాస్పిటల్సులో బెడ్స్ లేక క్రింద పడుకొనడం, అడ్మిషన్సు కొరకే లంచాలు యివ్వడం జరుగుతున్నది. అంటువ్యాధులకు హాస్పిటల్సు ఎక్కువగా పట్టణాలలోనే కాన్సెంట్రేట్ చేస్తున్నారు. ప్రతి తాలూకాలోను వాటికి సంబంధించిన సెంటర్లను పెట్టాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

4-50 p.m. (శ్రీ) కె. నరసయ్య :— అధ్యక్షా, ఆరోగ్య శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మన ఆరోగ్య శాఖ మంత్రిగారు ఆంధ్ర ప్రజల అభిమానపాత్రులే గాక వేద ప్రజల పెన్నిధి. తమకు తెలుసు. 72 లో పర్వడినటువంటి కల్లోలములో ఈయన ముక్కోటి ఆంధ్రుల సమైక్యత వుండాలని ధైర్యంగా చెప్పిన ధీశాలి, నాకు ఆరోగ్య శాఖ మంత్రిగా కావడం ముదావహం. పోతే మనం ఒకసారి స్వాతంత్ర్యమునకు పూర్వం మన రాష్ట్రంలో వున్న పరిస్థితిని తరువాత వున్న పరిస్థితిని పరిశీలించినప్పుడు ఎంతో పురోభివృద్ధిని సాధించామని చెప్పవలసి వుంటుంది. స్వాతంత్ర్యానికి ముందు ఈ దేశం పెద్ద పెద్ద తిమింగలాల చేతులలో వుంది, కాని బాపూజీ దయవల్ల దేశానికి స్వాతంత్ర్యం రావడమే గాదు, తిమింగలాలను క్లోజ్ చేయడం జరిగింది. అంతేగాదు దేశాభివృద్ధికి కార్యక్రమాలను వేసుకోవడం జరిగింది. నాలుగు ప్రణాళికలలో ఎంతో అభివృద్ధిని సాధించుకున్నాము. ఇందిరా గాంధిగారు వచ్చిన తరువాత చిన్న చిన్న తిమింగలాలను క్లోజ్ చేసి సమ సమాజ దృక్పథంతో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను ప్రవేశపెట్టుకున్నాం. ఇదివరలో ఎక్కువ ప్రాముఖ్యం ఆరోగ్యానికి సంబంధించి పట్టణాలకు యివ్వబడింది. వీరు మంత్రివర్యులుగా వచ్చిన తరువాత గ్రామ ప్రజలకు వైద్య సదుపాయాలు కలుగజేయడానికి పూనుకోవడం చాలా ముదావహం. ఈ సంవత్సరకాలంలో వారు తీసుకున్న కార్యక్రమాలు, మినిమం సీడ్స్ ప్రోగ్రాం క్రింద 6 ప్రైమరీ హెల్తు సెంటర్సు, 5 తాలూకా హాస్పిటల్సు, 42 న్యూ సబ్ సెంటర్సు, 9 లెప్రసీ సెంటర్సు, ఒక విజిలెన్సు సెల్ పెట్టడమే గాకుండా సివిల్ సర్జన్సు 24, సివిల్ అసిస్టెంటు సర్జన్సు 145, డెంటల్ అసిస్టెంటు సర్జన్సు 18, నర్సింగు సూపరెంటెండెంట్సు గ్రేడు I 4, గ్రేడు II 12, హెడ్ నర్సెస్ 60, పబ్లిక్ హెల్తు నర్సెస్ 4, స్టాఫ్ నర్సెస్ 189, హెల్తు యినస్పెక్టర్సు 1330, నాన్ మెడికల్ అసిస్టెంట్సు 959 మందిని ఎపాయింటు చేయడం చాలా సంతోషమైన విషయం. 440 సివిల్ అసిస్టెంటు సర్జన్సును రెగ్యులరైజ్ చేశారు. 70 మంది సివిల్ సర్జన్సు ప్రొబేషను డిక్లెరు చేశారు. ఇది చాలా సంతోషమైన విషయం. ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు చరిత్ర పురుషులు అయిన ముఖ్యమంత్రి వెంగళరావుగారు సమర్థవంతమైన మంత్రులను, రాజమల్లు, నర్సారెడ్డిగారిలాంటి

వారిని వేద ప్రజల అభివృద్ధే తన ఆశయంగా పెట్టుకున్నవారిని, నియమించడం సంతోషించవలసిన విషయం. రాజమల్లుగారు ఎంతో సమర్థులు.

(శ్రీ) కె. రంగదాసు :—వారు మంత్రి అయి చాలా రోజులు అయింది. ఇప్పుడు స్తోత్రం దేనికి ? వారు ముసలి మంత్రి అయిపోయారు. ఏదైనా మెడికల్ అండ్ హెల్తు గురించి మాట్లాడితే బాగుంటుంది.

(శ్రీ) కె. నరసయ్య (పాలకొండ-ఎస్. సి.) : సమర్థులయినవారిని వారు అడ్మినిస్ట్రేషన్‌లో పెట్టుకున్నారు. స్వామిగారు డి. యం. ఎస్. వెనుకబడిన జాతికి చెందినవారు. వారు మరి మంత్రివర్యులు గ్రామాలలో వున్న జీవన పరిస్థితులను గుర్తించి తగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం అభినందించవలసిన విషయం. చాలామంది పెద్దలు డి. యం. ఎస్. గురించి విమర్శ చేయడం జరిగింది. అక్కడే నేను రిఫరు అవుతున్నాను. మనము చూడవలసింది వారు గ్రామాలకు కావలసిన వసతులు చేశారా లేదా అనేది, ట్రాన్స్‌ఫర్సు విషయం గాదు. ఎవరినయినా ట్రాన్సఫరు చేసినపుడు మంత్రి వర్యులకు తెలపే చేసివుంటారు. ఇన్‌ఫ్లూయెన్స్ చేసేవారు వుంటారు. అది లేనివారి సంగతి ఏమిటి ? వారు మంత్రిగారి అభిమానం చూరగొని చేసి వుంటారు గాని యింకొక విధంగా కాదు. మీద ప్రజానీకానికి వైద్య సౌకర్యాలు బెడ్స్ ఎలాట్‌మెంటు, మెడిసిన్ సప్లయి చేయడం యివి బాగా వున్నాయా లేదా అనేది చూడాలి. మన ప్రజానీకానికి అవసరమైనదానిలో తప్పుడు మార్గంలో పోయినప్పుడు తగ్గించవలసిందే. కాని అడ్మినిస్ట్రేషనులో కొన్ని చేయవలసినవి కొన్ని చేయరానివి వుంటవి. నా అనుభవంలో చెబుతున్నాను. కొంత యిన్‌ఫ్లూయెన్సు డాక్టరు కొన్ని సంవత్సరాలు ఆఫీసుల్లో వుండి అడ్మినిస్ట్రేషనును నాశనం చేస్తున్నారు. కొంతమంది అలా పాతుకుపోయి వుండడంవల్ల అవకతవకలు జరిగాయని నా అభిప్రాయం. మొన్న మంత్రిగారు యిన్‌స్పెక్టు చేసేప్పుడు అక్షరధ్ధ జరిగినప్పుడు సస్పెండు చేయడం జరిగింది. అది తప్పా ? మూడు సంవత్సరాలు అయినా డాక్టర్సు కొంతమంది ఒకచోటనుండి కదలక వుండి యిన్‌ఫ్లూయెన్స్ చేస్తూ వుంటే అది మంచిది కాదని చేస్తున్నప్పుడు అభినందించవలసింది పోయి విమర్శించడం విచారకరం. ఎక్విఫ్ మోటు తుప్పు పట్టింది అని విమర్శ చేశారు. రాజమల్లుగారు వచ్చి ఒక సంవత్సరం అయింది. అంతకు ముందు మూడు సంవత్సరాల అడ్మినిస్ట్రేషన్ ఏమి అయింది? ఆ మంత్రి ఏమి చేశారు? లోపాలు సరిదిద్దేవారిని విమర్శించడమా ? వారికి అడ్మినిస్ట్రేషన్ బాగా తెలుసు. ప్రజానీకం గురించి తెలుసు. అటువంటివారిని మనం బలపరిచి వారికి తగు సహాయ సహకారాలు ఇవ్వవలసిందిగా సభ్యులను వినయపూర్వకంగా ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) ఎ. భాస్కర రావు :— అధ్యక్షా, మెడికల్ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతాను. రాష్ట్రములో ఆరోగ్యాన్ని పుష్టివంతంగా అభివృద్ధి చేయాలంటే యీ పద్దుకు కేటాయించిన డబ్బు చాలా తక్కువ అని నా

అభిప్రాయం. ఇంకా అనేక చోట్ల హాస్పిటల్స్ పెట్టవలసిన అవసరం వుంది. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు జరపాలంటే ఏ మాత్రం అయినా పెంచాలి తప్ప తగ్గించడానికి లేదు. ఈ డిమాండులో సూచించిన కొన్ని కార్యక్రమాలు చాలా సంతోషదాయకంగా వున్నవి. ఐటం నెం 8, భాగ్యలక్ష్మి లాటరీ ద్వారా వచ్చే మొత్తములో బహుమతుల మీద పోను మిగతా మొత్తాన్ని ఆయా జిల్లాలలో ఖర్చు పెట్టాలనే నిర్ణయం చాలా సమంజసమైనది. ఐటం నెం. 10 లో వంద రూపాయల ఆదాయం పైబడిన ఆంధ్ర ప్రాంతము వారికి చార్జీ వసూలు చేయడం అదే కేటగరీలో వున్న తెలంగాణా పేషంట్సు నుండి చేయకపోవడం అనే వ్యత్యాసం వున్నది. ఇలాంటి డిస్క్రిమినేషన్ వుండడం మంచిది గాదు. వంద రూపాయలతో జీవితం గడపడం కష్టం, అందుకని వంద నుండి 250 రూపాయలకు పెంచి యీ ప్రాంతం ఆ ప్రాంతం అనే భేదం లేకుండా 250 రూపాయల లోపు ఆదాయం కలిగినవారికి వుచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరుతున్నాను.

5-00 p. m. అధ్యక్షా, ఇటీవల అసిస్టెంటు సర్జన్సుకు సివిల్ అసిస్టెంటు సర్జన్సుకుమధ్య ఒక కాడరును సృష్టించారు. క్వాలిటీ పెంచడానికి ఉత్సాహం కలిగించడానికి ఇది చాలా అవసరం. వందమందివరకూ యీ సంవత్సరం ప్రొమోషన్సు ఇస్తున్నారు. ఇది చాలాతక్కువ ఎందుకంటే అసిస్టెంటు సివిలు సర్జన్సు మూడు వేలు ఉంటే వీరు 400 మంది ఉన్నారు. 15 శాతం కూడా లేరు. కాబట్టి ఈ శాతం పెంచడం అవసరం. మెడికల్ వారు 600 మంది అయితే 600 కు 100 మధ్య 800 పెంచాలి. అలాగయితె సంతృప్తిగా ఉంటుంది. ఇటువంటి మానవతా దృక్పథంతో చూసినప్పుడు డబ్బు లెక్క చూడరాదు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ మాట్లాడుతూ రెండులక్షలలోపు అయితె ఆలోచిస్తామన్నారు ఈ ఉపయం. ఈ విషయంలోమాత్రం అలాగ ఉంటె మాత్రం అదిసమంజసంకాదు. రెండు లక్షలు కాని అయిదు లక్షలుకాని ఖర్చు అయినాసరే ఎంకరేజిమెంటు ఇవ్వాలి క్వాలిటి పెంచాలి నిరుద్యోగం పోగొట్టాలి అన్నప్పుడు డబ్బుఖర్చుఅయినాసరె ఈకాడర్ కు ఎమినిటిన్ కలిగజేయాలి, ఫార్మసిస్టు కోర్సులు పాసయినవారు ఉన్నారు పాలిటెక్నిక్ పాసయినవారు డిప్లమా హోల్డర్సు ఉన్నారు. వారు ఫార్మసిస్టు కోర్సు పాసయి రెండు సంవత్సరాలు అయినప్పటికి వారికి ఎంప్లాయిమెంటు ఆపర్చ్యునిటీస్ లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల స్టోర్సులలోకూడా ఇతరులువున్నారు కాని ఈ కోర్సు పాసయినవారికి ప్రొవిజన్సు లేవు. ఈ స్టోర్సులలో ఇతరులను వేస్తున్నారు అనేది ఉంది. అలాగయితె వారిని తగ్గించి వారిని మరొక విధంగా ఉపయోగించుకొని ఈ ఫార్మాసిస్టుకోర్సు పాసయినవారికి ఎంప్లాయిమెంటు సదుపాయాలు కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నారు. ఒక సందర్భంలో మంత్రిగారికి మెమోరాండం కూడా ఇచ్చాము. వారుఎగ్జామిన్ చేసే ఉంటారని తలుస్తాను. తరువాత మన రాష్ట్రంలో ఐ. డి. పి. ఎల్. ఇన్స్టిట్యూషను ఉంది. అందులోకూడా ఇలాంటి ఫార్మసిస్టు కోర్సు పాసయినవారికి ఉద్యోగవకాశాలు కల్పించాలి. తరువాత అధ్యక్షా, ఇప్పుడున్న ఆపరేషను థియేటర్సు చెడిపోతున్నాయనేవార్తలు వస్తున్నాయి. అవివెంటనే రిపైరు చేయడానికి ఇంజనీరింగు స్టాఫ్ లేరు అని తెలుస్తుంది. అలాంటి సందర్భాలల్లో ప్రయారటి ప్రకారంగా ఒక పట్టణం నుంచి మరొక పట్టణముకు వెళ్ళడానికి ఆలశ్యం చేస్తున్నారు అనేది

ఉంది. పనికూడా సరిగా చేయడంలేదు. స్టాఫ్‌ను పెంచి పెద్ద పెద్ద పట్టణాలలో హైదరాబాదులాంటి సిటీస్‌లో వైజాగులో రిటియస్‌కు ఇద్దరు ముగ్గురు ఇంజనీర్సును ఏర్పాటుచేసి చెడిపోయిన 60 గంటలలో రిపేరు చేసేయట్లుగా ఉండాలి. తరువాత ఆ థియేటర్సులో రెడియాలజిస్టులు చాలా తక్కువగా ఉన్నారు. ఒక్కొక్క థియేటరుకు ఒక్కొక్క రేడియాలజిస్టు ఉండాలి. ఈ సంఖ్య తక్కువ అయితే మన రాష్ట్రం మొత్తంపయిన ఎక్స్‌రే ప్లాంటుకు రేడియాలజిస్టులను ఏర్పాటు చేయాలి. అలాగ అయితె ఫంక్షనింగు పాపర్‌గా ఉంటుంది. రాష్ట్రంలో నూతన ఆసుపత్రులు అనేక చోట్ల ఏర్పాటుచేయాలి. నేను నా నియోజకవర్గం గురించి చెప్పాలి. ఈ మాట ప్రతిసంవత్సరం చెబుతున్నాను. మెడికల్ డైరెక్టరుగారు కూడా 1971లో ఇక్కడ అవసరం ఉంది అడిషనల్ ఫండ్సు ఇవ్వాలని లెటరు వ్రాశారు. కాని అడిషనల్ ఫండ్సులేవు అలాగే పరిస్థితి ఉంది. కంకిపాడు కేంద్రంలో అది సమితి హెడ్ క్వార్టర్సు. దానికి 15 గ్రామాలున్నాయి 80 వేల జనాభావుంది. అది మేజరు పంచాయతి. అలాంటిచోట ఆసుపత్రి లేదు. ప్రతిరోజు పదివేలమంది ట్లోటింగు పాపులేషను ఉంటుంది, కాబట్టి కంకిపాడులో ఒక ఆసుపత్రి 30 పడకలతో ఏర్పాటు చేయడానికి మంత్రిగారు ఈ సంవత్సర మయినా చర్యలు తీసుకుంటారని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం చెబుతున్నారు పరవాలేదు మరొక సంవత్సరం చూడవచ్చుఅని మంత్రిగారు అనుకోవద్దని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను తప్పకుండా ఈ సంవత్సరం కంకిపాడులో ఆసుపత్రిపెట్టి పేదలకు సహాయం చేయాలని కోరుతున్నాను. తరువాత అడ్మిషను ఫీ ఉంటుంది. అది మీగర్ అయినప్పటికి కొంచెం కంట్రిబ్యూషను పద్ధతిఉండాలి. ఒక రోగి జనరల్ వార్డులో ఉండగా ఒక రూపాయికాని అయిదు రూపాయలు కాని పది రూపాయలుగాని వారి టపిక కొద్ది కంట్రిబ్యూషను పద్ధతి ఉంచే సంతోషం కొద్ది ఇస్తారు దానికి వీలుచరు పద్ధతి ఉండాలి. వారు శక్తికొద్ది ఇచ్చిన మొత్తము మందులు పయిన వార్డులు వృద్ధిచేయడానికి బిల్డింగుకు ఉపయోగించుకోవచ్చు. ఇదినేరంకాదు. దిక్కులేని వారినుంచి వసూలుచేయ నవసరం లేదు. సంతోషంగా డోనేషను ఇచ్చేవారినుంచి రూపాయకి తక్కువ గాకుండా ఎంతయినా డోనేషను తీసుకోవడం లీగలైజు చేసి ఓచరు ప్రకారంగా వసూలు చేస్తే డబ్బు వచ్చే అవకాశం ఉంది. ఇది ఆలోచించాలని కోరుతున్నాను. ఈ విధమయిన ఆర్థిక సదుపాయాలు పెంచాలి. రాష్ట్రంలో ఆరోగ్య సౌకర్యం అభివృద్ధి చేయడానికి అవకాశాలు లేవనేది ఉంది. ప్రభుత్వ చర్యలతో పాటు ఇవి కూడా ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత మొన్న మంత్రిగారు సమాధానంగా డాక్టరు పౌరపాటు చేస్తే ఇటివల కాకినాడలో డీప్ ఎక్స్‌రే పనిచేయడం లేదనేది.....

శ్రీ కె. రాజమల్లు :—అలాగ అనలేదు. మెషిన్‌రీయన్ను గురించి అన్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు :—డీప్ ఎక్స్‌రే ప్రయివేటు రంగంలో ఉంచే డాక్టరు పౌరపాటు చేయవచ్చు. కాని అలాంటిది ఏమీ లేదు. అయినప్పటికి యీ నింద వారిపయిన ఉంది కాబట్టి మంత్రిగారు వేపరు స్టేటుమెంటు చేస్తే బాగుంటుంది. మనపయిన దురభిప్రాయం ఉందని చెబుతున్నాను. ఈ శాఖ

బాగా వనిచేయాలంటే ఎక్కువ డబ్బు మంత్రిగారు వారి పరపతిని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వంనుంచి డబ్బు తెచ్చి ఎక్కువ డబ్బు యీ శాఖకు ఇవ్వాలి. ఆంధ్ర దేశంలో విజయవాడకు ఉన్న ప్రాముఖ్యం అందరకు తెలుసు. ఇటీవల అక్కడ ప్రమాదాలు జరిగితే గుంటూరు తరలి వస్తే ఆలస్యం జరిగితే ప్రాణాలు పోతున్నాయి. ఇది అభివృద్ధి చెందినపట్టణం. 20 లక్షల జనాభా ఉంది. అన్ని హంగులు ఉన్న స్టేట్ లెవెలు హాస్పటలు విజయవాడలో ఏర్పాటు చేయాలని గవర్నరుగారి డిమాండుపయిన మాట్లాడుతూ చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఆరోగ్య శాఖామాత్యులు హామీకూడా ఇచ్చారు. కాని యీ డిమాండులో ఆ విషయం ప్రస్తావించబడలేదు. ఈ సంవత్సరం అక్కడ స్టేటు లెవెలులో ఆసుపత్రి ప్రారంభించాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

కుమారి ఎమ్. కమలమ్మ :—అధ్యక్షా. వైద్యశాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండుకు బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ డిమాండుకు కేటాయించిన డబ్బు సరిపోదని, అంతకంటె ఎక్కువ కేటాయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. గ్రామాలలో ఉన్నటువంటి ప్రజల ఆరోగ్యం కాపాడడానికి ప్రయిమరీ హెల్తు సెంటర్సు చాలా ఉపయోగంగా ఉంటున్నాయి. ఈ ప్రయిమరీ హెల్తు సెంటరు ప్రతి బ్లాకులోను ఒకటి ఉండేట్లు చూడాలి. 10 వేల జనాభాకు ఒక ప్రయిమరీ హెల్తు సెంటరు అన్నారు. కాబట్టి ఆ డాక్టర్లు ఆ గ్రామాలలో తిరగడానికి కష్టం అవుతుంది కాబట్టి వాటికి అనుబంధంగా సబ్ సెంటర్సు ఉంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ప్రయిమరీ హెల్తు సెంటర్సు తక్కువగా ఉన్నాయి. అవి యింకా ఎక్కువ చేయాలని మనవి చేస్తున్నాను. హాస్పిటలులో పరిస్థితి ఎట్లాగ ఉంటున్నదో మనవి చేస్తాను. మా ఫాదరును గాంధీ హాస్పిటలులో జనరల్ వార్డులో ఉంచాము. నేను అక్కడికి వెళ్ళినప్పుడు ఒక నర్సును ఈ డాక్టరుగారు ఎవరని అడిగితే ఏమీ చెప్పకుండా పోయిన పరిస్థితి ఉంది. ఎమ్. ఎల్. ఏల పట్ల అలాగ ప్రవర్తిస్తే ఇక సామాన్య ప్రజలు వెళితే ఏ రకంగా ప్రవర్తిస్తారో తమరే ఆలోచించాలి. 1974లో నేను మెటర్నిటి హోమ్‌కు వెళ్ళాను. అక్కడ ఒక సిస్టరును ఒక ఇంజక్షనును అడిగితే లేదనిచెప్పి ఆమె వెళ్ళిపోవడం జరిగింది. నిజంగా అక్కడ ఆ ఇన్‌జక్షన్స్ ఉన్నాయి. రాత్రి 8 గంటలకు పెద్ద డాక్టరు వచ్చి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడు ఒక సివిల్ సర్జనువచ్చి చూసారు. అందరూ ఒకేవిధంగా ఉంటారని నేను చెప్పడం లేదు. కొంతమంది చాలా గర్వంగా మాట్లాడుతారు. ఈ సంవత్సరం కొంచెము కుదుట పడినట్లు కనిపిస్తున్నది. వారు సంఘాలు పెట్టుకొని పనిచేయడం అసలు లేదు. డాక్టరును చూడడంతోనే ఇతను మా దేవుడు అని వేమెంట్సు అనుకునే విధంగా వారు ప్రవర్తించాలి. కాని ఆపరిస్థితి లేదు. గ్రామాలలోని ప్రయిమరీ హెల్తు సెంటర్సులో ఒక లేడీ డాక్టరుఉండాలి. లేడీ డాక్టర్సు అసలు లేరు. మన రాష్ట్రంలో 1800 మంది డాక్టరు కోర్సు చదువుకొని ఖాళీగా ఉన్నారు. ఒక్కొక్కరు లక్ష రూపాయలు ఖర్చు పెట్టి చదువుకున్నారు. ప్రభుత్వం వారిని పూర్తిగా ఉపయోగించుకోవాలి. ఈ విషయం

ప్రభుత్వం తీవ్రంగా అలోచించాలని మనవి చేస్తున్నాను. మా నర్సాపేట్‌లో ప్రైమరీ హెల్త్ సెంటరు ఉంది. దానిని 30 బెడ్స్ సెంటరుగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ లేడీ డాక్టరు లేదు. అక్కడ మెడిసిన్సు, ఎక్విప్‌మెంటు లేదు. నేషనల్ హైవేస్ మీద చాలా యాక్సిడెంట్సు జరుగుతూ ఉంటాయి. కాబట్టి అక్కడున్నటువంటి హాస్పిటల్సును అభివృద్ధి చేయాలని మనవిచేస్తున్నాను. మనం ఫ్యామిలీ ప్లానింగు కు చాలా డబ్బు ఖర్చు పెడుతున్నాము. ఎవరో అజ్ఞాధికారులు ఫ్యామిలీ ప్లానింగు చేయించుకొంటున్నారు. చిన్నవారు ఎవరూ చేయించుకొనడం లేదు. అందుచేత డాక్టర్సు చిన్నవారందరి దగ్గరకు వెళ్లి ఫ్యామిలీ ప్లానింగు గురించి వివరించి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మన భారత దేశంలో అందరికీ ఒకే రకమైన పద్ధతులు లేవు. ఒక క్రైస్తవుని ఫ్యామిలీ ప్లానింగు చేయించుకోమంటే మాకు క్రైస్తవు పుడతాడు—మేము ఎందుకు ఫ్యామిలీ ప్లానింగు చేసుకోవాలని అంటాడు. అలాగే ఒక ముస్లిం దగ్గరకు వెళితే మాకు ప్రవక్త పుడతాడు మేము ఎందుకు చేయించుకోవాలని అంటాడు. అటువంటప్పుడు అసలు ఆ డబ్బు ఎంతవరకు సద్వినియోగం జరుగుతున్నదని ఆలోచన చేయాలి. ఒకరికి ఒక రూలు. మరొకరికి మరొక రూలు ఉంటే బాగుండదు. ఉస్మానియా హాస్పిటలు దగ్గరకు వెళితే ఎంతోమంది కుష్టు వ్యాధి వారు కనిపిస్తారు. కుష్టు వ్యాధి ఉన్నవారికి కుష్టు వ్యాధి ఉన్న పిల్లలు పుడతారు. వారు రోడ్లమీద ఉంటారు. వారికి సరైన ట్రీట్‌మెంటు ఇచ్చి ఆ వ్యాధి రాకుండా చూడాలని మనవిచేస్తున్నాను. మా ఏరియాలో కుష్టు వ్యాధి ఉన్నవారు చాలామంది ఉన్నారు. అక్కడ కుష్టు వ్యాధి నిర్మూలనకు సెంటర్సు పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నారు. మా ఏరియాలో పాములపాడు అనే గ్రామంలో ఫ్యామిలీ ప్లానింగు హాస్పిటలు బిల్డింగు ఉంది. అది రూఫ్ లేకుండా ఉంది. దానిని గురించి నేను పదే పదే మంత్రిగారికి మనవిచేస్తాను. కాని ఇంత వరకు అది కాలేదు. ఇప్పుడైనా దానిని చేయించాలని కోరుతున్నాను. డాక్టరు గ్రామాలకు పోకుండా పట్టణాలలోనే ఉండాలని అంటారు. దానికి మన ప్రోత్సాహం కూడా ఉందేమో. వారిని గ్రామాలకు ట్రాన్స్ ఫర్ చేసినప్పుడు మనం ట్రాన్స్‌ఫర్ చేయకూడదని చెప్పడం మంచిది కాదేమోనని నేను భావిస్తున్నాను. కాబట్టి డాక్టర్సు గ్రామాలకు పోయి సేవ చేయాలి. మనం ప్రతిసారి వారిని గురించి మాట్లాడాలి. వారికి ఉద్యోగాలు ఇప్పించాలి. కాని వారు ఎంతవరకు పని చేస్తున్నారో మనం చూడవలసిన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను. యునాని, ఆయుర్వేదం ఉన్నాయి. వారికి కూడా ప్రోత్సాహం కల్పించాలి. తాలూకా హెడ్ క్వార్టర్సులో వీటిని కూడా డెవలప్ చేయాలని మనవిచేస్తున్నాను. వాటిని వృద్ధిలోనికి తెవడానికి ప్రయత్నం చేయాలి. ఇప్పుడు జనాభా చాలా పెరిగింది. కాబట్టి సరైనటువంటి పద్ధతులలో అన్నిచోట్ల ఎక్కువ ప్రైమరీ హెల్త్ సెంటర్సు ఓపెన్ చేసి డాక్టర్సును అక్కడికి పంపాలని మనవిచేస్తున్నాను. కల్తీలను నివారించడానికి మంత్రిగారు చాలా శ్రద్ధ తీసుకున్నారు. వారికి ధన్యవాదాలు. ఈ మధ్యలో కొంత కుంటుపడినట్లు కనిపిస్తున్నది. ఆ వ్యాపారస్థులు కోర్టులకు వెళుతున్నారు. కల్తీ చేసినటువంటి వ్యాపారస్తులను కఠినంగా శిక్షించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Sreeramulu :—There is a fascinating sentence in the Budget of the Hon'ble Minister: "It is intended to deliver an integrated package of health, nutrition and Family Planning Services to reach the remotest rural areas." I am asking the Hon'ble Minister for how many more years this will find place in his Speech. When we look at the Budget we see that there has been an increase of only 35% in 1973-74, whereas in Police Department the increase is 37%. This shows the prominence that is given to Police thus neglecting the vital (Health) Service. This reflects the true character of our Government and the State. When that is so I am asking the Minister for how many more years it will be only so.

5-20 p.m. I now come to the present administration. The administration of a highly important and very essential service is, unfortunately, in the hands of wrong persons and if at all one wants to cite an example of a badly mis-management institution and Government Department, it will be the Medical Department. This department needs devotion to duty and dedication. Persons who come to this profession should have some sort of service spirit. They must alone fine place in this Department. Unfortunately, the main functions of both the Director of Medical Services and our Hon'ble Minister are transfers and appointments. This is the most miserable feature as far as I see and even in regard to transfers there seems to be a sadistic pleasure in this department. There seems to be a technique separating wife and husband. Very rarely women accepts service in our state. Just now some of the educated women are coming up and accepting Government service and if both wife and husband are working in the same Department, this Head of the Department takes a particular interest to see that the wife or husband is transferred to places which are at a distance of not less than 300 miles. This seems to be the yardstick in regard to transfers that are being ordered by the Directorate. I am asking the Minister what justification have you got to expect devoted service from persons who are put to mental agony 'separation'. Is it your object to see that wife and husband do not live together. I can quote hundreds of examples; but I do not want to quote the names of the individuals. there is another peculiar feature 'misplacement of persons'. A right person must be chosen for a right job. Perons who are specialised in certain fields, their talents are not being utilised. I shall quote only in a summary form. An E.N.T. Ms will be posted for Family Planning. An M.D. (Genl.) will be posted in E.N.T, An Orthopadic M. S. will be posted to chest Clinic. M. S. (plastic surgery) will be posted as a General physician. These are the four categories of misplacements that are taking place in the Department over the past two or three years. If the Minister is interested, I will give names. I am asking the Minister how are you making use the talents, experience and the specialised talents that these doctors have secured ? What is the work that you expect that an Orthopeadic M.S.

in a chest clinic ? You want to break the chest bones ? What exactly the intention of posting an Arthopaedic MS in a chest clinic? It is beyond my comprehension. This is another special feature in regard to transfers. Another feature is that almost all the doctors are thoroughly dissatisfied. There is a deep discontent among the doctors. The Minister may ask the reason for the discontent. The discontent is largely due to the treatment that has been given to the doctors. A doctor is a person who almost heals the human sufferrings. But that man is treated as a masonary employee being transferred from one place to another place. His services are not regularised ; his increments are not sanctioned and his probation is not declared. This is the confusion that has been created in the administration. 95% of the doctors are thoughly dissatisfied with your administration. They are in disperate mood and what is good of providing health services, medical services etc. This is a very pertinent point which the Minister will have to bear in mind. The Minister agreed to appoint a Committee I feel the Committee will not do the job. An impartial Tribunal headed by a technically qualified person with an Administrative Office and a Non-official be appointed to go into the confusion that is there in the Department. Allow every doctor, every employee, every A.N.M. Compounder to file a grievance petition and let the Committee complete its work in 6 months so that you can locate where the lacuna lies and the defects can be remedied. This is the minimum that the Minister will have to immediately do. Otherwise, the conditions may deteriorate. A day will come that entire department and the staff may revolt against the Head of the Department and the Minister himself. Even the Minister promised that the present incumbent of the post of Director of Medical Services should be replaced. I demand that should be done immediately. A junior cannot be continued when a senior who has been exonorated of the charges. This is the promise made by the Minister. One month's time is not necessary for that. Restore confidence in the medical profession and restore a sort of self-respect in those who are working in this profession. Don't treat them as the employees but treat them as social workers. If that approach is there, I am sure, there will be a streamlining of the entire Department and most of the heals in the Department can be remedied only by a radical approach. I demand, immediately the present Director of Medical Services must be replaced. There is no alternative ; otherwise the Minister will have to quit. The Minister cannot reconcile with this unhappy situation. This is the demand of this House and this is the demand of the people. It is absolutely necessary that the Minister should admit this demand. I appreciate the Minister's frank admission. I must give him his due. He is a man who is over anxious, over ambitious to do certain things. Unfortunately on account of his over anxiety, he admits certain factors and after admission, he is not able

to vigorously pursue action against the persons responsible. This is inviting lot of comments, lot of criticism. That is why, I call upon the Minister while appreciating your frankness, your plainness, your anxiety to r medy the matters ; dont be so forthright in making admissions. When you make an admission, you must have the capacity to punish those people immediately. Without that, there is no point in simply admitting "Yes, this is the fact that X-ray equipment went out o' order. It is a fact that these doctors are responsible". Such statements are not good. It only reflects your over anxiety and on the other hand these sratements are attracting our eliciting protests from so many quarters particularly from the Doctors' Association and Staff Association. That is why you will have to carefully deal with the entire situation because the situation is so bad and the situation is so deplorable. We entirely agree with your anxiety. but the method in which you want to deal with the situation must be changed. This method is not going to solve the problem but on the other hand, it will create problems.

Hospitals: our hospitals are supposed to ameliorate. They are centres of harassment; Something like death-pits for patients to go there. In this hospitals our Minister is proposing to collect Rs. 0-25 from each out-patient. I consider this is a tax on the disease; a tax on the poor. I cannot understand why the Minister is proposing to collect a sort of tax from out-patients. We are collecting lot of money on entertainments and there is another Minister who wants to spend Rs. 50/- lakhs for the promotion of film industry. Is the film industry more important for the State Government than the basic health and eradication of disease of the citizens of the State? I do not know whether that must be given priority. We are going to spend Rs. 60 lakhs on the wonderful so called 'World Telugu Conference.' Why don't you divert that amount and not resort to this scandalous tax on disease, tax on poverty and tax on common man? You are starting with Rs.0-25 now. If we allow you, this will come to Rs. 4/- and every patient is obliged to pay the tax. These are your taxes. There are taxes being imposed by so many individuals and so many forces in the hospitals and with all those taxes put together, your hospital will be reduced to death-pits and no body will dare to enter your hospital Hospital administration will have to undergo a radical change. Hospitals must become centres where a man gets a sort of new enthusiasm and confidence; but the moment the patient enters the hospital-portel, he looses the confidence and a man likely to live for 6 months will die In 3½ months. That is the way in which our hospitals are being managed.

Coming to the post of Deputy Civil Surgeon, the Minister has made a small comment in his speech. It is not Rs. 2 lakhs that counts; it is not even Rs. 10 lakhs, I am only asking the Minister not to be

guided by this financial jugglery. There is a special arthematic for the Finance Department. When it is a question of expenditure, 2 and 2 do not make 4 for the Finance Department, but it makes 8 and when it is a question of income, 2 and 2 makes only 3. This is a special under-written arthametic of the Finance Department. All the Ministers must be very careful about the ingenuous and dubious way in which the financial calculat ons are being worked out by the finance Department. So it may be Rs. 5 lakhs or may be Rs. 6 lakhs. He should not be scarred with a few lakhs of rupees. After all in a Budget of Rs. 510 crores, what is Rs. 10 lakhs? When you can provide job-satisfaction to nearly 600 doctors that is much more useful investment. It is bound to provide a sort of psychological satisfaction and 600 men will secure job-satisfaction. They will also derive a sense of professional pride. These two things are totally lacking as for doctors are concerned. If you provide these two things, the working of Department will greatly improve.

Honorary Medical Officer: My friend appreciated that it is a good proposal. The proposal is very good but the payment is very poor. Rs.400 or Rs. 500/ per month is a pittence now a days. One Minister does not know the pay of a Chaprasy in the Reserve Bank of India is Rs.800/ p. m. and a man who has spent 6 long years and wasted nearly one lakh of rupees and Government having invested Rs 90,000 in manfacturing that medical graduate, you want to send him to a village, you want him to live a discomfortable place and you pay him Rs.400/ which is not even 50 % of the Chaprasy getting in the Reserve Bank of India or in a private Industrial Firm. That amount is very poor. That is why I have a suggestion in my mind, for the problem of our rural masses and also of the medical graduates. There is no point in sticking to M.B.B.S. Course. We will have to think of a condensed course of 2 or 2½ years in whatever form it may be. Basic and elementary things must be taught to educate men and those people must be recruited in thousands. According to your figures, there is a shortage of doctors to the tune of nearly 10,000 and so you must have a condenced course; recruit them in thounds and send them to rural areas to save the peoblem. I call the Health Minister to fight with the Finance Minister to stop westeful expenditure, You are spending Rs. 92,000 on the Governor for his health; who does not do any work. He has been appointed to police the activities of our State Government. He is a police man appointed by the Government of India aud that man's health seems to be more important than the health of the 4½ crores of people. You are spending on the Governor's health Rs.92,000 and on 4½ crores of people you are spending nothing more than 8/- per head. That is way, try to think of condenced short term course- the basic elemeniary principles of medicine being

taught. The rural masses get immediate assistance at the hands of these medical people.

Coming to Ayurveda, I feel it is very badly neglected subject. No body has taken any care. A sort of step-motherly treatment is given to Anurveda. Just a few days ago, I read a report of W.H.O. Specialist. They are also very much attracted by the Ayurveda. I would requet our Health Minister to look in to that report of Mr. Tevenene, a French Tourist, who went round our State. He visited Cuddapah and if you read his experiences, they are really accelerated experiences-wounds were healed in 24 hours with indegenous medicine. So Ayurveda is a very great system. It has been neglected. In this budget, a pittance of Rs. 1.27 crores was allocated. There is supposed to be a Board of Ayurveda. According to this Act, Practitioners are registered and Certificates are given. If you look at Section 1 of the Act known as Ayurvedic and Homeopathic Medical Practitioners Registration Act,1956–it is revalidated in 1956-/ when the new state was formed–it is applicable to the Andhra Area, There is a Registar. He is almost all a dictator. Perhaps the Minister has not seen the Register. He is all powerful. He is exercising powers which are not vested in him. He is exercising the powers of the Government also. Actually certificates are being sold–(literally speaking, they are being sold). The price of the Certificate depends upon the demand and supply. Charges were framed agaianst him. To get of him, he was promoted as Lay Secretary; but he has refused to go as Lay Secretary. He is firmly entrenched the throne of Ayurveda Board because it is highly an attractive job with a lot of fascination. He is printing certificates and selling them in the open market. People not from our State but all over the country are coming to this great Register of Ayurveda Board to obtain the certificates. This is certainly a licence for murder. Licence for murder is being sold freely by the Register. Kindly do somthing with him.

I come next to the Food Adultration. So much is being made in this, Now a Police man has been appointed. There is a tendency as far as this Government is concerned that police man has got greater vigour, greater dynamism and greater imagination to enforce laws. Unfortunately police people were being brought into a technical deparment like Drugs Control. Here is an order which prescribes for this particular post. Qualifications: A Degree in Pharmacy or a Post Graduate Degree in Pharmacy with Chemistry as special subject and an intimate knowledge of drugs standards and adequate practical experience in the manufacture and testing of drugs. This is the basic qualification thal a Drugs Controller should possess; but an IPS man who knows only to use latty in a heartless manner is being brought in to this Department, He is a bone-breaker but your Departmenat is

bone-setter. A bone-breaker has been infiltrated into your Department. This is how the Food Adultration Department has become a mockery. There is no point in harassing the small traders. We are saying that vigorous campaign has been launched to arrest food adultration. What is the result? Samples are collected even at the District Headquarters. But we do not have Laboratories to test the samples. Unless we are able to distinguish between sub- standard food and adulterated consume goods; and unless Government is in a position to establish Laboratories and technically trained people are appointed at various levels, there is absolutely no Point in saying that you are dealing with food adulteration. There is nothing left which is not adulterated. Even the water we drink is contaminated and the air polluted. Do not act with a police mentality, trying to perform the job of technically qualified persons, who do not understand the job. 5-40 p. m.

I am asking the Hon· ble Minister to heed to the sentiments expressed by the Medical profession and advise him not to take blames upon himself in his over-enthusiasm in doing certain things. Do not say: I am looking to the transfers of all the people. Dont take upon yourself the job of an Additional Director, and thus waste your time and energy in such small and frivilous things.

Thank you,

(శ్రీ డి. రామారావు (విజయవాడ-ఈస్ట్) :-స్పీకర్ సర్, మినిస్టర్ గారు ప్రవేశ పెట్టిన పద్దును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. నేను చేసే సూచనలను వారు లాంఛనప్రాయంగా చేశారనే విధంగా తీసుకోకుండా, మా సూచనలను తప్పకుండా అమలు పెడతారనే నమ్మకంతో మీ ఎదుట వుంచుతున్నాను. అధ్యక్షా, ఈ రోజున ఈ మెడికల్ పద్దుకు కేటాయించిన మొత్తం చాలదనేది నిర్వివాదాంశం. మనందరికి తెలుసు ఆర్థికవనరులు తక్కువై నందువల్లనే యిలాంటిది ఏర్పడుతున్నదనేది; సర్వాంగ సుందరమైన హాస్పిటల్స్ మనం యీ నాడు నిర్వహించ లేక పోతున్నామనేది అబద్ధమేమీ కాదు. దానికి ఆర్థికవనరులు తక్కువ అని మనవి జేస్తున్నాను. ఆర్థికవనరులను తగినంతగా మనం సమకూర్చుకోవలసిన అవసరం ఎంతయినావున్నది. తరువాత, భారతీయ వైద్యం అనే శీర్షిక క్రింద కొంత మొత్తం కేటాయించారు. ఈ భారతీయ వైద్యం అనే దాని నిర్వచనం నాకేమీ అర్థం కావడంలేదు. ఆయుర్వేదం, హోమ్యోపతి, యునాని యీ మూడు కలిపి భారతీయ వైద్యం క్రింద నిర్వచనం చేసి, కేటాయించారు. కాని, భారతీయ వైద్యం-ప్రత్యేకించి అయుర్వేద వైద్యం క్రింద, కొంత మొత్తం, అలాగే యునానికి సంబంధించి, హోమ్యోపతికి సంబంధించి ఇయర్ మార్క్ చేసి కేటాయించవలసినదిగా నేను మనవి జేస్తున్నాను.

ఈ సంవత్సరం అభివృద్ధి కార్యక్రమాల గురించి చూసినప్పుడు-విజయవాడ, మంగళగిరి, ప్రత్తిపాడు, జమ్మలమడుగు - యీ వైద్య శాలలలో పడేసి బెడ్స్ క్కువ కేటాయించినట్లుగా వారు మనవి జేశారు. కాని, విజయవాడకు,

మంగళగిరికి సంబంధం లేదు. విజయవాడ లాంటి పెద్ద సిటీకి పది బెడ్స్ కేటాయించడం చాలా శోచనీయమైన విషయం. మంగళగిరి, ప్రత్తిపాడుతో సమానంగా, ఆ కేటగిరీలో వేసి, ప్రత్యేకించి విజయవాడకు కనీసం 50 బెడ్స్ అయినా ఎక్స్ట్రా కేటాయించవలసినదిగా నేను మనవి జేస్తున్నాను.

ఇప్పుడు 25 నయాపైసలు ఔట్ పేషెంట్సు వద్ద వసూలు చేయాలని మంత్రిగారు యిందులో ఉటంకించారు. కాని, యిది యాభై పైసలవరకూ పెట్టినప్పటికి ప్రమాదంలేదు. కాని, 50 పైసలు 25 పైసలు యివ్వాలనేది ఆ డాక్టర్ యొక్క డిస్క్రిషన్‌కు వదిలి, ఆ విధంగా వసూలుచేయడం సముచితం.

తరువాత, వైద్యంలో ఉత్తీర్ణులై నిరుద్యోగులుగా వున్నవారి గురించి చెప్పారు. వైద్యంలో నిరుద్యోగమేమిటో నాకు అర్థం కావడంలేదు. వైద్యు లన్నవారు, తర్ఫీదు పొందిన తరువాత, ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకోవడానికి గవర్నమెంటు వారు బ్యాంక్స్ ద్వారా వారికి కొంత ఆర్థికంగా సహాయం చేయడం సముచితం. వారికి ఉద్యోగాలు లేవని చెప్పడం సరికాదు. ఎవరయినా ఉద్యోగం కొరకు వైద్యం నేర్చుకున్నారంటే అది వైద్య విద్యకే సరిపోదని మనవి జేస్తున్నాను. వారు ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకుని, ప్రజాసేవ చేయడానికి బ్యాంకుల ద్వారా వారికి ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను.

తరువాత, దీనిలో ఫైలేరియా, పూఫింగ్ కాఫ్‌కు సంబంధించి తగిన శ్రద్ధ తీసుకోలేదు. ఈ వ్యాధులు కృష్ణాజిల్లాలో, గోదావరి జిల్లాలలో చాలా ఎక్కువగా కనబడుతున్నవి. ప్రత్యేకించి విజయవాడ సిటిలో యీ ఫైలేరియా వ్యాధి ఎక్కువగా వుంది. హాస్పిటల్స్‌లో ప్రత్యేకించి ఒక వార్డు దీని కొరకు ఏర్పాటు చేసి, ట్రీట్ మెంట్ యివ్వాలని మనవి జేస్తున్నాను.

తరువాత, కుటుంబ నియంత్రణకు సంబంధించి ఎక్కువ మొత్తాన్ని కేటాయించారు. ఇది సమర్థవంతంగా పని చేస్తున్నప్పటికీ, యిది అన్ని మతాలవారికీ, కులాలవారికీ వర్తించేట్లు చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఎందుకంటే- కొన్ని వర్గాలవారు కుటుంబ నియంత్రణకు ఉద్యుక్తులవుతున్నారు; తక్కిన వారు కుటుంబనియంత్రణను పాటించడం లేదు. అందువలన, దీని యొక్క ఫలయోగం తక్కువ అయిపోతుంది. దీనిని గమనించి ఆ విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను.

తరువాత, ఆయుర్వేద వైద్యులను నియమిస్తున్నారు గాని, యీ జిల్లా పరిషత్తులలో నయితేనేమి, మునిసిపాలిటీస్‌లో నయితేనేమి—వారిని నియమిస్తున్నారుగాని, వారికి తగినంత జీతాలు యివ్వడం గాని, వారిచేత తగిన సేవ చేయించుకొనడానికి తగిన నిధులు యివ్వడం గాని జరగడం లేదు. జిల్లా పరిషత్తుల క్రింద నియమిస్తున్న ఆయుర్వేద వైద్యులకు రు. 120 లు యిస్తున్నారు. ఈనాడు అందరు ఉద్యోగులకూ అన్ని విధాలా హెల్ప్ చేస్తున్నారు గాని, యీ ఆయుర్వేద వైద్యులకు, పల్లెటూళ్ళలో వుండి, వైద్య సదుపాయాలు చేసే

వారికి 120 రు.లు లంప్‌సమ్‌గా యివ్వడం ఏమీ బాగోలేదు. అది ఇంక్రిజ్ చేసి, వారికి ఎక్కువ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను.

తరువాత, ఆయుర్వేద డిస్పెన్సరీస్‌కు మందులు సప్లయ్ చేసే విషయంలో ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఒక సెంట్రల్ ఆయుర్వేద ఫార్మసీని పెట్టి, దాని ద్వారా ఆయుర్వేద మందులు సప్లయ్ చేస్తే తప్ప జెన్యూయిన్ మందులు వారికి దొరకవు. అసలు వైద్యం చేసే వారే తక్కువ: వారికి పంపించే మందులే తక్కువ అవి కూడా జెన్యూయిన్ మెడిసిన్స్ దొరకడం లేదు కాబట్టి, గవర్నమెంటు వారే ఒక ఫార్మసీ స్థాపించి, దానిద్వారా ఆయుర్వేద మందులను సప్లయ్ చేయించాలి.

తరువాత, పట్టణాలలో రోగుల రద్దీ ఎక్కువగా వుంది. హాస్పిటల్స్‌లో ఎడ్మిషన్స్ దొరకడం లేదు. అందువల్ల, తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్స్‌లోమ ఇంప్రూవ్ చేసి, అక్కడ ఎక్స్‌రే ప్లాంట్స్ పెట్టి, ఎక్కువ సదుపాయాలు కలుగజేస్తే జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్స్‌లో రద్దీ తగ్గుతుందని మనవిజేస్తున్నాను. ఇంక, 25 సం.లు అయినప్పటికి దేశీయ వైద్యం గురించి ప్రభుత్వం వారు తగినటువంటి శ్రద్ధ తీసుకోలేదంచే అందుకు విచారాన్ని వెలిబుచ్చవలసి వస్తున్నది. ఇప్పుడయినా భారతీయ వైద్యం విషయంలో కొద్దిగా సదుపాయాలు కల్పిస్తున్నందుకు మంత్రిగారికి అభినందనలు అందజేస్తున్నాను.

తరువాత, విజయవాడ సెంటర్‌కు వెలకు 8 వేల రు.లతో-ఒక పెద్ద బిల్డింగును తీసుకుని, అందులో హాస్పిటల్‌ను కాలేజ్‌ను నడపడానికి వారు ఏర్పాటు చేస్తున్నారు. దానికి ప్రత్యేకించి నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఇంకొక విషయం. ఇప్పుడు గవర్నమెంటు వారు రిఎంబర్స్ చేసే మెడిసిన్స్‌లో, అయుర్వేద మెడిసిన్స్‌ను కూడా చేర్చాలని నేను మనవిజేస్తున్నాను. ఎందుకంచే, ఇటీవల యీ మెడికల్ బిల్లును పాస్ చేయడంలో-హిమాలయ డ్రగ్ కంపెనీ వారివి కూడా రెప్యూజ్ చేసినవి వున్నాయి. స్టాండర్డ్ మెడిసిన్స్‌ను డాక్టర్ ప్రిస్క్రయిబ్ చేసినప్పుడు, వాటిని ఎడ్మిట్ చేయకపోవడం సరికాదు. ఆయుర్వేద మందులని వాటిని తిరగగొడుతున్నారు. వాటిని కూడా తప్పకుండా కన్సిడర్ చేయాలని నేను మనవిజేస్తున్నాను.

అలాగే, గుంటూరులో కాన్సర్ హాస్పిటల్, కాన్సర్ ట్రీట్‌మెంట్‌కు సంబంధించి కోబాల్ట్ ట్రీట్‌మెంట్ పరికరాలు అక్కడ సమకూర్చాలని మనవిజేస్తున్నాను. ఇంక, మంగళగిరి టి.బి. శానిటోరియంలో ఎడ్మిషన్‌కు చాలా బాధపడవలసి వస్తున్నది. ఒక రోగిని అక్కడ చేర్చాలంచే బందరు తీసుకువెళ్ళి, అక్కడ కమిటీలో పాస్ చేయించుకోవలసి వస్తున్నది. ఆ విధంగా వారికి ఎడ్మిషన్ దొరికేటప్పటికి రెండు మూడు నెలలు పడుతున్నది. బందరు పోషణసిన అవసరం లేకుండా, ఆ కమిటీని విజయవాడలోనే ఏర్పాటు చేసి, అక్కడ నాలుగైదు లతుల జనాభా వున్నది కాబట్టి ఆ అడ్వయిజరీ కమిటీని యిక్కడనే ఏర్పాటు చేసి ఎడ్మిషన్‌లోను, యితరత్రా ఆలస్యం జరగకుండా తగు ఏర్పాట్లు చేయవలసినదిగా కోరుతున్నాను.

5-50 p. m. ఇంక, ఆయుర్వేద వైద్యుల దగ్గర పనిచేసే నర్సులకు ఎక్కువ జీతం వుంది. వైద్యులకు మాత్రం జీతం తక్కువ. చాలా హీన పరిస్థితిలో వున్నారని మనవి చేస్తున్నాను. టి.బి. హాస్పిటల్స్ చాలా నిర్లక్ష్యంగా చూస్తున్నారని అనేక రిపోర్ట్సు వస్తున్నాయి. అలాంటివి తప్పకుండా సరిదిద్దుకోవాలని మనవి చేస్తున్నాను. గుంటూరులోని మెంటల్ హాస్పిటలు సుమారు 20 సంవత్సరాల క్రితం వున్నట్లుగానే యిప్పటికీ వున్నది కానీ సౌకర్యాలేమీ ఎక్కువ కాలేదు. పరుపులు, మంచాలు, తినుబండారాలు పెట్టుకొనే చిన్న చిన్న బీరువాలు సక్రమమైన పద్ధతిలో వుంచుతారని ఆశిస్తూ యీ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలర్పిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. నరసింహారావు :—అధ్యక్షా, ఈ మెడికల్ డిమాండును బలపరుస్తూ ఆరోగ్యశాఖా మంత్రిగారికీ, ఆరోగ్యశాఖ డైరెక్టరుగారికి కూడా నా ధన్యవాదాలు తెలుపుతున్నాను. నా నియోజకవర్గమైన కొత్తూరులో 30 మంచాల హాస్పిటలు శాంక్షను చేసినందుకు, దానికి గవర్నరుగారు పునాదిరాయి వేసినందుకూ నేను కృతజ్ఞతలు తెలియచేస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. అక్కడ హెడ్ క్వార్టర్సు హాస్పిటలు వున్నది. అక్కడ ప్రస్తుతం 185 పడకలున్నాయి. రోగులు ఎక్కువగా చేరుతున్నారు. విశాఖ పట్టణం వెళ్ళలేని బీద రోగులు చాలా మంది ఉన్నారు. అందువల్ల అక్కడ కనీసం 200 మంచాలైనా యిప్పించాలని కోరుతున్నాను. టి.బి. హాస్పిటలు బిల్డింగు చాలా హీనస్థితిలో వున్నది. అక్కడ కావలసిన శానిటేషను లేదు. టి.బి.కి ప్రత్యేకంగా బిల్డింగు కట్టించి మంచి శానిటేషను వుండే ఏర్పాటు చేసి, యీ రోగులను అక్కడకు తరలించాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లా హాస్పిటలులో రిఫ్రాక్టనిస్టు పోస్టు శాంక్షను చేయాలని కోరి వున్నాను. ఇంతవరకూ జరగలేదు. అక్కడ కూడా రిఫ్రాక్టనిస్టును వేయాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఏ రోగానికైనా—లేక కాలు విరిగినా, తల పగిలినా ఎక్స్—రే అవసరం ఎక్కువగా వున్నది. శ్రీకాకుళం హాస్పిటలులో ఎక్స్—రే ఫిలిం లేదని వింటున్నాము. చిన్న రకం ఎక్స్—రే ప్లాంట్సు అయినా, తాలూకా వీరియాలలో నెలకొల్పాలని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాలలో పబ్లిక్ హెల్త్ సెంటర్సు వున్నచోట డాక్టర్సు వుండడానికి సదుపాయాలు లేవు. డాక్టరులు, సిబ్బంది వుండడానికి వసతులు కల్పించాలి. పొగిలి లెప్రసీ సెంటరు—డానిమ్ వారు అక్కడ వున్నప్పుడు ఎంత బాగా పని చేయించారో అందరికీ తెలిసిన విషయమే. అటువంటిది యీనాడు ఎంత హీనదశకు వచ్చిందో మంత్రిగారు గుర్తించే వుంటారనుకుంటాను. అక్కడ డాక్టరు పని చేయడం లేదు; లెప్రసీ క్యూర్‌కు లాక్షన్ మాత్ర వచ్చింది. డాక్టరులు దానిని అమ్ముకొని రోగులకు మందు లేదని చెప్పడం జరుగుతోంది. ఆ సెంటర్సు కూడా—వారం రోజులకు ఒకసారి విజిట్ చేసే పారా మెడికల్ వర్కరు యిప్పుడు నెలకొకసారి అని బోర్డు పెట్టారు. ఇది చాలా అన్యాయం. డానిమ్ సెంటరువారు యీ సెంటరును చక్కగా నడిపించి, రోగులను బాగు చేయించినట్లుగానే మన ప్రభుత్వం కూడా నడిపించాలని కోరుతున్నాను. కోత

పెట్టి ఎలాటుమెంటు తగ్గించడం న్యాయం కాదు. డానిష్ సెంటరు మళ్లా అక్కడ వున్నది అనిపించేటట్లుగా చేసి కుష్టురోగులను చూడాలని కోరుతున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో మారుమూలల్లో క్వాక్ డాక్టర్లు వుంటున్నారు. వారు ప్రయివేటుగా ఎసోసియేషను పరీక్షలుకూడా పాసై సర్టిఫికేట్సు పొంది డాక్టర్లు వెళ్ళలేని మూల ప్రదేశాలలో వైద్యులుగా పనిచేస్తున్నారువారు. వారు ఒక ఎసోసియేషను పెట్టుకొని రిజిస్ట్రయిజు చేయాలని మంత్రిగారికి ఒక మెమో రాండం కూడా పంపించారు. అది పరిశీలించవలసినదే. శాంతి సమయంలో గ్రామాలలో ఎవరికి ఏ జబ్బు వచ్చినా, అనుభవంవున్న యిటువంటి చిన్న డాక్టరులను రిజిస్ట్రయిజ్ చేస్తే వారి సహాయంతో ఫస్ట్ ఎయిడ్ అయినా పొంది ప్రాణాలు నిలబెట్టుకోగలుగుతారు. అందువలన ఆ ఎసోసియేషను రిజిస్ట్రయిజు చేయవలసిందిగా కోరుతున్నాను.

బి.హెచ్.ఎం.ఎస్.చదువుకున్న స్టూడెంట్సు విజయవాడ,హైదరాబాదులలో చాలామంది వున్నారు. అర్థమిలియను ఉద్యోగాల స్కీముక్రింది వారికి యిది వరకు ఉద్యోగాలిచ్చారు. ఇప్పుడు వారు వీధులలో వున్నారు. జిల్లాలలో మూడు నాలుగు హోమియోపతి సెంటర్సు అయినా ప్రారంభించింది, ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ, నేను ఇంతటితో సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ వి. రామశర్మ :—అధ్యక్షా, ప్రణాళికపరంగాగాని, ప్రణాళికేతరంగాగాని 40 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ఉద్దేశించి యీ డిమాండు ప్రవేశపెట్టారు. మన రాష్ట్రి జనాభాలో 20 శాతం జనాభా వున్న పట్టణ ప్రాంతాలలోనే డాక్టరులలోని 80 శాతం మంది ప్రాక్టిసు చేయడం జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో జనాభా 80 శాతం అయితే, మిగతా 20 శాతం వుండే ప్రాంతాలలోనే డాక్టరులుమాత్రం పనిచేస్తున్నారు. గ్రామీణప్రాంతాలలో అసలు 6-00p. m.
వైద్య సదుపాయాలున్నాయా లేవా అన్నంత హీనస్థితిలో వున్నట్లు యీ డిమాండు చూస్తేనే స్పష్టంగా తెలుస్తున్నది. ఈ డిమాండు ఆమోదించేసందర్భంలో గ్రామీణ ప్రాంతాలలోని 80 శాతం జనాభా ఆరోగ్యపరిస్థితి ఏమిటనేది మనంవుండే ప్రాంతాలలోనే ఆలోచించాలి. గ్రామీణప్రాంతాలలోని ప్రజలు, వేరప్రజలు హైదరాబాదుకు గాని, జిల్లా కేంద్ర హాస్పిటల్సుకుగాని వెళ్ళే ఆర్థిక పరిస్థితిలో లేరు. గ్రామాలలోని ఆయుర్వేద వైద్యులమీద ఆధారపడడమో, కొద్దిమంది ఏ తాలూకా హాస్పిటల్సుకో వెళ్ళడమో జరుగుతోంది. మనం ఒక ప్లాను వేసుకొని గ్రామీణ ప్రాంతాలలో వైద్యసదుపాయాలు కలుగజేయాలంటే రెవిన్యూ సర్కిలుకు ఒక హాస్పిటలు అయినా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. రెవిన్యూ సర్కిలులో హాస్పిటలు వుంటే దాదాపు 15–20 గ్రామాల ప్రజలు వైద్య సదుపాయం పొందడానికి అవకాశం వుంటుంది. తాలూకా హాస్పిటలులో 30–40 మంచాలు ఉంటాయి. అక్కడ మందులు వుండవు. డాక్టరులు ఎర్రనీళ్లో, తెల్లనీళ్లో ఇవ్వడం తప్ప యింజక్షనులుకూడా యివ్వరు. ఇంజక్షనులు బయట కొనుక్కోండి అంటారు. డాక్టరులు యింటికి వెళ్ళి 30–40 రు.లు ముడుపు చెల్లించుకుంటే కొద్దిపాటి మందులు యిచ్చేపరిస్థితి రాష్ట్రంలోని అన్ని తాలూకా హాస్పిటల్సులోనూ

వున్నది. ఈ విషయంపై అధికారులకూ,మంత్రిగారికి కూడా తెలుసు.డబ్బు లేకపోతే మాత్రం ఏరోగికీకూడ వైద్యసదుపాయం అందడంలేదనేది నష్టమైనవిషయం ఆనరరీ గ్రామీణ వైద్య అధికారుల విషయమై చెప్పారు. ఇది ఎంతవరకు విజయవంతం అవుతుందో ఆలోచించాలి. ఇది కొంతవరకైనా అమలు చేయగల్గితే గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్య సహాయం అందుబాటు చేయగలుగుతాము. గ్రామీణ వైద్యాధికారులు ఎక్కడ ఉంటారో, ఎన్ని గ్రామాలు వారికి నిర్ణయిస్తారో, వారి కార్యక్రమం ఏమిటో చెప్పారు. మందులకు డబ్బు అదనంగా కేటాయించుకోలేదు మాసానికి రు. 100లు ఇస్తాం అంటున్నారు. దానితో ఎన్ని మందులు వస్తాయో, ఎంతమందికి వైద్యసహాయం చేయగల్గుతాడో ఆలోచించవలసిన విషయం. ఈ డబ్బుమ పెంచవలసిన అవసరం ఉంది. ఇక భారతీయ వైద్యం విషయం ఉంది. చాలా చోట్ల హోమియో వైద్యశాలలున్నాయి నల్గొండ జిల్లాలో హోమియో వైద్యశాలకు ఎక్కువ మంది జనం వస్తున్నారు. డాక్టరు మంచి వాడు. పని చేస్తున్నాడు. ఐతే అక్కడ కాంపౌండరు లేడు. డాక్టరుకు హాస్పటల్ సౌకర్యం లేదు. జిల్లా హాస్పటల్ వేరుగా ఐన తరువాత ఆ హాస్పటలులోనే స్థలం ఉంది. దానిని ఇవ్వాలని కోరితే కలెక్టరు గారు కేటాయింపు చేయలేదు. చిన్న ఇంటిలో పెట్టుకుని నడుపుతున్నారు. హోమియో వైద్యం పట్లఅధికారుల నిర్లక్ష్యం ఉంది. అలోపతి పెంచాలని చూస్తున్నారే కాని హోమియోపతి పెంచడానికి వెనుకడుగు వేస్తున్నారు. హోమియోపతిని కూడా ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం ఉంది. తాలూకా హాస్పటల్సు విషయంలో అనేక తాలూకాలలో హాస్పటల్సు అధ్వాన్నమైన స్థితిలో ఉన్నాయి. చాలామందికి మందులు దొరకవు. డాక్టర్లు సక్రమముగా పనిచేయరు. కొన్ని చోట్ల డాక్టర్లు ఉండడమే అరుదు. కర్నూలు వంటి పట్టణాలలోనే ఇద్దరు గైరు హాజరైనారంటే, జిల్లా కేంద్రాలే అట్లా ఉంటే, తాలూకాలు ఎటువంటి పరిస్థితులలో ఉన్నాయో అర్థం చేసుకోవలసి ఉంటుంది. మొన్ననాలుగవ తేదీన దేవరకొండలో జూనియర్ కాలేజి విద్యార్థి డిసెంట్రీతో బాధపడుతుంటే విద్యార్థులు తీసుకువచ్చి హాస్పటల్‌లో చేర్చడానికి ప్రయత్నం చేస్తే డాక్టరు అక్కడ లేడు. లేడీ డాక్టరు నా వద్ద తాళాలు లేవు, మందుల బీరువా తాళాలు డాక్టరు వద్ద ఉన్నాయంటే మందులు మేమే తెచ్చుకుంటామని వీరంటే అంతా జరిగే లోపల ఆ విద్యార్థి పరిస్థితి అధ్వాన్నమై మార్గమధ్యంలోనే చనిపోవడం, విద్యార్థులలో ఉద్రేకం పెరగడం, తగాదాలకు కారణమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ డాక్టరు గారు ఒక మర్డరు కేసు విషయంలో అది మర్డరు కాదని అభిప్రాయం వెలిబుచ్చారు. పోలీసు వారు విచారణ జరిపిన తరువాత అది మర్డరే అని తేలిన తరువాత తిరిగి డాక్టరుమ అడిగితే కాన్జానికి దెబ్బ తగిలింది అని సర్టిఫికెటు ఇవ్వవలసిన పరిస్థితి వచ్చింది. అక్కడ ఉన్న తాలూకా జడ్జికి హైదరాబాదులో ఉన్న వారొకరు డాక్టరుతో చెబితే ఆ విధంగా ఆయన మొదట అభిప్రాయం చెప్పి తరువాత మార్చుకున్నారు. ఈ విధంగా ఇతర అధికారుల సిఫార్సులకు లొంగడమో, లేక డబ్బుకు లొంగడమో జరుగుతున్నది. నిన్ననే మంత్రిగారికి మెమోరాండం ఇచ్చాము.

దానిపై చర్య తీసుకోవాలి. రాష్ట్రంలో 415 పి. హెచ్. సి. లు ఉన్నాయి వాటిలో మందులు ఉండవు ప్రభుత్వం ఇవ్వవలసిన నిధులు ఇవ్వడం లేదు. దేవరకొండ సమితిలో గుడిపల్లి పి. హెచ్. సి. కి ప్రభుత్వం రూ. 88,769-95 లు బాకీ ఉంది. 1970 నుంచి బాకీ. అక్కడ నుంచి ఇక్కడకు అనేక ఉత్తరాలు వ్రాసారు. అనేక రిప్రెజెంటేషన్స్ జరిగాయి. అయినా రాలేదు. అటువంటి పి. హెచ్. సి. లు మన రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. ఆ విధంగా ఇవ్వవలసిన గ్రాంట్లు వారికి ఇవ్వని సందర్భంలో వారు ప్రజలకు ఏమి సౌకర్యాలు కలిగిస్తారు ? ఏమి మందులు ఇస్తారు ? రాష్ట్రంలో పి. హెచ్. సి లను లెక్క వేసుకుని రాష్ట్రంలోని జనాభాను తీసుకుని ఇన్ని వేల జనాభాకు హాస్పటలు ఉందని లెక్క వేసి చెప్పడానికి బాగానే ఉంది కాని జనానికి వైద్య సదుపాయం అందుతున్నదా లేదా అనేది పరిశీలన చేయాలి. అటువంటి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. చింతపల్లి సమితి ప్రాంతంలో ఫ్లోరోసిస్ వ్యాధి ఉంది. నేను ఒక ప్రశ్న వేసినప్పుడు సర్వే జరుపుతాం అన్నారు. ఆ రకమైన వ్యాధి తగ్గించడానికి ఏ కృషి చేస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. మలేరియా ఈ మధ్య పెరిగిపోయినది. శాసన సభ్యులున్న భవనాలలోనే దోమల బాధవల్ల రాత్రివేళ నిద్ర లేని పరిస్థితులు ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాలలో మురికి వాడలలో పరిస్థితి ఎట్లా ఉందో ఊహించుకోవలసిందే. హైదరాబాదు పాత బస్తీలలోను మురికి వాడలలోను ఏ విధంగా ప్రజలు ఉంటున్నారో వారి బాధలను నివారించడానికి ప్రభుత్వం ఏమి కృషి చేస్తున్నది పరిశీలించినట్లయితే అటువంటి కృషి లోపించిందని చెప్పదలచాను. ఇదివరలో గ్రామాలలో డి. డి. టి. అనేక సార్లు స్ప్రే చేసే వారు. దానివల్ల దోమలు చావవు అనుకుంటే మరొక మందు అయినా తయారు చేయాలి కదా. ఈ కృషి విషయమై చూడవలసి ఉంది. ఎన్. ఎమ్. ఇ. పి. వారు వచ్చి మీ ఇంట్లో ఎవరికైనా జ్వరం వచ్చిందా అని అడిగి వెళ్లిపోతూంటారు. జబ్బు వచ్చిందంటే రక్తం తీసుకుపోతాడు. ఆయన వద్ద మందులుండవు. వారికి గ్రామీణ ప్రాంతంలో స్ప్రే చేసే కార్యక్రమం, కొద్దిపాటి జబ్బులకు టాబ్లెట్స్ వంటివి ఇచ్చి ప్రయత్నం చేయాలని మనవి చేయదలచినాము. తూర్పుపల్లిలో ఒక యునానీ హాస్పటలు ఉంది. అది కేంద్ర ప్రభుత్వానిది అంటారు. ఎవరి అధార్టిలో ఉందో తెలియదు. డాక్టరు అక్కడ సరిగా పని చేయడం లేదు. సరిగా పని చేసినప్పుడు జనం వెళ్ళేవారు. ఇప్పుడు సక్రమంగా నడవడం లేదు. ఎంతవరకు నడుస్తుందో అధికారులు సక్రమంగా పరిశీలన చేసి చర్య తీసుకోవాలని మనవి చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్య సదుపాయాలు కల్పించడానికి మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి. కొంతమంది డాక్టర్లపై చర్య తీసుకుంటున్నారు. అదే విధంగా తాలూకా కేంద్రాలను కూడా అన్‌ఎక్స్‌పెక్టెడ్‌గా చెక్ చేసి డాక్టర్లు కానీ నర్సులు కాని ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహారం చేస్తున్నారో వారిపై కఠిన చర్య తీసుకుని గ్రామీణ ప్రాంతాలలో వైద్య సదుపాయాలు కలిగించడానికి వీలుగా ఫీర్కాకు ఒక హాస్పటలు పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బసప్ప :— అధ్యక్షా, సభవారి ఎదుట ఉన్న వైద్యశాఖా డిమాండ్లను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇంత పెద్ద మొత్తం ప్రజారోగ్యం గురించి ఖర్చు చేస్తున్నాం కాని డబ్బు సక్రమంగా సద్వినియోగం అవుతున్నదా లేదా చూడవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. నా నియోజక వర్గానికి బళ్లారి, అనంతపురం సమాన దూరంలో ఉన్నాయి. అక్కడ రోగులు ఎవరైనా అనంతపురానికి వైద్య చికిత్సకు పోవాలంటే మేము బ్రతికేదానికి పోవాలా, చావడానికి పోవాలా అంటారు. బళ్లారి వెళ్లడానికి సిద్ధపడతారు. అక్కడ రోగులను హాస్పటల్సులో ఎడ్మిట్ చేసుకోడం, మందులు ఆహారం సక్రమంగా ఇవ్వడం, ఆప్యాయంగా చూడడంవల్ల యోగ్యంగా ప్రవర్తించడం వల్ల అక్కడకు పోతారు. అనంతపురంలో ఎడ్మిట్ చేసుకోడానికే ఎంతో కష్టపడాలి. అక్కడ రకరకాలైన బాధలు పడవలసి రావడం వల్ల రోగులు అనంతపురం పోవడానికి ఇష్టపడం లేదు.

6-10 p. m. తరువాత గ్రామీణ పరిస్థితులగురించి మాట్లాడినప్పుడు సామాన్య ప్రజానీకానికి రోగాలు నివారించే సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి. కనీసం ఆసుపత్రికి పోయి మందు తీసుకునే సౌకర్యములు తక్కువగా ఉన్నాయి. వాస్తవంలో జిల్లా కేంద్రముల కంటె తాలూకా కేంద్రాలలో హాస్పటల్సు ఎక్కువగా డెవలప్ చేసి అక్కడ పడకలను ఎక్కువగా చేసి సదుపాయాలు కల్పించడం చాలా అవసరం. ముఖ్యంగా పెద్ద పెద్ద ఆసుపత్రులలో ఇండ్లలో ప్రాక్టీసు పెట్టుకుని మందులమ్మయింటి దగ్గర వాడుకొనడానికి ప్రయత్నంచేస్తున్నారు కాని ఆసుపత్రులలో సక్రమంగా వాడడం లేదు. దానిని కూడా ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఎంతైనా ఉంది. తాలుకా కేంద్రాలకు వచ్చినప్పుడు ఉరవకొండలో 1966 సంవత్సరంలో 80 పడకల ఆసుపత్రి శాంక్షను అయినది కాని పని ప్రారంభం కాలేదు. 1972-73 లో ఒక లక్ష డబ్బు కేటాయించి భవనం ప్రారంభించాలని ప్రయత్నం చేశారు. దానికి 8 ఎకరాలు మంచి భూమి యిచ్చారు. ఆ భూమిలో హాస్పిటలు కట్టించడంలో ప్రభుత్వం చాలా జాప్యం చేస్తున్నది. వార్తాపత్రికలు చూసినప్పుడు వారు యిదివరకు అలాట్ చేసిన లక్ష రూపాయలు కూడా కేన్సిలు చేసినట్లు వచ్చిందని విన్నాము. ఇది చాలా శోచనీయంగా ఉంది. అక్కడ చాలా అయోమయ పరిస్థితులున్నవి. ఉరవకొండలో 24-25 వేల జనాభా ఉంది. చుట్టు ప్రక్కల ప్రజలు 30-40 వేల మంది ఆసుపత్రిమీద ఆధారపడుతున్నారు. ఇంత జనాభా ఉన్న ప్రాంతానికి అటువంటి అధ్వాన్నమైన స్థితిలో ఉండే ఆసుపత్రి సరిపోదు. దీని గురించి మంత్రి గారికి ఎన్నో పర్యాయాలు మనవి చేశాను. వారు ఈ ఆసుపత్రిని ప్రభుత్వం 30 బెడెడ్ ఆసుపత్రిగా మార్చాలని మూడు ఎకరాల భూమి తయారుగా ఉంది; కొంతమంది డబ్బు యిచ్చినారు, ఏ విధముగానైనా ఈ సంవత్సరమే కట్టడానికి ప్రయత్నాలు చేయాలని మనవిచేస్తున్నాను. అక్కడ 30 వేల రూపాయలు ఖరీదైన ఒక భూమిని యిచ్చినారు. ఆ ఆసుపత్రిని యిదివరకు పి. వి. నరసింహారావుగారు హెల్త్ మినిస్టరుగా ఉన్నప్పుడు చూసి దైన్యావస్థలో ఉంది బిల్డింగు కట్టడం అవసరమని చెప్పిపోయినారు. తరువాత మంత్రులకు చాలా తూర్లు చెప్పాము, ఈ తూరి ఆసుపత్రి భవన నిర్మాణాని

ప్రయత్నం చేస్తారని ఈ బడ్జెటులోనే దీనిని చేర్చి అమలు పరచడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వి. శ్రీరాజ్యలక్ష్మమ్మ (జగ్గయ్యపేట):—అధ్యక్షా, ఆరోగ్య వైద్య శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. గ్రామాలలో చాలా చోట్ల డాక్టర్సు లేకుండా ఉన్నారు. వెంటనే ప్రయిమరీ హెల్త్ సెంటర్సులో డాక్టర్సును అపాయింటు చేయాలని కోరుతున్నాను. జగ్గయ్యపేటలో కొన్ని గ్రామాలలో డాక్టర్సును అపాయింటు మెంటు చేసినప్పటికీ ఏ కారణంచేతనో ఎవరూ అక్కడికి వెళ్ళడంలేదు. వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. తాలూకా హాస్పిటల్సులో ఎక్స్—రే ప్లాంటు, బ్లడ్ బ్యాంక్, ఆక్సిజన్ యూనిట్ వెంటనే ఏర్పాటుచేయాలి. హాస్పిటల్స్‌ముందు చిల్లరగా రొట్టె మొదలగునవి అమ్ముచున్నారు. అక్కడ ఈగలు ముసురుకుంటూ పరిశుభ్రంగా ఉండకుండా ఉన్నవాటిని రోగులకు అవే తీసుకొనివెళ్ళి యివ్వడం జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వంవారు డిపార్టు మెంటల్‌గా ఒక స్టోరును ఆవరణలోనే ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఇక ఆయుర్వేదం గురించి కేటాయించిన మొత్తం ఎక్కువ చేయించి వృద్ధిలోకి తేవాలని కోరుతున్నాను. ఆయుర్వేద కాలేజీలలో ఉపయోగించడానికి రీజియనల్ లాంగ్వేజిలో టెక్సుట్ బుక్స్ వెంటనే ఏర్పాటు చేయించాలి. ఆయుర్వేదంలో సంస్కృతంనుంచి ఇతర భాషలనుంచి అనువాదం చేయించి పుస్తకాలను అచ్చు వేయించాలి. ఆయుర్వేదం మందులు ద్రాక్షారిష్ట, మొదలగు అరిష్టలమీద ఎక్సయిజు డ్యూటీ తీయించాలి. ఆయుర్వేద మందులకు మూలికలను యితర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకోవలసి వస్తుంది. అట్లాకాకుండా శ్రీశైలం ప్రాంతంలో హెర్బేరియన్ మూలికా వనమును పెంచినట్లు ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. శ్రీశైలం ప్రాంతంలో అన్ని మూలికలు లభించే అవకాశం ఉంది. కాబట్టి యిది తప్పకుండా ఏర్పాటు చేయించాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత చెబుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె రావు:—అధ్యక్షమహాశయా, ఈ డిమాండు గురించి తరువాత వైద్యశాఖకు సంబంధించిన డిమాండుక్రింద ఖర్చు పెట్టేటటువంటిది ప్రధాని కేతరం క్రింద రూ. 80,54,00,000 పైన ఉన్నది, యిది సరిపోదు అని నేను అంటాను. చాలా పెద్దగా మంత్రిగారు ఆరోగ్యశాఖను అభివృద్ధి చేద్దామని దృక్పథం కలిగినప్పుడు యిది సరిపోదు. తగినటువంటి నిధులు సంపాదించడానికి ఎందుకు కృషిచేయలేదని అడుగుతున్నాను. ఇక మెడికల్‌కి సంబంధించి సుమారు 11 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇదికూడా సరిపోనటువంటి వ్యవహారమే. ఈ సందర్భంలో మనం లెక్కలు తీసుకున్నట్లయితే రాష్ట్రం మొత్తం మీద చాలా తక్కువగా హాస్పిటల్సు ఉన్నాయి. 272 హాస్పిటల్సు ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి అనే విమర్శనా దృక్పథంతో ఎందుకు విమర్శించలేదు. అదే రీతిగా స్పెషల్ ట్రీట్‌మెంటుకు సంబంధించి 27 ఉన్నాయి. డిస్పెన్సరీస్ 1118 ఉన్నాయి. మొత్తం పడకలు సుమారు 22,000 ఉన్నాయి. డాక్టర్సును తీసుకుంటే 8,500 పైగా ఉన్నారు. ఈ పరిస్థితులలో వాస్తవంగా దీనిని పాలసీ

డాక్యుమెంటుగా తయారు చేసినప్పుడు ఈనాడు వివిధ అంశాలకు సంబంధించిన నోట్ యిచ్చేటప్పుడు ఎంతవరకు ఉన్నవి యింకా ఏమిటి లోపం అనే అంశాన్ని ఎందుకు తెలియచేయలేదు. ఆయుర్వేదానికి సంబంధించి హాస్పిటల్సు 4 ఉన్నవి. అవి రాష్ట్రానికి సరిపోవు. యూనానీకి సంబంధించిన హాస్పిటలు యిక్కడ ఒకటే ఉంది. ఇక డిస్పెన్సరీలు 1210 మాత్రమే ఉన్నాయి. ఆయుర్వేదానికి సంబంధించి డాక్టర్సు 1227 మాత్రమే ఉన్నారు. అదే రీతిగా యూనానీకి సంబంధించి 109 హాస్పిటల్సు ఉన్నాయి. డాక్టర్సు 140 మంది మాత్రమే ఉన్నారు. చచ్చిపోయిన వారిని లెక్కతీసుకుంటే ఈ డాక్టర్సు చాలరు. కలరావల్ల, స్మాల్ ఫాక్స్, మలేరియావల్ల, యితర రోగాలవల్ల, డిసెంట్రీ వల్ల, డయోరియావల్ల సుమారు 2,54,000 మంది సుమారు మన రాష్ట్రంలో ఈనాడు చనిపోతున్నారు. ఈ సంఖ్య ఏ విధముగానూ తక్కువ కానేకాదు. మరది వెళ్ళేరు స్టేటు అనుకున్నప్పుడు వారికి ప్రజలకు యివ్వవలసిన కనీస వసతులు ప్రధానంగా రోగాలనుంచి విముక్తి కలిగించడం పరిపూర్ణ ఆరోగ్యాన్ని కలిగించడం దృష్ట్యా చూస్తే ఈ సర్వీసెస్ ఎంతో ఉత్తమస్థాయిలో ఉండాలి.

6-20 p.m మనం ఫ్యూడల్ కాపిటలిస్ట్ విధానమునుంచి వచ్చినమీదట, పర్జలు అధిచైతన్యమును పొందిన కాలంలో మెడికల్ సర్వీసెస్ యొక్క ప్రధాన కార్యతను ఈనాడు ప్రభుత్వము గుర్తించలేదేమో అనుకొంటున్నాను. దానిలో కీలక స్థానం ప్రజా ప్రతినిధులకు వచ్చినపుడు స్పెషలైజ్డ్ సర్వీసెస్‌లో ఆ డిపార్టుమెంటు యొక్క విధానమును అవగాహన చేసుకోవాలి. తన మనస్సులో వున్న ధోరణులు కాకే కాదు. ప్రజల అవసరాలను అవగాహన చేసుకొని ప్రతిబింబింప చేయడం ఆవసరం. ప్రజలకు సేవచేసే డిపార్టుమెంటు పుట్టుపూర్వోత్తరాలు, బాగోగులు అర్థంచేసుకొని సక్రమమైన పనిముట్లుగా చేయవలసిన బాధ్యత మంత్రిగారిమీద వుంది. ఒకవిధంగా రాజమల్లుగారిని చూసి నేను జాలిపడుతూ వుంటాను. ఇంకొకవిధంగా చూసినట్లయితే వారు ఆరోగ్యశాఖను ఎక్కడకు తీసుకుపోతున్నారా అనిపిస్తున్నది. వారికి చాలా ఉద్దేశాలు వున్నాయి. ఈ డిపార్టుమెంటుకి ప్రత్యేక చరిత్ర వుంది. మొత్తము డైరెక్టరేటును రిఫారమ్ చేయవలసిన పరిస్థితి వుంది. అటువంటి పరిస్థితులలో తికమకలు పెట్టే విధానమును మంత్రిగారు అవలంబిస్తే సారధ్యం వహించడంలో లోటుచేస్తే ఆరోగ్యశాఖకు చాల నష్టదాయకమైన వ్యవహారమవుతుంది. దీనిని ఎవరు తయారు చేశారు. 66 పేరాలతో తయారు చేశారు. ఒక ఎస్సేక్రింద వుంది. జడ్జిమెంటు కాపీక్రింద పేరా బై పేరా వుంది. ఆరోగ్యశాఖక్రింద ప్రజల ఆరోగ్య పరిస్థితులను ఎంతవరకు బాగుచేశాము, వారి జీవన ప్రమాణాలను ఎంతవరకు అభివృద్ధి చేశాము. మాన్ పవర్‌ను అభివృద్ధి చేయడానికి ఎటువంటి ప్రత్యేక పరిస్థితులను మనము కలుగచేశాము, మన లోపాలు ఏవి అనేది ఏమీ ఈ నోటులో లేదు. హాస్పిటల్స్, డిస్పెన్సరీస్ కోఆర్డినేషను ఏ పద్ధతిలో వున్నదీ వివరించలేదు. చాల లోపభూయిష్టంగా వుందని చెబుతున్నాను రూరల్, అర్బన్ కండిషన్స్‌ని రేండింటిని సమన్వయపరచటానికి, దానిలో వున్న అవకతవకలను నిర్మూలించడానికి ఏమి మార్గమనేది దానిలో లేదు. వివిధ రకాల మనుష్యులచేత పేరాలు వ్రాయించి స్థూపగుచ్చి యిచ్చినట్లు వుంది. ఈ నోటు సమగ్రమైన స్వరూపమును యివ్వలేదు

అని మనవి చేస్తున్నాను. ఆరోగ్య శాఖను నిర్లక్ష్యము చేయడానికి వీలు లేదు. ఆరోగ్య శాఖతో పోరాడితే ప్రజల శారీరక అభ్యున్నతిని నాశనము చేసినవార మవుతాము. విద్యాశాఖతో పోరాడితే మానసిక శక్తిని నాశనం చేసినట్లు అవుతుంది. తద్వారా జాతిసత్వమును, దోపిడీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు అవుతుంది. ఎందుకు ఆరోగ్యశాఖను నిర్ణయమైన శాఖగా భావిస్తున్నారో అర్థము కాకుండావుంది. రాజకీయాలలో పోరాటం సాగిస్తే రాజమల్లగారిని హర్షించేవాడ్ని. ఆరోగ్యశాఖ అనేది అభిమానాలకు, దురభిమానాలకు తావు యివ్వకూడదు. శాస్త్రీయ విజ్ఞానము ఒక్కటే లెక్కింపతగినది. అభిమాన, దురభిమానాలు, కుల తత్వము పెట్టుకొనడమువల్ల వారు యీ శాఖకు వచ్చినప్పటినుంచి ప్రత్యేకమైన సంఘర్షణ భయలుదేరినది. వారు ఆత్మవిమర్శ చేసుకొంటున్నారో లేదో తెలియదు. ఈ సందర్భములో ఈ శాఖను నిర్వహిస్తున్నవారిని చూసి జాలిపడవలసివస్తుంది. ఈ అంశములో అవలంభించవలసిన కార్యక్రమము ఏమిటి? 80 వేల మందికి ఒక ఆరోగ్య కేంద్రమనేది మూల సూత్రము. దానిని అమలులో పెట్టారా? ద్వంద్వ విధానాలు జరిగిన మీదట మూల సూత్రాలు ఏమిటో ప్రధాన కీలక స్థానాలలో వున్న మంత్రులు ఆర్థము చేసుకోవాలి. 80 వేల నుంచి లక్ష జనాభాకు ఒక ప్రాథమిక ఉపకేంద్రము వుండాలి. లక్షనుంచి లక్షన్నర ప్రజలకు ఒక ప్రాథమిక కేంద్రము వున్నది. ఇన్ని ప్రణాళికలు అయిన తరువాత కూడ ఈ లోపాన్ని సరిదిద్దుకొనే పరిస్థితిలో లేకుండా పోయాము. బిల్డింగ్స్, స్టాఫ్, ఎక్విప్ మెంటు, డ్రగ్స్ వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మనము ఎంతవరకు సేవ చేశామని చెప్పే పరిస్థితి లేకుండా వుంది. గ్రామీణ ఆరోగ్య విధానము, ప్రివెంటివ్ సైడ్, ఫామిలీ ప్లానింగ్, న్యూట్రిషన్ విషయములో సమగ్రముగా లేదని చెప్పవలసి వుంటుంది. ఇండిజినస్ సిస్టమ్‌ని ఉపయోగించే పద్ధతిలో కూడ లోపభూయిష్టముగా వుంది. ఫామిలీ ప్లానింగ్, న్యూట్రిషన్ విషయము కూడ సక్రమముగా లేదు. అక్కడక్కడ కొన్ని పేరాలను చేర్చడము సరియైనది కాదు. ప్రజలకు ఆరోగ్యానికి సంబంధించిన సర్వీసును ఫ్రీగా అందించవలసివుంటుంది. కాని మనిషినుంచి 25 పైసలు వసూలు చేస్తామనేది సవ్యముగా లేదు. పేద దేశమయిన మన దేశములో మనిషినుంచి 25 పైసలు వసూలు చేస్తామనే పాలసీ తప్పు పాలసీ. ఈ వసూలును మంత్రిగారు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. కొత్త హాస్పిటల్స్‌ని ప్రారంభించడానికి ఎక్కువ మంది విరాళాలు యివ్వజూపుతున్నారు. విరాళాలు ఎక్కడ యివ్వజూపుతున్నారు? ప్రత్యేకముగా గ్రామాలలో, పట్టణాలలో కోఆర్డినేట్ చేయడానికి అవలంభించే విధానము ఏమిటి? ఎంత విరాళము యివ్వబోతున్నారు, ఎంత వసూలు చేస్తున్నారు అనే విషయాలు చెప్పవలసి వుంటుంది. కొన్ని ప్రాంతాలలో ఏమి చేశారనేదానికి కొన్ని మెరుపులుగా చూపించారు. సివిల్ అసిస్టెంటు సర్జెన్స్‌కి, సివిల్ సర్జెన్స్‌కి మధ్యన ఇంకొక కేడరు క్రియేట్ చేస్తామన్నారు. మంచిదే. ఈ సర్వీసులో వున్న విభేదాలు తొలగించడానికి, ప్రత్యేక అవకాశాలు కలుగచేయడానికి ఇది చేయాలనే ఉద్దేశ్యం వుండడము మంచిదే. ప్రతి సంవత్సరము 900 నుంచి 1200 మంది మెడికల్ గ్రాడ్యుయేట్స్ తయారవుతున్నారు. మెడికల్ గ్రాడ్యుయేట్స్ చాల అవసరం

కూడ. దీనిని కర్‌టెయిల్ చేద్దామనుకొంటే ప్రజలకు అందించే ఆరోగ్య సదుపాయాలు దెబ్బతింటాయి. తగ్గించకూడదు. మెడికల్ గ్రాడ్యుయేట్స్‌ని సర్వీసు లోకి తీసుకొనడానికి కార్యక్రమమును రూపొందించు కొనవలసి వుంటుంది. ప్రతి ముగ్గురు మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కి మాత్రమే ఉద్యోగములోకి తీసుకొనడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఆ ప్రయత్నములో
6-30 p. m. స్వయం ఉపాధి పథకము క్రింద ఈ స్కీమును తయారు చేశామన్నారు. అంటే యీ స్కీము తక్కువ ఆదాయం కలగజేసి పనిచేయమని చెప్పడానికి తోడ్పడింది. యింతకంటే యివ్వలేమని సేవ్ చేయాలనుకుంటున్నారు. సర్వీసెస్‌లో ప్రధానంగా చూడవలసింది వారికి యిచ్చేటటువంటి సదుపాయాలలో కోతలు పనికిరావు. అది చేస్తే సర్వీసెస్ దెబ్బ తింటవి. స్వయం వుపాధి కల్పన స్కీముక్రింద పెట్టినప్పుడు తాను సంపాదిస్తున్నదానితో తన బిడ్డలను కుటుంబాన్ని పోషించుకోడానికి సరిపోనప్పుడు ప్రభుత్వం తోడ్పడాలి కాని నిన్ను గాలికి వదిలి పెడుతున్నామని యీ కార్యక్రమం చేయమని చెప్పడం సరైనది గాదు. పోతే సంక్రామిక వ్యాధుల నివారణ గురించి చెప్పారు. స్మాల్‌ఫాక్స్, కలరా, మలేరియ, తుయ వ్యాధుల గురించి కొద్దిగా చెప్పారు, వాటి గురించి ప్రత్యేకమైన స్కీమ్ను గురించి పాలసీ స్టేటుమెంటులో సుస్పష్టమైన వివరాలు లేనేలేవు. డెంటల్ క్లినిక్స్, ఐ క్లినిక్స్, బ్లడ్ బ్యాంక్సు విషయములో, ఎడిషనల్ సీట్సు మెడికల్ కాలేజీలలో మరి నర్సెస్, యాగ్జిలరీ నర్సెస్‌ను ఎంతమందిని తయారు చేయాలనే విషయములో ఏ విధమైన కార్యక్రమాలు లేనేలేవు. సంకుచిత వరుద్దాము తద్వారా సర్దుదాము అనే ధోరణి అవలంభించడం సరైనది గాదు, తద్వారా యీ సర్వీసెస్ సంకుచితం అయిపోయినవి. మెడికల్‌కు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో అభివృద్ధిచేయాలి. రీసర్చ్ లేకపోతే సైన్స్ దెబ్బ తింటుంది. మెంటల్‌కు సంబంధించిన స్కీమ్సుకు ఎందుకు బ్రేక్ చేయలేదో వివరించలేదు. లెప్రసీ కంటోల్సు విషయములో చాలా తక్కువగా వుంది. వెనీరియల్ డిసీజెస్ కంట్రోలు విషయములో తగినటువంటి కార్యక్రమాలు సూచించలేదు. మొత్తంమీద అసంపూర్ణంగా వుంది. కొంత సైము తీసుకొని యీ డిపార్టుమెంటు ఫంక్షనింగు ఎలా వుందో, సర్వీసెస్ ఎలా వున్నాయో అవగాహన చేసుకొని ఆత్మ పరిశోధన చేసుకోవలసి వుంటుందని మంత్రిగారికి సలహా యిస్తున్నాను. పోతే సమర్థులను అణగద్రొక్క కూడదు. తనకు అభిమానం వుంటే ప్రేమ వుంటే వారికి స్వర్గములో వుద్యోగాలు యివ్వవచ్చు. సమర్థులను ఎక్కడ అణగదొక్కినా కూడా ప్రజాస్వామ్యంలో దెబ్బతింటాము. రాజమల్లుగారు సమర్థుడు. ఆయనకు మంత్రికావలసిన హక్కు వున్నది. తనను అణగదొక్కినట్లయితే పెద్ద యుద్ధం ప్రకటించే రోజులు వున్నవి. రాజకీయవాదులు ఈ యుద్ధాలు చేయవచ్చు. సర్వీసెస్‌లో వున్నవారికి చెప్పుకోడానికి నోరు లేదు. ఇతరుల సహాయం పొందడానికి లేదు. అటువంటి పరిస్థితులలో సర్వీసెస్‌లో సమర్థులను వారికి తగినస్థానములో వుంచవలసి వుంటుంది. ఈ సందర్భంలో వేరే వివరించి

చెప్పనక్కర లేదు. ముఖ్యంగా స్వామి గారిని డి. యం. ఎస్. గా పెట్టడం చాలా పొరపాటు. ఆయనకు అన్యాయం చేశారని భావిస్తున్నాను. ఆయనకు మిత్రుడు కావచ్చు, నాకు కూడా వ్యతిరేకం ఏమీలేదు. హసన్ గారు చెప్పినటువంటి వాటితోనేను ఏకీభవించడం లేదు. చాలా తీవ్రమైన మాటలు హర్షించడం లేదు. కాకపోతే వేరే మార్గం వుంది, డైరక్టరేటును పేరలైజ్ చేయడం ఎందుకో అర్థం కావడం లేదు. మంత్రిగారు బాధ్యతలు అన్ని నా నెత్తి మీద పెట్టుకున్నానని అనవచ్చు. ప్రజాస్వామ్యములో ఏ ఒక్క మనిషి కూడా సంపూర్ణ విజ్ఞానం కలిగివున్నానని చెప్పుకోడానికి లేదు, ప్రజాస్వామ్యములో సమర్థులను ఎంకరేజ్ చేసి సేవా తత్పరతతో కృషి చేయవలసి వుంది. ఆ ధోరణి వుంచే నేను చెప్పే మాటలు విశ్వసిస్తారని అనుకుంటున్నాను. ఈ కార్యక్రమాలన్నింటిని వాస్తవమైన ప్రజా కార్యక్రమాలుగా తీర్చి దిద్దేందుకు మీ సంపూర్ణ సహాయ సహకారాలను అందించవలసిందిగా మీకు మీ ద్వారా మీరు ప్రాతినిధ్యం వహించే ప్రజానీకానికి విన్నవించుకుంటున్నానని రాజమల్లు గారు ముగించారు. ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే కీలకమైన డిపార్టుమెంటుకు ఆయన ఆధ్వర్యం వహిస్తున్నాడు, మామూలు విషయం గాదు, విమర్శ చేయాలనే దృక్పథముతో అనడం లేదు, తన కాలములో తాను బాధ్యత వహించి హయ్యర్ ఎగ్జిక్యూటివ్ గా వున్నప్పుడు తీర్చి దిద్ది ఆర్డరులో పెట్టే బ్రహ్మాండమైన అవకాశం రాజమల్లుగారికి వుంది. దానిని వారు నెరవేరుస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. సోమశేఖర్ (హిందూపూర్):—అధ్యక్షా, ఆరోగ్య శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన బడ్జెటును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. 41 కోట్లకు బడ్జెటు పెట్టారు, రాజ్యాంగం ప్రకారం 10 శాతం ఖర్చు పెట్టాలి. 4.85 శాతం మాత్రం ఖర్చు పెడుతున్నారు. దీనిలో రెండున్నర శాతం రెగ్యులర్ కు, ఒకటిన్నర శాతం ఫ్యామిలీ ప్లానింగుకు అంచే ఎట్లా రోగులను బాగుపరుస్తారు? మెడికల్ కాలేజీలను ఎట్లా అభివృద్ధి చేస్తారు? ప్రజా ఆరోగ్యం ఎట్లా బాగు పరుస్తారు? రాజ్యాంగం ప్రకారము వున్న 10 శాతం తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. పోతే డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్ చూస్తే చల్లపల్లి రాజా కాలము నుండి కంప్లీటుగా కొలాప్స్ అయింది. రాజమల్లుగారు వచ్చి ఒక సంవత్సరం అయింది, ఒక సంవత్సరములో నే బాగు చేయాలంటే కష్టం. బిగినింగు నుండి డాక్టిక్ స్టెప్స్ తీసుకొని హాస్పిటల్స్‌లో కన్సల్టేటివ్ కమిటీలు వేసి సలహాలు తీసుకొని కొంతవరకు బాగు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు మొత్తంపైన రూరల్ ఏరియా మొదలుకొని సిటి ఏరియా వరకు కావలసిన సౌకర్యాలు లేవు. ఉస్మానియా హాస్పిటల్ లో 1800 బెడ్స్ వున్నవి. కనీసం 8000 క్రింద వుంటారు, 1800 మందికి యిచ్చే ఆహారం, మందులు యీ 8000 మందికి పంచుతారు. వారు ఎట్లా బాగుపడతారు? వి. ఐ. పి. లకు ఎం. ఎల్, ఎ. లకు ఆఫీసర్లకు ట్రీట్ మెంటు విషయములో కొంత మర్యాద జరుగుతుంది. సామాన్యుడికి మాత్రం సక్రమంగా జరగడానికి అవకాశం లేదు. డాక్టర్లు ఏమీ చేయలేరు అందుకని ప్రైమరీ హెల్త్ సెంటర్సు నుండి తాలూకా హెడ్ క్వార్టర్సు వరకు

మొదట అభివృద్ధి చేయాలి. ప్రైమరీ హెల్తు సెంటర్సులో మూడు నాలుగు బెడ్స్ వుంటే లాభం లేదు, 30 బెడ్స్‌వరకు చేసి ఎక్స్‌రే ప్లాంటు ఆపరేషను సదుపాయాలు కలుగజేస్తే బాగుంటుంది. కదిరి మదరాసు నుండి పెద్ద తాలూకా, అక్కడ కూడా 30 బెడ్స్ హాస్పిటల్ వుంది, లక్ష జనాభాకు 30 బెడ్స్ అంటే కష్టం. లక్షల మందికి మందులు యివ్వాలంటే కష్టం. కాబట్టి దానిని తాలూకా హాస్పిటల్‌గా వృద్ధి చేయాలి. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్సులో కూడా కొన్ని చోట్ల ఆక్సిజన్ వుండదు, ఎక్సరే ప్లాంటు వుండదు, వంద బెడ్స్ వుంటే రూరల్ ఏరియాస్‌నుండి తాలూకాలనుండి రోగులు వస్తే ఎట్లా సరిపోతుంది ? కాబట్టి రీఆర్గనైజ్ చేయాలి, బడ్జెట్ యింప్రూవ్ చేయాలి. రూరల్ ఏరియాస్ నుండి సిటీ హెడ్ క్వార్టర్సువరకు రీఆర్గనైజ్ చేయకపోతే యిప్పుడున్న సౌకర్యాలు సరిపోవు రాయలసీమలో మెడికల్ కాలేజీలు కర్నూలులో తిరుపతిలో వున్నవి. తిరుపతిలో పోస్టుగ్రాడ్యుయేషన్ లేదు, కర్నూలులో చాలా సబ్జెక్ట్సులో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు లేవు. సుమారు పది వరకు వుంటాయి.

6-40 p.m. దర్మటాలజి, యస్. పి. యమ్. ఆర్తపెడిక్స్, ఇలాంటి పదిసబ్జక్ట్సుకు ఇక్కడ కోర్సులేదు. రాయలసీమ చాలా వెనుకబడిన ప్రాంతము, ఇక్కడకు హైదరాబాదు ట్రీట్ మెంటుకు రావాలంటె 150 రూపాయలు ఖర్చు అవుతుంది. కాబట్టి ఈ సబ్జక్టు అన్ని కర్నూలులో ఏర్పాటుచేయాలి. తిరుపతిలో అయితే దీనికయ్యే డబ్బు దేవస్థానం వారు ఇస్తారు, కర్నూలులో ఈ సబ్జక్టు ఓపన్ చేయాలి. కాన్సరు వస్తే కర్నూలునుంచి హైదరాబాదుకు రావాలి. లేకపోతె విశాఖపట్నం పోవాలి, ఈ కోబాల్టు ప్లాంటు కర్నూలులోలేదు. వైజాగులో, గుంటూరులో హైదరాబాదులో ఉంది. దీనివల్ల ఎనిమిదిలక్షలు. కర్నూలులో ఈ ప్లాంటు ఎందుకు పెట్టలేదు? ఎన్నో కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నారు. ఆక్కడి జనాభా ప్రకారంగా బెడ్ స్ట్రెంత్ పెంచాలి. ఆరు సూత్రాల పథకం ప్రకారంగా అన్ని ప్రాంతాలను సామానంగా చూడాలని ఉంది. కాబట్టి మంత్రిగారు ఇప్పుడయినా వెంటనే కర్నూలులో ఈ కోబాల్టు ప్లాంటు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ సబ్జక్టు అన్ని కర్నూలులో పెట్టాలి. పోస్టుగ్రాడ్యుయేటు కోర్సు కూడా కర్నూలులో ఓపన్ చేయాలి. ఇతర రాష్ట్రాలలో పి. జి. కోర్సులు చదువుకుని వచ్చి కర్నూలు, తిరుపతిలో పనిచేస్తున్నారు. పి. జి. కోర్సు కర్నూలులో ఓపన్ చేయాలి. బడ్జెట్ చూస్తే కర్నూలుకు చాలా తక్కువ. బడ్జెటు పెంచాలనే ప్రతిపాదన ప్రభుత్వంలో పెండింగులో ఉంది. తరువాత కర్నూలులో ఆక్సిజను, ఎక్స్‌రే ప్లాంట్లు లేక చాలామంది చనిపోతున్నారు. ఎక్స్‌రే ఆక్సిజను సకాలంలో సప్లయి కావడంలేదు. అంతేకాకుండా ఎలక్ట్రిసిటి ఆసుపత్రులలో ఆపరేషను థియేటర్లలో కట్ అవుతుంది. ఎట్టి పరిస్థితిలోను ఆసుపత్రులకు కరంటు ఆపుచేయరాదు. మంత్రులకు ఆపరేషను చేసినపుడు కూడా ఒకసారి కరంటు ఆఫ్ అయింది. ఇక సామాన్యుల మాట ఏమిటి? ఎల్లప్పుడు ఆసుపత్రులకు కరంటు ఉండాలి. కట్ కాకూడదు. తరువాత నిరుద్యోగ విషయం చూస్తే డాక్టర్సులో రెండు వేలమంది చిల్లరవరకు నిరుద్యోగులుగా ఉన్నారు. మిగతా రాష్ట్రాలతోపోలిస్తే మనరాష్ట్రంలో యితే నిరుద్యోగ డాక్టర్సు సంఖ్య ఎక్కువగా ఉంది. మన రాష్ట్రం నుంచి

డాక్టర్లు ఇతర రాష్ట్రాలకు పోయి చదువుకుందామంటే కేంద్ర ప్రభుత్వం పదిమంది వరకు పర్మిషను ఇవ్వలేదు. ఇతర రాష్ట్రాలకు పోయి చదువుకొని వస్తామంటే మనం ఎందుకు ఆపాలి? ఇతర దేశాలకు పోయి చదువుకునివచ్చి మన దేశంలో వారి ప్రావీణ్యతను చూపించడానికి వీలు కల్పించడానికి మనం కేంద్ర ప్రభుత్వానికి వ్రాయాలి. ఇంతవరకు పబ్లిక్ సర్వీస్ కమీషను కాల్ ఫర్ చేయలేదు. 145 మందిఉంటె 20 మందికి మాత్రం లిస్టువచ్చింది. అయిను సంవత్సరాలనుంచి అలాగే ఉంది. కాబట్టి పబ్లిక్ సర్వీస్ కమీషను కాల్ ఫర్ చేసి వారి సర్వీసెస్ రెగ్యులరైజు చేయాలి. వారు చెంచరరిగా ఉన్నారు. ప్రతి సంవత్సరం పబ్లిక్ సర్వీస్ కమీషను కాల్ ఫర్ చేయాలి. డి. యం. యస్. ఈ కార్యక్రమం అంతాచేయాలంటే కష్టం. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులో డి, యం. ఒ. లకు పవర్సు ఇచ్చి డాక్టర్సును ట్రాన్స్ఫర్ చే సేఅధికారం డి. ఎమ్. ఓ, లకు ఇవ్వాలి. తరువాత ఈ మెడిసిన్స్ విషయంలో చాలా అన్యాయం జరుగుతోంది. కంపెనీల నుంచి డైరెక్టర్ గా డి. యం. ఒ లకు మందులు వెడుతున్నాయి. అలాగ కాకుండా ప్రయిమరీ హెల్త్ సెంటరుకు తాలూకా ఆసుపత్రులకు డైరెక్టుగా కంపెనీ నుంచి మందులు సప్లయిఅవాలి. డి. యం. ఒ లకు డైరెక్టుగా మందులు కంపెనీ నుంచి పోతుంటే డాక్టర్సు ఈ ప్రయిమరీ హెల్త్ సెంటర్సుకు, తాలూకా ఆసుపత్రులకు సకాలంలో సప్లయి చేయకుండా ఆ మందులు అమ్ముకుంటున్నారు. కాబట్టి యీ మందులు కంపెనీనుంచి డైరెక్టుగా ప్రయిమరీ హెల్తు సెంటరుకు తాలూకా ఆసుపత్రులకు పోయేట్లుగా చూడాలి. ఇవన్ని దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకుని ఆరోగ్య శాఖను అభివృద్ధి చేయాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పము):—మిస్టర్ స్పీకర్, సర్, ఈనాడు మెడికల్ డిమాండు చూస్తే ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. వారు ప్రజాసేవే మా ధ్యేయం అన్నట్లుగా మానవసేవయే మాధ్యేయం మాకర్తవ్యం అని ఆరోగ్య మంత్రిగారు అంటున్నారు. ఇందులో At the rate of 25 paise will be collected for each new patient అన్నారు who has to collect it? Who will maintain the accounts. We are not in a position to understand. మాకు సమగ్ర రాష్ట్రం కావాలని అన్నారు. Government is also considering the adoption of a uniform policy of hospital stoppages in the two regions of the state. Charges are levied on the patients whose income is over Rs. 100/- for the treatment in the hospital even in general wards, for liveries medicines and operations etc., in the Andhra region. But in the Telangana region no charges are levied in the general wards irrespective of the income of the patients and even in the special rooms no charges are levied for operations and deliveries etc. యీ మాదిరిగా నోటు ఇచ్చారు. ఇంటిగేషను అంటె తెలంగాణాలో వంద రూ. లు ఆదాయం పైబడి వస్తే ఇన్కం సర్టిఫికేటు లేదు చార్జి చేయరు. ఆంధ్రలో వంద రూ.లు ఆదాయంపైబడి వస్తె వారు ఇన్కం సర్టిఫికేట్ ఇవ్వాలి చార్జిచేస్తారు. A man who works three hours a day he would be getting Rs. 100 per month ఇలాంటి బోగస్ సర్టిఫికెట్సు ఎక్కడమంచి తేవాలి? కాని What is the intention

of the Minister putting these things in his note.ఇలాంటి డిస్పారిటిస్ ఉన్న డిమాండు తెచ్చి ఆంధ్ర తెలంగాణా ఫీలింగ్సు.....

Sri K.Rajamallu;—This is only to remove the disparties between the two regions. Seperate systems exist in the two regions. We want to make it uniform. That is why it is mentioned there. I mentioned the two systems existing in the two regions. It is for the members to know about it.

Sri D. Venkatesham: What is the system adopted ?

Sri K. Rajamallu:—This will be removed and a uniform system will be introduced.

Sri D. Venkatesham:—The system which you are going to introduce is not mentioned in the para తరువాత ఆనరరి రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్సు అన్నారు. సంతోషం. ఇలాంటిడాక్టర్సుకు ఏవిధంగా వర్కు-వాల్యూయేట్ చేస్తారు? What is the work that is going to be fixed on those people? డాక్టర్సుకు ప్రయివేటు ప్రాక్టీసు ఉండరాదు ఆనరోరియం అన్నారు. దానికి ఒక పీక్-ము ఏమీ చెప్పలేదు. తరువాత లెప్రసి కంట్రోలు ప్రోగ్రాంఅన్నారు. కూకట్‌పల్లిలో 20బెడ్స్ అన్నారు. పది మంది ఒకచోట ఏ బస్‌స్టాపులోనో ఎక్కడో చేరితే అక్కడ యీ లెప్రసు చేరతారు. యీ లెప్రసు లేనిచోటులేదు. ఇరాడికేషనుకు ఏమి చేశారు. Why should you not fight with the Government, fight with the World Health Organisation and see this is eradicated. గొలిగుడా బస్‌స్టాపులో చూస్తే బిక్షమెత్తుకునే యీ లెప్రసు కనిపిస్తారు. అక్కడ చూస్తే తెలుస్తుంది. వారికి 20 బెడ్స్ అంటె సమాజంలో వారిని కూడ వారి ధర్మ అని వారిని వదలకుండా వారిని సమాజంలో అందరితో
6-50 p.m. సమానంగా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. చిత్తూరుజిల్లాలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది. బ్రిటిషు ప్రభుత్వంలో ఏమి చెసుకున్నామొ అది తప్ప స్వతంత్ర్యము వచ్చిన తరువాత ఇప్పటివరకు ఎటువంటి డెవలప్ మెంటు అక్కడ జరుపలేదని మనసు చేస్తున్నాను. ఇప్పుడున్నటువంటి స్టాపులో We are not evaluating the work done by each person who is under our control. ఈరోజున మనం ఫ్యామిలీ ప్లానింగు క్రింద కొన్ని కోట్లరూపాయలు ఖర్చు చెడుతున్నాం. What is the evaluation? Who is the evaluation authority to assess the work done by those people. అది మనం తెలుసుకొనడం లేదు. ఏదో పెట్టాం జరిగి పోతున్నదని చెబుతున్నాము. పైగా పేషంటుకు, స్టాఫ్‌కు కోఆర్డినేషను లేదు. For patients and staff there is no proper coordination. మిషనరి హాస్పిటల్సులో డైట్ ఇవ్వాడానికి రెస్పాన్సిబుల్ పిక్సు చేస్తారు. There will be some responsible person who will be kept in-charge to serve the food. ఇక్కడ పాలు, అన్నం కావలసిన వారిని రమ్మని ఆయా పిలుస్తుంది. పేషంటు లేవలేక వెళ్ళక పోతె వారికి ఉండదు. కాబట్టి రెస్పాన్సిబులు ఫిక్సు చేసిచేయాలి. My constituency Kuppam, is situated at the south end of Andhra Pradesh

దీనికి ఒక ప్రక్క మద్రాసు స్టేటు మరొకప్రక్క మైసూరు స్టేటు ఉంది. ఏ కడుపు నొప్పి వచ్చినా బెగుళూరు కాని మద్రాసు కాని పోవాలి. అక్కడున్నటువంటి వారికి గవర్నమెంటు డిస్పెన్సరీ లేదు. For the past 10 years, I have been request ting the Government to upgrade into taluk hospital dispensaries of 8 beds. ఆ 8 బెడ్ హాస్పిటలును కనీసం 30 బెడ్ హాస్పిటలుగా చేయమని అంటే So far the Government has not responded. నేను స్వామిగారితో చెప్పాను. బోర్డరు తాలూకాలను బ్యాక్‌వర్డు ఏరియా డెవలప్ మెంటు స్కీము క్రింద ఇన్‌క్లూడ్ చేస్తాము, తప్పకుండా మీకు వస్తుందని వారు చెప్పారు. కాని ఆ ఎస్యూరెన్సు ఎస్యూరెన్సులాగే ఉండిపోయింది. అదిమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. We, the people of this area are being given a step-motherly treat ment by the other State. If you want to go to district headquarters hospital, it is about 80 miles. కనీసం తాలూకా స్థాయిలో ఉన్న హాస్పిటల్సును, డిస్ట్రిక్టు స్థాయిలో ఉన్న హాస్పిటల్సును డెవలప్ చేయాలని మంత్రిగారి దృష్టికి తెస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ కె. రంగారావు (ఉయ్యూరు):—అధ్యక్షా, రాజమల్లుగారు వైద్య శాఖామాత్యులు అయిన వెంటనే సింహ ఘర్జన చేసారు. డి.ఎం.ఎస్‌ను సస్పెండు చేసారు. ముగ్గురు, నలుగురు మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్సును కూడా సస్పెండు చేసారు. ఒక సంవత్సరమైన తరువాత వారి మీద ఆరోపణలు నిరాధారమని తెలిసింది. వారి స్థానాలలో వారిని వేసారు, కాని రాఘవేంద్రరావుగారు నిరపరాధి అని తేలిన తరువాత కూడా వారికి పూర్వ పదవి ఇవ్వకపోవడం, పూర్వ అధికారాలు ఇవ్వకపోవడం అపరాధం కాదా ? అందువలన వారికి పూర్వ పదవిని, పూర్వ అధికారాలను ఇవ్వాలని కోరుతున్నాను: మంత్రిగారు అవినీతిని నిర్మూలిస్తామని అంటున్నారు. అది సాధ్యమయ్యే పని కాదు. భగవంతుడు కూడా అనేక అవతారాలు ఎత్తాడు రాక్షసత్వాన్ని నిర్మూలించడానికి. కాని ఆయన కొంతమంది రాక్షసులను హత మార్చాడు. ఆ విధంగా మన రాజమల్లు గారు కూడా కొంతమంది అవినీతిపరులను ఉద్యోగంనుంచి తొలగించవచ్చు కాని అవినీతిని మాత్రం వారు తొలగించలేరు. వారే కాదు ఎవరికీ సాధ్యమైనది కాదు. మన ప్రజలలో ఆర్థిక అసమానత్వం తొలగనిదే, ప్రజలలో నైతిక విలువలు పెంపొందనిదే వీటిని ఎట్లాగ సాధించుకోగలము. అవినీతి అన్ని లెవెల్సులోను ఉంది. అందువలన రాజమల్లుగారు దానిని గురించి ఏమీ విచారించ నక్కరలేదు. వారు చిత్తశుద్ధితో తమ డిపార్టుమెంటును అభివృద్ధి చేయాలని ఉంది. వారు కూడా ముఖ్యమంత్రి పేనల్‌లో ఉన్నారు. ఇప్పుడు కూడా ఆ అవకాశం వస్తుందేమోననే ఆకాంక్షతో వారు ఈ డిపార్టుమెంటును చాలా చిత్త శుద్ధితో చేస్తున్నారనే దానిలో నాకు అనుమానం లేదు. ప్రస్తుతం డి.ఎమ్.ఎస్ గారి ద్వారానే వారు విమర్శలకు గురి అవుతున్నారు. ఎంతోమంది గౌరవ సభ్యులు చెప్పినప్పటికిని, డిపార్టుమెంటును కలవరపెట్టినప్పటికిని వారిని ఆ పదవిలో ఎందుకు ఉంచుతున్నారో తెలియదు. ఈవేళ మధ్యాహ్నం 4 గంటలకు అసెంబ్లీ

ప్రారంభమైనది. ముఖ్యమంత్రిగారు వచ్చారు, మంత్రిగారు వచ్చారు, డెప్యూటీ సెక్రటరీగారు వచ్చారు. కాని డి.ఎమ్.ఎస్ గారు మాత్రం 4–45 గంటలకు ఇక్కడకు వచ్చారు. దీనినిబట్టి ఈ డిపార్టుమెంటు ఏ విధంగా నడుస్తున్నదో మనం అర్థం చేసుకోవచ్చు. వారు కాకినాడ మెడికల్ ఎన్ క్రోచ్‌మెన్స్ పరీక్షకు పేపర్లు సీలులేని కవరులో తీసుకొని వెళ్ళారు. అదే ఎవరైనా చేసి ఉంటే వారిని సస్పెండు చేసేవారు. మొన్న ఫిబ్రవరి 23 వ తేదీన గుంటూరులోకూడా మెడికల్ ఎగ్జామినేషన్స్ జరిగాయి. కొన్ని పేపర్లు వెల్లడి అయినాయి. దానికి ఆధారాలు ఉన్నాయి.చాలామంది 500, 1000 రు.లు పెట్టి ఆపేపర్సు కొన్నారు. క్రిందటిసారి కూడా వారు గుంటూరు వెళ్ళారు. ఈ సారి వారు అక్కడికి వెళ్ళారు. కర్నూలులో కూడా మెడికల్ కాలేజీ ఉందికదా అక్కడ కూడా ఎన్ క్రోచ్‌మెన్స్ ఎగ్జామినేషను ఉంది. అక్కడికి ఎందుకు వెళ్లడం లేదో తెలియడం లేదు. వారు ఎక్కడికి వెలితే అక్కడికి ఆవినీతిని కూడా తీసుకొని వెళుతున్నట్లు తెలుస్తున్నది. చాలామంది గౌరవసభ్యులు ఎక్సరేగురించి, మోడరన్ ఎక్విప్‌మెంటు గురించి చెప్పారు. ఈ నాడు హాస్పిటల్సులో డీసేచర్డు స్పిరిట్ దొరుకుతున్నదా? డాక్టర్సుకు దొరకడం లేదు, ప్రయివేటు హాస్పిటల్సులో దొరకడం లేదు, గవర్నమెంటు హాస్పిటల్సులో దొరకడం లేదు. ఇంజక్షను ఇవ్వాలంటే పరిశుభ్రం చేయాలి. లేకపోతే సెప్టిక్ అవుతుంది. కాబట్టి ఆ డీసేచర్డు స్పిరిట్ తప్పకుండా సప్లయి చేయాలని మనవిచేస్తున్నాను. మేము ఎక్సైజు డిపార్టుమెంటువారిని అడిగితే లైసెన్సు తెచ్చుకోండి మేము సప్లయి చేస్తాము అంటున్నారు. ఆ లైసెన్సు కొరకు విజయవాడో,బందరో తిరగాలి. వారు వచ్చినప్పుడల్లా పుస్తకం చూపించాలి. డాక్టర్సు తెచ్చుకునేది 5,6 లీటర్సు ఉంటుంది వారు వచ్చినప్పుడల్లా అకౌంట్సు చూపించాలి. వారి మామూళ్లు వారికి ఇవ్వాలి. అటువంటిదేమీ లేకుండా ప్రయివేటు డాక్టర్సుకు ఆ స్పిరిట్ సులభంగా దొరికేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ప్రెంచి పోలీస్ చేయడానికి వర్తకులు తీసుకొని వెళుతున్నారు. వారు ఉపయోగించడం లేదు. వారు క్రోగుడుకు, మత్తు పదార్థాలకు దుర్వినియోగం చేస్తున్నారు. నర్సులకు అలవెన్సులు పెంచామని అన్నారు. బాగానే ఉంది. ప్రస్తుతం నర్సులు ఎగ్జామినేషన్సుకు వరంగల్ నుంచి హైదరాబాద్ రావలసి ఉన్నది. వారికి టి.ఎలు ఇస్తున్నారు. అలాగే నర్సులు గుంటూరునుంచి ఎగ్జామినేషన్సుకు విశాఖపట్టణం వెళ్లాలి. 250 మైళ్ళ దూరం వుంది. కాని వారికి టి.ఎ ఇవ్వడంలేదు. కాబట్టి గుంటూరులోనే వారికి ఎగ్జామినేషన్సు పెట్టే ఏర్పాటు చేయాలి. ఎమ్ డి., ఎమ్.ఎస్., ఎగ్జామినేషన్సు నడపగల అవకాశాలు గుంటూరులో ఉన్నప్పుడు నర్సులకు విశాఖపట్టణంలో ఎగ్జామినేషన్సు పెట్టడం బాగుండలేదు. కాబట్టి వారికి గుంటూరులో ఎగ్జామినేషన్సు పెట్టాలి. మెడికల్ కాలేజీలో టీచింగు బాగుండటం లేదని, ప్రతి డాక్టరు విద్యార్థుల మీద అటెన్షను చేయడం లేదని, క్వాలిటీ తగ్గుతున్నదని అంటున్నారు. విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆశక్తి ఉన్నప్పుడు టీచర్సుకు కూడా నేర్పాలనే ఆకాంక్ష ఉంటుంది. మనం అడ్మిషను తగ్గించినందు వల్ల ఉపయోగం ఉండదు. మీరు చేయాలనుకుంటే ప్రయివేటు ప్రాక్టీసు స్టాప్ చేయండి. లేకపోతే టీచింగు కేడర్ ఒకటి పెట్టండి. వారి ప్రయివేటు ప్రాక్టీసు

ప్లాప్ చేయండి. వారి కాలం అంతా టీచింగుకు ఉపయోగించండి. ఆ విధంగా చేస్తే విద్యార్థులమీద ఎటన్షను పే చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ రకంగా వారి క్వాలిటీని ఇంప్రూవ్ చేయడానికి అవకాశం ఉంటుంది. సీనియర్ హవుస్ సర్జన్స్‌ను రాజమల్లుగారు వచ్చిన తర్వాత రద్దు చేశారు. ఎందువల్ల రద్దు చేశారో 7-00 p.m
తెలియదు. హవుస్ సర్జన్ ఒక సంవత్సరం కోర్స్. ఒక సంవత్సరంలో వారు అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు వెళ్లి శిక్షణ పొందాలంటే అవకాశం ఉండదు. కొన్ని స్పెషల్ డిపార్టుమెంట్స్‌లో వారు ట్రయినింగ్ పొందకుండా వారు వెళ్లవలసి వస్తుంది. వారిని గ్రామాలకు వెళ్ళి సేవ చేయమంటే కష్టము. సీనియర్ హవుస్‌సర్జన్ ఉంటే గవర్నమెంట్‌కు ఏమీ నష్టం లేదు. వారు 240 రూ 800 రూ. గవర్నమెంటుకు జీతం కడతారు. సీనియర్ హవుస్‌సర్జన్ ట్రయినింగ్ అయి ఉన్నట్లయితే వారు యితర రాష్ట్రాలకు వెళ్ళి ఎం.డి.యో, ఎం.ఎస్.యో, ఇతర పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీలు తీసుకోటానికి అవకాశం ఉంటుంది. సీనియర్ హవుస్ సర్జన్ చేసినవారు ఎం డి. ఎం.ఎస్. లకు ఎలెంట్ చేసుకొంటున్నారు. ఇపుడు ఆ విధంగా సంవత్సరానికి 500, 600 మంది పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలకు పోవటానికి అవకాశం లేకుండా పోయింది. అందువల్ల యీ సంవత్సరం ఎం.డి, ఎం ఎస్. డిగ్రీలకు చాలా వత్తిడి ఎక్కువ అయింది మంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించి, ఈ సీనియర్ హవుస్‌సర్జన్ పోస్టు మళ్లీ క్రియేట్ చేస్తారని ఆశిస్తున్నాను. ప్రయిమరీ హెల్త్ సెంటర్స్ సమితి కంట్రోలులో ఉన్నవి. సమితి కంట్రోలు అంటే – రాజకీయాలతో కూడుకొన్నది. వారు ఏ సమయంలో రమ్మంటే ఆ సమయంలో వెళ్ళాలి. వారికి అవసరం ఉన్నా, లేకపోయినా, జబ్బు ఉన్నా లేకపోయినా, సర్టిఫికేట్ యివ్వమంటే యివ్వాలి. పెన్షన్ కేసులు వచ్చినపుడు వారికి 40 ఏండ్లు ఉన్నా 60 ఏండ్లు ఉన్నవని సర్టిఫికేట్ యివ్వమంటే యివ్వవలసి ఉంటుంది. మొన్న 28 వ తేదీన చిన్న ఉదంతం జరిగింది. ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లో ఫామిలీ ప్లానింగ్ సెంటర్‌లో ఒక డాక్టర్ ఉన్నారు. ఆయన సమితి కంట్రోలులో లేడు అనుకొంటాను. ఆయనే డైరక్ట్‌గా నేరీ ట్రా చేయించు కొంటారు. కాని సమితి ప్రెసిడెంట్‌గారు సపరివారంగా వెళ్ళి ఆ డ్రగ్స్ అలమారా తాళం పెట్టటం, గది తాళం పెట్టడం డాక్టర్‌ను లోపలకు రానివ్వకుండా చేయటం, అవుట్ సైడ్ గేట్‌కు కూడ తాళం వేసి డాక్టర్‌ను రాకుండా చేయటం జరిగింది. అది మొన్న 28 వ తేదీ జరిగింది. దానికి కాల్ ఎటెన్షన్ మోమన్ తర్వాత ఇస్తాను. మనం డాక్టర్స్‌ను గ్రామాలకు వెళ్ళి సేవ చేయమంటాము. ఈ విధంగా డాక్టర్స్‌ను అగౌరవపరిస్తే అవమానపరిస్తే –ఎట్లా వెడతారు? వారికి పదుపా యాలు చేయటం సంగతి అటుంచి గ్రామాల్లో ఉన్న డాక్టర్సును యీ విధంగా దౌర్జన్య పరిస్తే, అగౌరవపరిస్తే – వారిని గ్రామాలకు పోయి ప్రజా సేవ చేయ మంటే ఎట్లా చేస్తారు? కాబట్టి పూర్తిగా ప్రెయిమరీ హెల్తు సెంటర్స్ డాక్టర్స్‌ను సమితి కంట్రోలునుండి తీసివేయాలని కోరుతున్నాను. జబ్బు ప్రధానంగా మనం పీల్చే గాలివల్ల, తినే ఆహారంవల్ల, త్రాగే నీరు వల్ల వస్తుంది. టి.బి. పేషంట్స్ చాలా మంది ఉన్నారు. వారికి హాస్పటల్స్ చాలా తక్కువ ఉన్నవి. మంగళగిరి టి.బి. హాస్పటల్‌లో వెయిటింగ్ లిస్ట్‌లో 100, 200 మంది ఉంటారు. అవన్నీ ఇన్‌ఫెక్షన్ కేసెస్. వారికి ఛాన్స్ వచ్చేటప్పటికి–ఆ 100,

200 మంది స్వర్గస్థులౌతారు. అటువంటి వారిని అడ్మిట్ చేసుకోకుండా ఊళ్లో తిరగనిస్తే వారు ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేస్తారు. హోటల్‌కు వెడతారు. అక్కడ ఏ గ్లాస్‌తోనో మంచినీరు త్రాగుతారు. అది ఇన్‌ఫెక్షస్ డిసీజ్ కాబట్టి ఆ గ్లాస్‌తో నీరు త్రాగేవారికి ఆ వ్యాధి తగలవచ్చు. వారు బజారులో ఉమ్మి వేస్తే, ఆ ఉమ్మి ఎండి పొడిగా అయి గాలిలోకి వెళ్ళి—అది యితరులు పీలిస్తే—ఆ వ్యాధి సోకే అవకాశం ఉంది. కాబట్టి వారందరిని హాస్పటల్‌లో అడ్మిట్ చేసుకొనే ప్రొవిజన్ లేనప్పుడు వారిని ఇండ్లలోనే ఉంచి, ప్రయివేట్ డాక్టర్స్‌కు కొద్దిగా కాంపెన్‌సేషన్ ఇచ్చి, వారిచేత వైద్యం చేయిస్తే బాగుంటుంది. ఆ కేస్ కనుక్కోవటం కష్టం కాదు. ప్రతి డాక్టర్‌కు తెలుసు. ఆ విధంగా వారు వారి ఇంటిదగ్గరే వైద్యం పొందె సదుపాయం కలుగజేయటానికి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. దోమల నిర్మూలనకు స్ప్రేయింగ్ చేస్తామన్నారు. అవి జంటనగరాలలో చేయిస్తే చచ్చిపోతాయిగాని, అవి ఎన్నో మైళ్ల నుండి వస్తాయి. ఆ అవకాశం లేకుండా ఉండటానికి నేను ఒక సూచన చేస్తున్నాను. మనుష్యులకు వేసక్టమీ, ట్యూబెక్టమీ, కాంట్రాసెప్టిక్ పిల్స్ ఉన్నవి. అలాగే దోమలలో ఫర్టిలిటీ లేకుండా, సంతానోత్పత్తి లేకుండా చేయటానికి డ్రగ్స్ ఏవైనా ఉన్నవేమో రిసర్చి చేయించవలసినదిగా కోరుతున్నాను. మలేరియా దోమల ద్వారా కలుగుతుందని, ఆ దోమలలో ఎనాఫలిస్ అనే రకం ఉన్నదని, దానివల్ల కలుగుతుందని సర్ పోలాండ్ రోస్ అనే ఆయన ఇక్కడ కనిపెట్టారు. ఆ విధంగా రాజమల్లు గారు రిసర్చి చేయించి దోమలలో ఫర్టిలిటీ తగ్గించే ఎడల—వారి పేరు చిరస్థాయిగా చరిత్రలో ఉండిపోతుంది. దానికి కొంత డబ్బు కేటాయించి, ఏ డ్రగ్ యూజ్ చేస్తే దాని ఫర్టిలిటీ తగ్గటానికి అవకాశం ఉన్నదో రిసర్చి చేయించాలని కోరుతున్నాను. ఫామిలీ ప్లానింగ్ సెంటర్స్ అన్నారు. నాలుగు ఎవార్డ్‌లు వచ్చినవి అన్నారు. దానికి మంత్రిగారిని అభినందించవలసినదే. కాని మనకు అసెంబ్లీ సీట్స్ 287 ఉంటే, ఇపుడు 289 సీట్లు అయినవి. రెండు సీట్లు ఎక్కువ అయినవి. ఈ ఫామిలీ ప్లానింగ్ వల్ల మనకు రెండు సీట్లు పెరిగాయా? ఈ ఫామిలీ ప్లానింగ్ అన్ని వర్గాలవారు చేయించుకొంటున్నారా? లేదా? చేయించుకోకపోతే దానికి కారణాలు ఏమిటి అన్నది మంత్రిగారు ఆలోచించాలి. అందరూ దానిని చేయించుకొంటే తప్ప యీ ఫామిలీ ప్లానింగ్ వల్ల ఏమీ ఉపయోగం ఉండదు. ఈ డబ్బు అంతా వృధా అవుతుంది. ఫుడ్ అడల్టరేషన్ అన్నారు. మా విలేజ్‌లో నేను వైద్యుడుగా ఉన్నాను కాబట్టి—నేను సర్ పంచ్‌గా ఉన్నప్పుడు ఫుడ్ యాక్టును పెట్టి దానిని అమలు పర్చాలని చూశాను. ఇపుడు శానిటరీ ఇన్స్‌పెక్టర్‌నే ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌గా ఎపాయింట్ చేశాము. ఇదివరకు పాలలో నీరు 50 పర్సెంట్ కలిపితే, యీయన వచ్చిన తర్వాత 60 పర్సెంట్, 70 పర్సెంట్ కలపటం అవుతున్నది. మామూళ్లు ఇవ్వనివాళ్లు ఉంటే ఒక కేసు ఇక్కడకు పంపారు. ఇక్కడ ఆ పాలలో 60 పర్సెంట్. 70 పర్సెంట్ నీళ్లు ఉన్నాయి అని అన్నారు. ఈ కల్తీ చేస్తే ఎట్లా అపుతాము? అడల్టరేషన్‌కు మనం నిర్వచనం ఏమి చెప్పాము? పాలకు ఇంత ఫేట్ కంటెంట్ ఉండాలి, ఇంతకంటె తక్కువ ఉంటే అడల్టరేషన్ అని అంటాము. ఎడిబుల్ అయిల్స్‌కు-వాటిలో ఏ కాంపొనెంట్ ఎంత ఉండాలి, ఏది ఎంత పర్సంటేజ్ ఉండాలి అన్నది నిర్వచనం

చెబితే తప్ప-రేపు ఎవరైన కేసు పెట్టినా కోర్టులో కేసు నిలవదు అని అనుకొంటున్నాను. ఎడిబుల్ ఆయిల్స్‌లో ఏ ఏ కాంపొనెంట్ ఉండాలో—అది డెఫినిషన్ చేయకపోతే అడల్ట రేషన్ కనుక్కోటం కష్టం. శానిటరి ఇన్స్‌పెక్టర్ ఫుడ్ ఇన్స్‌పెక్టర్ మూడు శాంపుల్స్ తీసుకొంటారు. ఒకటి పార్టీకి ఇస్తారు. ఒకటి ఆయన ఉంచుకొంటారు. ఒకటి హైదరాబాద్‌కు పంపుతారు. శాంపుల్స్ తీయగానే ఆ వ్యాపారి వెళ్ళి అతనికి లంచం ఇవ్వగానే అతడి దగ్గర ఉన్న శాంపిల్ మార్చివేస్తాడు వర్తకుడికి ఇచ్చిన శాంపుల్ మార్చివేస్తాడు. ఇక్కడకు మంచి క్వాలిటీ పంపుతాడు. అందువల్ల అడల్టరేషన్ అరికట్టలేము. మొబైల్ కోర్టు పెట్టి శాంపుల్స్ తీసి చూస్తే—దానికి మెజిస్ట్రేట్ ఉండాలి, ఫుడ్ ఎనాలిసిస్ చేసే వారు ఉండాలి. ఆ విధంగా మొబైల్ కోర్టు పెట్టి, సర్ ప్రయిజ్ విజిట్స్ గ్రామాలలో, టౌన్స్‌లో చేస్తే, స్క్వాడ్స్ ఏర్పాటుచేస్తే యీ అడల్ట రేషన్ చాలా తగ్గిపోతుంది. ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌ను ప్రతినెంత మాత్రమున అడల్ట రేషన్ తగ్గదు. ప్రతి వ్యాపారి పాలు అమ్ముకొనేవాడు—ఫలానా నెల ఇంత అని మామూళ్లు శానిటరి ఇన్స్‌పెక్టర్‌కు ఇస్తే అతడు శాంపుల్ తీయడు. ఒకవేళ తీసినా ముందరే చెబుతాడు, మంచి వస్తువువే శాంపుల్ తీస్తాడు. కాబట్టి అవినీతిని అరికట్టాలంటే స్పెషల్ స్క్వాడ్స్‌ను పెట్టాలి, మెజిస్ట్రేట్‌తో సహా మొబైల్ కోర్టు పెట్టి అక్కడికక్కడే ఎనాలిసిస్ చేయాలి, మంత్రిగారు ఇది కూడ ఆలోచించాలని కోరుతున్నాను. బెజవాడ చాలా వెనుకబడిన ప్రాంతం. ప్రభుత్వం ఏ సంస్థను కూడ కావాలని అక్కడ పెట్టినది లేదు. ఎదో పాలిటెక్నిక్‌ను ఉయ్యూరులో వద్దని తెన్ని పంపితే బెజవాడలో పెట్టారు. బెజవాడలో మెడికల్ కాలేజి పెట్టాలని—ఒక శుభ ముహూర్తాన స్వర్గీయ కళా వెంకటరావుగారు ఫౌండేషన్ స్టోన్ వేస్తే, ఒక ఆశుభముహూర్తాన ఇంకొక పెద్దమనిషి దానిని పీకేశారు. పి.వి.జి. రాజుగారు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గుణదల దగ్గర వంద ఎకరాలు భూమి కొని దానిని ఇంప్రూవ్ చేసి హాస్పటల్, కాలేజికి సరిపడె వృద్ధి చేయాలనుకొన్నారు. అది కూడ విరమించుకొన్నట్లు ఉంది. పాపులేషన్ ప్రకారం చూస్తే ఆంధ్ర ఏరియాకు ఇంకొక మెడికల్ కాలేజి అక్కడ అవసరము. అక్కడ మెడికల్ కాలేజిగాని, యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాని ఎస్టాబ్లిష్ చేస్తారని నేను అనుకొంటున్నాను. టెక్నలాజికల్ యూనివర్శిటీ మనం తెచ్చుకొన్నాము. మనం దానిని ఆదర్శప్రాయంగా పెట్టుకొన్నాము మదన్ మోహన్‌గారు టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు దాస్‌గారు టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ ఉన్నప్పుడు వారు అది ఏర్పాటు చేశారు. మన రాజమల్లుగారు కూడ—వారు ఆరోగ్యమంత్రిగా ఉన్నప్పుడు విజయవాడలో వంద ఎకరాల ఖాళీ స్థలాన్ని తీసుకొని-అక్కడ మెడిల్ కాలేజిని మెడికల్ సైన్సెస్ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ యీ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను,

(శ్రీ) కె. రాజమల్లు :—అధ్యక్షా. గౌరవ సభ్యులు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రభుత్వం తీసుకొన్న వైద్య సదుపాయాలు సరిపోవడం లేదని, 7-10 p. m.

దానికి సరిపోయే బడ్జెట్ ప్రొవిజన్ కూడ లేదని చెప్పడం జరిగింది. ఆస్పత్రులలో డాక్టర్స్ యొక్క బిహేవియర్ గురించి కూడ చాల మంది ఆందోళన వ్యక్తపరిచారు. కొన్ని చోట్ల ఆస్పత్రులలో పేదలకు సక్రమంగా మందులు యివ్వడం జరగలేదని చెప్పడం జరిగింది. ఒక విధమైన నిరాశ నిస్పృహ ఈ డిపార్టుమెంట్‌లో వచ్చినది. ముఖ్యంగా డాక్టరులకు సంబంధించి. అన్నారు. ప్రభుత్వం వైపు నుంచి ప్రజల ఆరోగ్యాన్ని వీలైనంత ఎక్కువ సంఖ్యలో కాపాడాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతున్నది. ఒక విషయంలో సభ్యులతో ఏకీభవిస్తున్నాను. ఏదైతే డబ్బు కేటాయించబడిందో అది సరిపోదని మనవి చేస్తున్నాను. నేను యితర దేశాలలో కూడ ఈ వ్యవహారం ఎలా యున్నది, ఏ సిద్ధాంతాల మీద ఏ పద్ధతిలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి వారు తీసుకొనే చర్యలు ఏమిటి, వారు ఉన్న బడ్జెట్‌లో ఏ పర్సంటేజ్ కేటాయింపు చేయడం జరుగుతున్నది అని తెలుసుకోడానికి ప్రయత్నం చేశాను. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు, కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలు. అభివృద్ధి చెందిన దేశాలతో కంపేర్ చేసుకోడానికి వీలు లేదు. యు. కె లో 60% of the total expenditure of Government ఉన్నది నేను వేరే కొంతమందితో తెలుసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం యొక్క మొత్తం బడ్జెట్ ఎంత యున్నదో అంత మొత్తం కేవలం ఆరోగ్యానికి ఖర్చు పెట్టం జరుగుతున్నది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆసియా ఖండంలో— టర్కీ తీసుకుందాము. టర్కీ దేశంలో మొత్తం 3,50,000 జనాభా. వారు కూడ ప్రయత్నం చేస్తున్నారు ఏ మాదిరిగా మనం ప్రయత్నాలు చేస్తున్నామో. ఈ అభివృద్ధి చెందుతున్న దేశాలు కూడ యించుమించుగా అదే పద్ధతి మీదనే ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. కాని అంత మనం అందుకోలేము. మనకు ఉన్న వనరులు, డబ్బును దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేసుకుంటున్నాము. సంపూర్ణంగా అందరికి అందుబాటులో ఉన్నదని యింతవరకు చెప్పలేదు. చెప్పను కూడ. గత సంవత్సరంలో ఏమైనా అభివృద్ధి సాధించామా లేదా అనే విషయానికి వచ్చినప్పుడు యిక్కడ రాజధానిలో కొన్ని ఆస్పత్రులు, వైజాగ్, గుంటూరు, కర్నూలు, ముఖ్యమైన కేంద్రాలలో అభివృద్ధి చేసిన మాట నిజమే. గొప్ప అభివృద్ధి అని చెప్పుకోడానికి వీలు లేదు. మన యొక్క ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఏ మేరకు యిమీడియేట్‌గా చేయవలసి యున్నదో అది చేయడం జరిగింది ఉస్మానియా ఆస్పత్రిలో 1,049 బెడ్స్ ఉన్నాయి. 1974 లో పేయింగ్ వార్డ్సు 100 పడకలు పెంచడం జరిగింది. కొన్ని ఐ.సి.సి. యూనిట్స్ పెంచాము. కోరోనరి యూనిట్ సూపర్ స్పెషాలిటికి సంబంధించినవి నాల్గు పడకలు పెంచాము. గాంధి ఆస్పత్రిలో కూడ ఐ. సి. సి. యూనిట్‌కు సంబంధించినవి 4 బెడ్స్ సూపర్ స్పెషాలిటి పెంచడం జరిగింది. వైజాగ్ ఆస్పత్రిలో 4 బెడ్స్ పెంచడం జరిగింది. కాకినాడ ఆస్పత్రిలో నాలుగు బెడ్స్
7-10 p. m. పెంచడం జరిగింది. శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినారు. ఈ రోజు మనం వేరే ఎక్కడెక్కడికో పోవలసి వస్తున్నది, ఎందుకు సూపర్ స్పెషాలిటీస్ అభివృద్ధి చేసుకోకూడదు అని చెప్పినారు. వారు చెప్పిన మాట నిజమే

Percentage of patients' attendance was very little.

బట్టి, లేబర్ వీరియా ఉంటే అక్కడ డబ్బును దృష్టిలో పెట్టుకొని ఆదనంగా పెంచుకోవాలి అంటే 30 కంటె ఎక్కువ పెట్టడం పెద్ద పని కాదు. అవసరం అయ్యేది ఉంటే 40, 50 బెడ్స్ పెంచడానికి కూడ తీర్మానం చేసుకోవడం జరిగింది.

7-20 p. m. తాలూకా లెవెలు లోని హాస్పిటల్స్, జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్, రాజధానిలోఉన్న హాస్పిటల్స్, వైజాకులోని హాస్పిటల్స్-వీటన్నిటికీ కలిపి రికరింగు అండ్ నాన్ రికరింగు ఎక్స్‌పెండిచర్ యించుమించు 15 కోట్ల రూపాయలవుతున్నది. బిల్డింగ్సు మాట వదలివెట్టి ఇంత అవుతున్నది. ఇంకా బిల్డింగ్సు మున్నగు వాటికి 40 కోట్ల రూపాయలపుతున్నది. ఇంత డబ్బు ఆదనంగా అవుతున్నది. డబ్బు ఎక్కువ అవుతున్నదని మేము వెనకకు పోయేది లేదు. ఫేజ్డ్ ప్రోగ్రామ్ లో చేకవ్ చేయాలనే ఆలోచన చేశాము. కొన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో హాస్పిటల్స్‌కు బిల్డింగ్స్ లేనేలేవు. ఒంగోలు, చిత్తూరు ఇంకా మూడు నాలుగు చోట్ల బిల్డింగ్స్ లేవు. క్రొత్తగా బిల్డింగ్స్ కట్టడానికి ఉత్తరువులు జారీ చేశాము, కట్టబోతున్నారు. గ్రామీణ ప్రాంతాలను కూడా నెగ్లెక్టు చేయడం లేదని మనవి చేస్తున్నాను. పి. హెచ్. సి. లలో యీ డాక్టరులకు ఆదనంగా ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండడానికి వీలుగా క్రొత్తగా కొంత మంది డాక్టర్లు రూరల్ వీరియాప్‌కు వలంటరీ డాక్టర్స్‌గా వెళ్ళడం కూడా జరిగింది. ఇట్లా చేయాలనేది కేవలం నా ఆలోచన కాదు. The whole credit should go to the Assistant Civil Surgeon's Association and Civil Surgeon's Association. వారు ఒక పథకం తయారుచేసి మొత్తం మెడికల్ గ్రాడ్యుయేట్స్‌తో కూర్చుని మాట్లాడి-ఏవిధంగా వారికి వసతులు కల్పించాలి, ఏదైనా సహాయం ఇస్తే కాగుంటుందా, ఎట్లా యివ్వాలనేది వారే వారి దగ్గరకు వచ్చి యిదిగో యీ స్కీము ఉన్నది, దీనివల్ల ప్రభుత్వానికి కూడా ఎక్కువ బరువు ఉండదు అని చెప్పడం జరిగింది. That is only in order to make each and every Doctor to get himself established there. It is not a salary at all. అతను ఆ ప్రాంతంలో ఎస్టాబ్లిష్ కావాలని ఈ సహకారం చేస్తున్నాము. 400 రూపాయల జీతం, వంద రూపాయల మందులు యిస్తాము. మొదటి సంవత్సరం యిట్లా యిస్తాము అతను సక్రమంగా పనిచేస్తున్నాడా లేదా అనేది కలెక్టరు చాన్ చేస్తుంటాడు. చాలా మంది పెద్దవారు యీ స్కీము కాగుందని చెప్పడం జరిగింది. శ్రీరాములుగారు 400 రూపాయలు ఎక్కడ సరిపోతుంది అంటే ఇది కేవలం వారికి సరిపోయే విషయం కాదు. ఇంకా చాలా మంది ఉన్నారు. 80 పర్సంటు మందికి మనం ఏమి యిస్తున్నాము. They are keeping quiet. We are not doing anything at all. వారి కాళ్ళమీద వారు నిలబడడానికి, ప్రయివేటు ప్రాక్టీసు ఎస్టాబ్లిష్ చేసుకోడానికి యీ సహకారం కలుగచేశాము. రెండు ఎస్సెన్షియల్ సర్వీసులు వారు హెల్త్ సెక్రటరీతో మా,

వాతోను మాట్లాడి, వారు పెట్టిన స్కీమునే మేము ఒప్పుకోవడం జరిగింది. అందులో మేము ఏమీ మార్చలేదు. మేము పది రూపాయలు కూడా తగ్గించ లేదు. 40–50 లక్షల రూపాయలైతే అయిందని అంగీకరించాము. బీద ప్రజ లకు డాక్టరులు అందుబాటులో ఉంటారనే దృష్టితో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఇందులో వారిని చిన్నచూపు చూడడమనేదిమీ లేదు. స్టేటుజ్యాంకు ప్యూను కంటే జీతం తక్కువ అనుకుంటే అట్లా పోల్చుకోకూడదని మనవి చేస్తు న్నాను. ఈ స్కీమువారు స్వీకరించారు, త్వరలో అమలుచేయబోతున్నాము. ఏ ప్రాంతంలో చూచినా— పి. హెచ్. సి లు పెట్టినా, పదిమైళ్ళ దూరంలోని ఇంటీరియర్ ప్లేసులలోనికీ, డ్రౌటు ఏరియాలోనికీ ఎవ్వరూ వెళ్ళడంలేదు. వారు పోరు, ఎవ్వరినీ పోనివ్వరు. అక్కడి ప్రజలను, ఎం. ఎల్. ఏలనూ, సమితి ప్రసి డెంట్లను, సర్పంచీలను అందరినీ అడిగి ఎక్కడవారిని లొకేట్ చేస్తే బాగుంటుం దనేది ఆలోచించి, పి. హెచ్. సి. లున్నచోట యింకొక రెండు ప్రాంతాలతో పెట్టితే మొత్తం పి. హెచ్. సి. ఏరియా కవర్ అవుతుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. దీనియందు నాకు సంపూర్ణంగా విస్వాసము ఉన్నది. రెండు ఎస్సోసియేషన్సువారూ కలిసి ఈ స్కీము మాముందు పెట్టారు కాబట్టి దీనివల్ల ప్రజలకు లాభం కలగడమే కాకుండా నిరుద్యోగులయిన డాక్టరు లకు కూడా మంచి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

ఎక్స్–రే ఎక్విప్‌మెంటు విషయం వున్నది. మొన్న యిక్కడ సభ్యులు మాట్లాడిన తరువాత అసలు దీని పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోడానికి నేను ప్రయత్నం చేశాను. దీనికి ఒక పెద్ద కథ వున్నది. డాక్టరుల మీద నెపం పెట్ట డం కూడా సరైనది కాదని నేను తెలుసుకోవడం జరిగింది. నిజం చెప్పడంకూడా మంచిదే. శ్రీరాములుగారు నామీద ప్రేమతో నేను లొంగరపడ్డానని, యిటు వంటివి చెప్పవద్దని చెబుతూవుంటారు. ఈ సందర్భంలో నాకొక పద్యం జ్ఞాపకా నికి వస్తున్నది.

శ్రీ ఎం. శ్రీరాములు:— నేను రియాలిటీస్ చెప్పాను.

శ్రీ కె. రాజమల్లు:— ఎప్పటికెయ్యది ప్రస్తుత
మప్పటి కామాటలాడి
నొప్పింపక తానొవ్వక
తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ అనే

పద్యం ఉన్నది. ఇదంతా బూర్జువా వ్యవహారం. ఇది నాకు సరిపడదు.

శ్రీ ఎ. శ్రీరాములు:— అది మంత్రిగారు ఫాలో కాకూడదు, ఫాలో కావడానికి ప్రయత్నం చేయకూడదని చెబుతున్నాను.

శ్రీ కె. రాజమల్లు:—నేనది ఫాలోకాను. ఎక్స్–రే ప్లాంట్సుకు సంబంధించి వైజాగులో వుంది, వరంగల్లులో వుంది తాలూకా ప్రాంతాలలో కూడా ఉన్నాయి. ఇది సప్లయి చేయడానికి మొత్తం దేశంలో మూడు కంపెనీలు వున్నాయి. అవి కూడా ఫారిన్ కొలాబొరేషనుతో వున్న కంపెనీలు. సీమన్స్

కు వెళ్ళి జర్మన్ కొలాబొరేషను ఇంటర్నేషనల్ ఫుజరల్ ఎలక్ట్రికల్ కంపెనీస్ ను ఇంకొకటి ఎన్. ఎ. కొలాబొరేషను జపాన్ కంపెనీని వాళ్ళలాకాలం ట్రీటు కొట్టారు. ఫ్రెంచ్ ఫిజిషియన్ స్పెషలిస్ట్ వచ్చి ఇం చేసి మొత్తం దేశంలో వారు చికిత్సించి ఇంజనీర్స్ ను తెప్పించాలి. It is not a problem of our own State. It is a problem of all the States in the country. The big problem was brought to the notice of the Government of India also. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏమీ చేస్తున్నదో ఇప్పటి వరకూ ఏమీ సమాచారం రాలేదు. నాకు తెలుసుకోవాలని ఉన్నది. వీళ్ళు ఇప్పుడు ఇంజనీర్స్ ను పెట్టారు. ఒకప్పుడు మదరాసుకో, ఢిల్లీకో వెళ్ళితే బొంబాయిలో ఉంటారు. ఇప్పుడు ఇలా కాకుండా ప్రతి రోజూ ఒక్కరైనా వస్తే వారు వస్తారు. గవర్నరు పేరిస్తే రాసిన వెంటనే ఇచ్చినట్లయితే ఇంకా బాగుంటుంది. ఇప్పుడు ఇంచార్జి, పర్టిక్యులర్ ఇంటరెస్టులున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఇస్తున్నారు. మీద పడిపోవడం కాకుండా ఇంకా ఎక్కువ మందికి చెల్లిస్తే బాగుంటుంది. ఇవాళ ఉన్న వీళ్ళందరూ ఎప్పుడు పోతారో, మనకు ఇవ్వాల్సిన సీనియారిటీ కూడా ఎంతకాలం ఉంటుందో అని ఇవ్వడం లేదు. అది రూల్సులో లేకపోవడం వల్ల ఇవ్వడం లేదు. ఇవ్వాలి. ఇవ్వకపోతే ఇంజనీర్లు ఎందుకు ఉద్యోగాలు మానివేస్తారు? ఇవ్వకపోవడం వల్ల ఇంజనీర్లు ఉద్యోగాలు మానివేస్తారు. ఇవ్వాలి. ఇవ్వకపోతే

prompt repairs and replacements." The Committee felt that the Minister would have done well, if only he had taken prompt action on the various representations and suggestions made to him by this profession to ensure prompt functioning of this apparatus. The attempt to malign doctors is in no way helpful to the public cause."

[illegible] This problem is not confined to one State. It is there all over the country. [illegible] That company is there in existence. [illegible] ఎగ్జిస్టెన్సులో లేదు. అగ్రికల్చరల్ మెషిన్ను తయారు చేసే వారుదీనిని [illegible] తయారు చేయడం మానేశారు.

[illegible] :[illegible] He never convened the meeting of the Committee. He placed orders with the blacklisted companies. The then Director of Medical Services was responsible for this. The Committee was never convened and orders were placed with the blacklisted company and worthless equipment was purchased at the tag end of the year. This was brought to the notice of the Minister.

శ్రీ కె. రాజయ్యలు :—అది నిజమే. మొత్తం మీద [illegible] వున్నదో—నాకు చాలా విషయాలు చెప్పారు. On the floor of the House, I do not think it is right on my part, [illegible] Actually I have addressed a letter to the Government of India. [illegible]

[illegible]

[illegible] What is the relation between the two?

[illegible] డాక్టర్లు ఎన్ని [illegible] చెప్పారు. [illegible] అదే నిజమైతే [illegible]

యిన్ని రోజులనుంచి ఏ లెవెలులో పెండింగుగా వుంది? డి.ఎం.ఎస్. లెవెలా లేక సెక్రటేరియటు లెవెలా?

(శ్రీ) కె. రాజమల్లు :—వారికి వ్రాయడం, యాక్షను తీసుకోవడం కూడా జరిగింది. ఒకటి రెండు కాదు. హాస్పిటల్సుకు సంబంధించి ఔటాఫ్ ఆర్డరులో వున్న ఎక్స్-రే ప్లాంట్సు అన్నిటినీ రిపేరు చేయడానికి ఒక సెల్ క్రియేట్ చేయిద్దామనుకుంటున్నాను. ఇంజనీర్సును ఎప్పాయింటు చేద్దామనుకున్నాను ఇంజనీరును మనం పెట్టుకున్నా లాభంలేదు. మళ్లా వారినే పిలిపించాలని అన్నారు వారు. మన టెక్నీషియన్సు వారి దగ్గర ట్రెయినింగు తీసుకోడానికి అవకాశం కల్పించుకోడానికి ఏమైనా చేస్తే బాగుంటుంది కానీ లేకపోతే లాభం లేదని.....

(శ్రీమతి) జె ఈశ్వరీబాయి :— ప్రయివేటు డాక్టర్సు దగ్గర నడిచేసి హాస్పిటల్సుతో చెడిపోవడానికి కారణమేమిటి?

(శ్రీ) కె. రాజమల్లు :—ప్రయివేటువారి దగ్గరివి ఎన్ని పడుకున్నాయో లెక్కలు లేవు. మన దగ్గర కూడా అన్నిచోట్లా పాడు కాలేదు. కొన్నిచోట్ల పాడైనాయి. కొన్నిచోట్ల పని చేస్తున్నాయి.

(శ్రీ) ఎ. (శ్రీ)రాములు :— ప్రయివేటువారికి బాగా పని చేస్తున్నాయి కాబట్టి ఎక్స్‌రే, ఇ. సి. జి. యిటువంటివాటికి ఒక మెడికల్ కార్పొరేషను పెట్టిస్తే బాగుంటుందేమో. పని చేయని మిషనరీ పెట్టుకుని అనవసరంగా బాధపడటం ఎందుకు?

Sri Syed Hasan :— In view of the statement read out by Hon. friend just now and also by me in the morning, will the Minister like to change his statement made earlier in the Assembly? The Association made a statement contradicting the Minister's statement made in the Assembly that it was due to red-tapism.

Sri K, Rajamallu :—Let me conclude my speech, I said on that day also, It was misreported, I said that some of the technicians, not the Doctors, What have the Doctors to do with that? I do not know how it was published.

టెక్నాలాజికల్ - ఫారిన్ ఫరమ్సును తీసేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనికి ప్రత్యేకమైన శ్రద్ధ వహించి చేయాలి, అనేక మెషీన్సు ఐడిల్‌గా వున్నాయి కాబట్టి నేను తగిన శ్రద్ధ తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

ఎడల్టేర్షను గురించి మాట్లాడారు. ఎడల్టేర్షను - విజిలెన్సు సెల్ ఏర్పాటు చేసిన తరువాత ఎటువంటి ఫలితాలూ రాలేదని చెప్పడం జరిగింది. అది న్యాయం కాదు. ఎడల్టేర్షను-విజిలెన్సు సెల్ ఏర్పడిన తరువాత సక్రమమైన పని జరిగింది. పోలీసు అధికారిని వేశాము. విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్సు స్క్రమంగా జరగాలని భావించాము. జరుగుతున్నది. టెక్నికల్ మాన్ కాదు. ఆయనను ఎందుకు వేశారనడం కూడా సరైనది కాదు. ఎడల్టేర్షనుకు సంబం

ధించి - అందరూ మనుషులే. మీసా క్రింది అరెస్టు చేయడం, దీనిమీద కాంప్లెయిన్ జరిగిన మాట వాస్తవమే. చిన్న వ్యాపారులను కూడా పట్టుకోవడం జరిగింది. చిన్న వ్యాపారస్థులను, రిటయిలర్సును బాధపెట్టడం మంచిది కాదు. ముఖ్యమైన ఉత్పత్తి కేంద్రాలను పట్టుకోవాలి, వారికి శిక్షలు వేయాలి అని చెప్పడం జరుగుతున్నది. పెద్ద పెద్ద వారిని, ముఖ్యులను మీసా క్రింద అరెస్టు చేశారు కాని చిన్న చిన్న వారిని ఎక్కడా జైలులో పెట్టలేదు. వారిలో కూడా ఒక విధమైన పరివర్తన వచ్చిందని నేను భావిస్తున్నాను. ఎడల్టేషను గురించి వ్యాపారస్థులలో ఒక విధమైన భయం వచ్చింది, అజాగ్రత్తగా వుంటే మళ్ళా ఎడల్టేషను వస్తుందని కొంతమంది చెబుతున్నారు. కాని నాకు విశ్వాసం వున్నది. మన రాష్ట్రంలో పెద్ద మార్పు వచ్చింది.

Sri Syed Hasan :—What change have you brought! Only small merchants have been booked, leaving all the big ones who were involved in oil adulteration, etc. No action has been taken against the big Oil Mills.

Sri K. Rajamallu:—You do not know the people who were arrested. How many people we will arrest. They are also human beings. Big people are not in big number. They were arrested under MISA. Will this go on indefinitely. Do the others not take a lesson from what was happening in the society ?

Sri Syed Hasan :—Do you mean to say that there is no adulteration.

Sri K. Rajamallu :—Yes. there is no adulteration.

Sri Syed Hasan :—It is a complete lie.

(శ్రీ) కె. రాజమల్లు :—హాస్పిటల్స్‌లో డైట్ గురించి మాట్లాడారు. ఆ విషయమై కూడా ఆలోచిస్తున్నాము. అనేక కంప్లయింట్స్ వస్తున్నాయి. ఇచ్చే కొద్ది డైట్ ఐనప్పటికి రోగులకు అందడం లేదని చెప్పడం జరిగింది. డైట్ విషయమై ప్రస్తుతం ఉన్న పద్ధతిని మార్చి ఒక్కొక్క పేషెంటుకు ఎంత ఏర్పాటు చేసామో దానిని పేషెంటుకే ఇచ్చినట్లయితే సరిపోతుందేమో, అతడే భోజనం ఏర్పాటు చేసుకుంటాడేమో అని ఒక ఆలోచన ఉంది. లేక ఒక కాంటీన్ మాదిరి పెట్టి ఎన్ని కాలరీలు, విటమిన్లు వుండాలో ఆ విధంగా హైజినిక్‌గా తయారు చేయించి ఇవ్వాలా—

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—ఇప్పుడు తింటున్న లంచాలు చాలక ఇదికూడా కలుపుకుని తింటారు.

Sri V. Srikrishna :—A patient cannot have his own food, when he is in the Hospital.

(శ్రీ) కె. రాజమల్లు :—నేను ఎందుకుకొరకు అంటున్నానంటే It is not a final decision—nothing is final. కంప్లయింట్స్ ఉన్నాయి. బండి రోగి వద్దకు పోయేసరికి మటన్ ఉండదు. ఎగ్స్ ఉండవు. ఫ్రూట్స్ ఉండవు—ఈ రకంగా కంప్లయింట్స్ ఉన్నాయి. By doing what we can improve the

conditions. By what method it really reaches the patients, that we have to see. Why not we do something which is good for many of the patients. ఎట్లా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాము. మాకు గౌరవ సభ్యులు సలహాలు కావాలి. ఈ కేసీపీ అనిపిస్తుందంటే వైట్ వాయ్ క్లీనింగ్ మిస్తే

శ్రీ వడ్డా సత్యనారాయణ :—రోగి ఎక్కడ వండుకుంటాడు? అట్లా చేస్తే హాస్పటల్సు అన్నీ కిచెన్స్ క్రింద తయారై పోతాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సూపర్‌విజన్ గట్టిగా ఉండాలి. సడెన్‌గా విజిట్స్ చేయాలి. ఫారిన్ వారు నడిపించేటప్పుడు రెండు గుడ్లు, ఒక బాటిల్ మిల్క్ దొరికేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అంతా ఎడ్జస్ట్‌మెంట్ చేసుకుంటూ వస్తూ దొరకుండా చేస్తున్నారు. డబ్బు ఇస్తే ఎక్కడ వండుకుంటాడు? పేషెంటువద్ద మనిషి ఉండడానికి లేదు. మధ్యాహ్నం పూట ఉండాల్సి అందువల్ల అటువంటి మాటలు చెప్పకండి. హాస్పటల్సు మేనేజిమెంట్‌పై [illegible] తీసుకురండి. సిన్సియారిటీని పెట్టండి. అటువంటివి చేయాలి. [illegible] ఇవ్వాలి. అయితే అటువంటి [illegible]

శ్రీ వి. కృష్ణ :—చేయవచ్చు. అ విధంగా మాత్రం చేయవద్దు. ఆర్డర్ మరింత పెద్ద సమస్యగా తయారవుతుంది. కాంట్రాక్టర్లకు ఇచ్చే పద్ధతి వదిలి వేయండి. It is a source of corruption and corrupt practices in supplying diet. ఇందులో కొల్యూషన్ ఉంటోంది. ప్రభుత్వమే కొని చెక్ ఉండాలి. గుంటూరులో చెక్ చేసే మిల్క్ వాన్‌లో హాస్పటల్సు సరుకు దొరికింది. కాంట్రాక్టును లోపలికి ఎంటర్ కాకుండా చేయండి.

శ్రీ ఎమ్. గిరెడ్డి :—మీంకతిగారికి [illegible] ఆలోచన వచ్చింది. పబ్లిక్‌లో ఎవరికైనా జబ్బుచేస్తే వైద్యానికి డబ్బు ఇస్తారు. వైట్‌కుష్ఠు వస్తే దగ్గిర చేర్చుకోకుండా చేస్తున్నారు కదా.

శ్రీ కె. రాజమల్లు :—అదేమి కాదు. గుంటూరు మెడికల్ హాస్పటల్సుకు తక్కువ వస్తే కేటాయించామని చెప్పారు. అవసరాన్నిబట్టి మీ తరపు నుండి ఎంత ఉండాలో దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతుంది. ప్రతి హాస్పటల్‌కు ఎంత ఎలాట్ చేసినది ఫిగర్స్ ఇస్తాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—అక్కర లేదు. తక్కువగానే ఉంది. మాకు తెలుసు.

శ్రీ కె. రాజమల్లు :—పోయిన సారి 82 కోట్లు అయితే నేడు 1 కోట్ల పెంచాము. హాస్పటల్సులో డైట్స్ గురించి లినెన్స్ గురించి పెంచాం. ధరలు కూడా పెరిగాయి.

శ్రీ ఎ. శ్రీరాములు :—ధరలు పెరిగాయి. [illegible] పెంచాలి.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—మొత్తం మెడికల్ డిమాండు మీద కాకుండా మందుల కొరకు రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల జనాభాకు ఎంత కేటాయించారు?

(శ్రీ ఎ. శ్రీరాములు :—డ్రగ్స్ మీద ఎంత ఖర్చు చేస్తున్నది బడ్జెటులో ఎక్కడా లేదు. ఒకసారి చూడండి.

Sri A, Sreeramulu:—Officers are there. Let them give this information.

Sri K. Rajamallu:—I am sorry, it is not available here.

Sri A. Sreeramulu:—A very useful and vital information as to the money spent on drugs is not available.

(శ్రీ కె. రాజమల్లు :—ఇప్పుడెక్కడ దొరుకుతుంది? జనాభా బేసిస్ మీద మెడికల్ సీట్స్ ఉన్నాయా? లేదు. ఇప్పటికే ఎక్కువ ఉండడంవల్ల వాటిని సక్రమంగా సర్దుబాటు చేసుకోలేకపోతున్నాం. చాలామంది సభ్యులు కూడా చెప్పారు.

90 వేల రూపాయలు ఖర్చు పెట్టి తరువాత కూడా కొంతమంది డాక్టర్సును బయటికి పంపవలసి వస్తుంది. వంద మంది డాక్టర్లను తగ్గిస్తే కోటి రూపాయలు మిగులుతాయి. ఆ డబ్బుతో పల్లెటూర్లలో సౌకర్యం కలిగించవచ్చు. ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత కూడా డాక్టర్సు అక్కరకు రాకుండా పోతున్నారు. తప్పనిసరిగా తగ్గించాలని ఆలోచన ఉంది వంద సీట్సు తగ్గిస్తే కోటి రూపాయలు వస్తాయి. కోటి రూపాయలతో గ్రామాలలో అధికంగా మందులు అందించవచ్చును. తాలూకా హెడ్ క్వార్టర్సు ఆసుపత్రులలో ఖర్చు పెట్టవచ్చునని సభ్యులు చెప్పడం జరిగింది. తప్పనిసరిగా ఆలోచిస్తున్నాం. పోస్టింగ్ ఆఫ్ ఎ సోషల్ వెల్ఫేరు ఆఫీసరు....పోస్టు శాంతను చేయలేదు. కన్సిడరేషన్‌లో ఉంది. తప్పనిసరిగా ఆలోచిస్తాను. బేసిక్ సీడ్స్ లేకుండా పోతున్నాయని శ్రీమతి ఇందిరగారు చెప్పారు. ఎక్స్-రే ప్లాంటు గురించి చెప్పారు. మళ్లా రిపీటు చేయవలసిన అవసరం లేదు. డి. ఎం. ఎహ్. ఆఫీసులో డీసెంట్రలైజేషను చేయబోతున్నాం. 7-50 p. m.

Sri Syed Hasan :—You have to hear me. What is it?

(శ్రీ కె. రాజమల్లు :—డాక్టర్ డీన్‌గారు కూడా మాట్లాడుతూ వైజాగులో ఐ. సి. యస్. యూనిట్ లేదన్నారు. దాని గురించి ప్రయత్నం చేస్తాను.

Sri Syed Hasan:—He cannot run away with the facts.

(శ్రీ కె. రాజమల్లు :—ఇ. సి. జి. సక్రమంగా లేదని కూడా డాక్టర్ డీన్ గారు చెప్పారు.

Sri Syed Hasan:—My Point of Order is this.

(శ్రీ కె. రాజమల్లు :—నేను ఈల్డ్ చేయడం లేదు.

Sri Syed Hasan:—What is it? This is not your office or house.

Sri K. Rajamallu:—You can put it afterwards.

Sri Syed Hasan:—No. I want to put it now. What is it? Is it your office. Are we your subordinates ? You have to hear us.

Sri A. Veerappa:—The hon.member should not demand interrupting and.....

Sii K. Rajamallu:—After my speech is over, they can ask me.

Sri Syed Hasan:— He said that in the reduction of medical students he would consult and discuss with us. Now he says a decision has been taken.

Sri K. Rajamallu:—I have not taken a decision. Who said that? Afterwards you can put supplementaries and ask me for information.

Sri A. Sriramulu:—I suggest that the members may reserve all their doubts and questions can be put to-morrow to the Minister and the Minister may be allowed to complete his reply. We will note down all our doubts. Tomorrow when the demand is taken up for voting, let the minister be ready to give us replies for our questions. He may be allowed to go with the reply.

(శ్రీ) జె. దామోదరరావు:—ఇప్పుడు ఆసుపత్రులలో ఆపరేషన్ చేయడానికి యిన్ని సూపాయలు యిస్తే నేగాని జరగడం లేదు. అదే రేట్లు ఆపరేషనుకు యింత ట్రీటు మెంట్‌కు ఇంత అని బోర్డు పెట్టిస్తే ప్రభుత్వానికి న్యాయంగా వస్తుంది మనుగులో గుద్దులాట లేకుండా పోతుంది.

(శ్రీ) వి శ్రీకృష్ణ:—ఇప్పుడు మనం ఏడవ తేదీన జరగవలసిన బిజినెసు 13వ తేదీన జదుపుతున్నాం. ఇవ్వాళ్టి రేపటికి పోస్టుపోను చేసే వని లేకుండా Let us complete the demand today. Take the voting also and then let us take up other demands tomorrow morning. At the cost of the other demands let us not postone it for tomorrow.

Sri A. Sriramulu:—We must be given an opportunity to put our questions after the Minister completes his reply.

(శ్రీ) కె. రాజమల్లు:—ఇప్పుడే నేను ముగిస్తాను.

Mr. Speaker :—As soon as the reply is made, I shall close the proceedings.

Sri C.V.K. Rao:—Let it be very clear, Sir.

Sri A. Sriramulu:—Why not voting to-day itself be taken when the Minister completes the reply. Why voting should be postponed for tomorrow. We don't undetstand.

Sri Vanka Satyanarayana:—Clarifications and voting should be done today itself.

Sri C.V.K.Rao:—Now the entire thing should have been closed by 7 P.M. according to the time fixed by the B.A.C. It is now 8 PM. We would like to know upto what time the whole thing will go on and whether voting will also be taken.

Mr. Speaker:—Voting will take tomorrow morning.

Sri A. Sriramulu:—Our doubts have to be answered by the Minister. Fix up some time. Let it be 8-15 PM or 8–30 PM.

శ్రీ కె. రాజమల్లు:—పోతే యింటర్మీడియేటు కేడరు గురించి చెప్పారు విన్న మొన్న 15% ఆఫ్ ది టోటల్ స్ట్రెంగ్త్ యాక్సెప్ట్ చేశాము రెండు లక్షల ఫిగరో ఎంతో పైనామ్సు డిపార్టుమెంటు చూడాలి. దానిని తప్పనిసరిగా ఎగ్జెమిన్ చేస్తాము. అటువంటిది ఉంటే ఇంజర్మీడియేటు కేడరు సీట్సు ఒప్పుకున్న తరువాత అదనంగా పెంచడానికి అభ్యంతరము లేదు. రీ–ఆర్గనైజేషన్ ఆఫ్ డిపార్టుమెంటు అన్నారు.

Dr. Fatimunnisa Begum:—Atleast can you make it 20 per cent.

(శ్రీ) కె. రాజమల్లు:—పరిస్థితులు చూడాలి, There are so many aspects. I am going to do every thing within one month. It is under completion now. I am going to do that, not only in the State, in the districts also so as to make it within the reach of the people. Transfers and everything will be confined to that area only. The decentralisation work will be taken up very soon.

Sri Syed Hasan:—One month start from to-day.

Sri K. Rajamallu:—Very soon. It is under completion. తరువాత కొన్ని పోస్టు అక్కడక్కడ ఫిలప్ చేయలేదని చెప్పారు. చాలా ఫిలప్ చేశాము. ఏమైనా ఉంటే అవి కూడా చూస్తాము స్కాల్‌పాక్స్ గురించి యిదివరకు చెప్పాను. ఏరియల్ సర్వే చేసి ఎంత కట్టుదిట్టాలు చేయాలో అంతాచేస్తాము. వీలైనంత త్వరగా అదుపులో పెట్టడానికి చర్య తీసుకుంటాము స్మాల్ పాక్స్ మన దగ్గర టోటల్ ఎరాడికేషను అయినది. ఎక్కడైనా ఒకటి రెండు కేసులు ఉంటే వేరే ప్రాంతంలనుంచి వచ్చినవి. అవి కూడా కంప్లీటుగా నిర్మూలించాము. పరిస్థితి అదుపులో ఉంది. ఇకముందు ఇబ్బంది ఉండదు. ఎవరైనా గౌరవసభ్యుల ప్రశ్నలకు సమాధానం యివ్వలేకపోతే క్షమించాలి. వీలైనంతవరకు దృష్టిలో పెట్టుకుని ప్రాముఖ్యత యివ్వడం జరిగింది. విజయవాడలో బ్రిహ్మాండంగా 80 పేలు పెట్టి బిల్డింగు 8.00 p. m.
తీసుకొని కాలేజి హాస్పిటలు రెండు ఒకే దగ్గర వుండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది పోతే గ్రామీణ ప్రాంతాలకు డాక్టర్సు ఎందుకువెళ్లడం లేదని చెప్పడం జరిగింది, అది ఏమీ లేదు, డాక్టర్సు పర్తి చోటకు వెడుతున్నారు. యూనాని దవాఖానాలు వున్నాయి. కొన్నిచోట్ల ప్రజలు యూనాని దవాఖానాలు ఆక్కరలేదని ఎలోపతి పెట్టాలి అంటున్నారు. వాటిమీద మోజు ఎక్కువ అయిపోయింది. అయినా వారు చెప్పినంత

మాత్రాన తీసిపేయడం లేదు. కొంతమంది యూనాని మందులు అంటే భక్తి విశ్వాసాలు వున్నవారు వున్నారు. పోతే హసనుగారు యిది ముస్లిములకు సంబంధించింది అన్నారు, యిది ముస్లిములకు సంబంధించింది గాదు.

This does not belong only to Muslim community at all. It has taken its birth at Greece. It was slowly allowed to go to Arab area, but I want to tell Mr. Hasan that where it has taken its birth officially was given up there, It is no more there. It is only alive in our own country. If at all is alive, it is only alive in our own country aud mostly in Hyderabad. That is the state of affairs. Because it was done away with somewhere, we are not going to do that. Some people have got some faith in it. We are giving its due importance and it will be continued.

పోతే కరప్షన్ గురించి చెప్పడం జరిగింది.ఏదైన చేసి వుండి కంప్లేంటు వుంటే తప్పని సరిగా యాక్షన్ తీసుకోవడానికి వెనుక్కు పోయేది లేదు. ఊరకనే గాలికి అవి వేశారు,వూరుకున్నారు.

You have said that so and so is currupt and you kept quiet. There is no punishment to you at all. Unless and until it is proved there is no justice on your part to throw such wild allegations against such individuals That is why, so far as the department is concerned we are doing our utmost and we will continue in our efforts and see that the maximum aid is given to the people in rural areas. Thank you very much.

Sri A. Sriramulu:— The Minister and also the Chief Minister have agreed to set-up a Committee to go into the various allegations, malpractices and all that. Today I made a suggestion that in respect of a Committee a Tribunal may be setup so that numerous grievances of the staff can also be heard. The Minister will have to answer that point. Secondly, several times we have complained that huge number of files are there. Those files are pending with the Director. The Minister promised to verify that he did not give us any information and we are persistently demanding that the senior-most should be head of the department. Certainly he should have his place and the junior will have to get back to his original post. By what time is the Minister going to restore the senior man to his post. There is no point in allowing him to retire and perpetuating the injustice that has been inflicted. The third point is in regard to the tin pot dictator, this Registrar of the Ayurvedic Board. The Minister has not said anything. These are the three points on which I want a concrete reply.

కె. రాజమల్లు:—టీన్ పాట్ డిక్టేటరు-అతని గురించి యాక్షన్ తీసుకోవడం జరిగింది. కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వున్నవి. శ్రీరాములు గారికి తెలుసు. ఆయన పర్మెనెంట్ ఎంప్లాయి అట, కాకపోతే యిదివరకే వుద్యోగన పట్టేది. రూల్సు అండ్ రెగ్యులేషన్స్ ప్రకారము కంప్లేటు అయ్యేవరకు ఆలస్యం

అవుతున్నది. అది అయిన తరువాత తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. రీఆర్గనైజేషన్ గురించి యిదివరకే చెప్పాను.

Very soon I am going to implement the whole reorganistation of the work. He said about the appointment of the Committee. I have already issued instructions to the Secretary to constitute a Committee, again I will reconsider the whole thing in view of the new suggestion you have made.

Sri A. Sreeramulu:— About the Director, the senior man being restored to his place?

Sri K. Rajamallu:— I told you just now.

Sri A. Sriramulu:— How much time is required. Will it be done before the end of this week. After all justice delayed is justice denied.

Sri K. Rajamallu:— I believe in that. I don't want to do injustice to anybody else.

శ్రీ బి రామశర్మ:—అధ్యక్షా, నేను, ప్రైమరీ హెల్త్ సెంటర్సుకు యివ్వవలసిన గ్రాంటు బైములో యివ్వటం లేదని చెప్పాను. దాని గురించి మంత్రిగారు చెప్పాలి. వేల రుపాయలు పేరుకొని పోయి వున్నవి. దాని గురించి ఏమి చెప్పలేదు. నల్లగొండలో హూమియోపతి హాస్పిటలు బిల్డింగు వుండగా యివ్వడానికి నిరాకరిస్తున్నారు. కారణం ఏమిటి. దేవరకొండ డాక్టరు గురించి చెప్పాను, దాని గురించి చెప్పాలి.

శ్రీ కె. రాజమల్లు:—పి.హెచ్.సి. విధుల గురించి ఆందలేదని కంప్లేంట్సు లేవు అలా ఎదైనా వుంటే త్వరగా అందజేయడానికి ప్రయత్నం చేస్తాను. హూమియోపతి గురించి I will note down it. I will certainly look into it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—రూరల్ ఏరియాస్‌లో విలేజి వుమెన్ గురించి మెటర్నిటి హోమ్సుకు సంబంధించి చెప్పాను, దాని గురించి చెప్పాలి.

శ్రీ కె. రాజమల్లు :—రూరల్ ఏరియాసులో మెటర్నిటి హోమ్స్ గురించి చాలా చోట్ల ప్రజలు వాలంటరీగా సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. చాలా డబ్బు కావాలి. ప్రత్యేకంగా నేను ప్రయత్నం చేస్తున్నాం. పెద్దలను పట్టుకొని ఆక్కడక్కడ నిధులు వసూలు చేయాలి, రికరింగ్ ఎక్స్‌పెండిచరు, బడ్జెటులో వున్నా లేక పోయినా ఎట్లా అయినా కొంత డబ్బు—అప్పుడప్పుడు పద్దులో ఖర్చుకాకుండా వుంటుంది గాబట్టి I am prepared to take it up. As far as the building construction is concerned, the donation should come from the people. I am making my own efforts.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—మీరు ప్రజలకు ఆపీలు చేయాలి. You should appeal. Is it not?

శ్రీ కె. రాజమల్లు:—చేస్తున్నాము.

శ్రీ వి. శ్రీకృష్ణ:—అధ్యక్ష, ఎడ్జర్న్ చేయకముందు ఒకవిషయం చెబుతాను. 7 వ తేది ఎజండా 13 నాడు తీసుకున్నాము. త్వరగా ఎడ్‌జస్టు చేయకపోతే మిగతా

డిమాండ్సు గిలిటిన్ అయిపోతాయి. జి ఎ.డి. ఎడ్యుకేషన్, సోషల్ వెల్ఫేరు. లేబరు యిలాంటి ముఖ్యమైన డిమాండ్సు అన్ని యిలా వుండి పోయినవి. ఈ పూట ఓటింగు పూర్తి చేస్తే రేపు మిగతావి తీసుకోడానికి వీలువుంటుంది.

Mr. Speaker:—In the agenda it is put for tomorrow also. Therefore I will take up the voting tomorrow. It will not take much time.

Sri Syed Hasan :—I had raised a Point of Order.

Mr. Speaker :—What is the Point of order now ?

శ్రీ జి. సోమశేఖరు:—పాయింటు అప్ ఆర్డరు సర్. గౌరవనీయ మంత్రిగారి సమాధానము పూర్తి అయిన తర్వాత గౌరవ సభ్యులకు ఒక ప్రశ్నకు గాని రెండు ప్రశ్నలకు గాని మీరు పర్మిషన్ ఇవ్వాలి. అలాగాకుండా ఒకరికే 10, 15, ప్రశ్నలు వేయడానికి అవకాశం యిస్తే మా గతి ఏమి కాను? ఇది చాలా అన్యాయం. హసన్‌గారు సుమారు 14 ప్రశ్నలు వేసారు, మేము ఏమి చేయాలి? మా జిల్లాల సమస్యలు ఎట్లా చూచుకునేది? కాబట్టి గౌరవనీయ సభాపతి గారు రూలింగు ఇవ్వాలి, ఏదైనా ఒక పద్ధతి ప్రవేశపెట్టాలి, మంత్రులకు యిబ్బంది అవుతున్నది, సభ్యులకు యిబ్బంది అవుతున్నది.

Sri Syed Hasan :— This morning I raised a Point of Order and you said that after hearing me you would be able to answer. That was, in the budget so many wrong figures have been quoted. For example in Osmania, Gandhi and T.B. Hospitals the grade is Rs. 700 to 1,100. Here it has been quoted as Rs. 1,300 to Rs. 1,700 (only for three hospitals). If the Government had decided to raise scales like this then it is 13th now. After printing and presentation of the budget, has the Government taken a decision. How these wrong figures would come ? For example, there are house surgeons. It is decided to give Rs. 250 for House Surgeons for one year. Here, at some hospitals it is Rs. 200. I will quote the pages also. Simililarly for P.G. course it is Rs. 300 but for Osmania General Hospital and others it is Rs. 250.

Mr. Speaker :—How does it come under Point of Order.

Sri Syed Hasan :—You have to decide whether it would be accepted, If the budget is passed.....you have to take a decision as head of the House.

Mr. Speaker :—I can say nothing, The Minister will reply.

Sri K. Rajamallu :—There are no irregularities at all. As far salaries of three persons are concerned, they are the personal grades. It has been continued since a long time. Afterwards we have changed the whole thing and the people who have been appointed afterwards they are continued with different kinds of scales. There is no difference

at all. There is no irregularity at all. There are no mistakes at all in the budget.

Sri Syed Hasan :—What about the House Surgeons and all that?

Sri K. Rajamallu :—There are no irregularities at all. This Rs. 200 was raised long back. Recently we have increased their stipend also. But there is no difference of scales at all.

Sri D. Venkatesam:— There is no proper distribution of diet. In this connection, will the Hon'ble Minister send any Senior Officer to the C.M.C.Hospital, Vellore and find out the method and procedure that have been adopted in the Hospital, Vellore ? Can we have assurance from the Hon'ble Minister regarding the upgrading of the Kuppam Dispensary in the Taluk Headpuarters Hospital at least by the end of this year ? taking into its backwardness and since it is in the boarder area ? 8-10 p. m.

Sri K. Rajamallu :—I have already said that all the Taluk Head Quarters Hospitals will be upgraded to 30 bedded hospitals. This will also be taken into consideration. About the diet system existing in Vellore Hospital, certainly we will study that system and if that system is really very good, we will copy it.

(శ్రీ జి. సోమశేఖర్ :— డిస్ట్రిక్ తాలూకా హెడ్‌క్వార్టర్సులో వున్న హెల్త్ సెంటర్సుకు డైరక్టుగా కంపెనీల నుండి మెడిసన్స్ అందజేయడానికి ప్రయత్నము చేస్తారా? యిప్పుడు పద్ధతి ఏమంటే డైరెక్టుగా డి.యం.యస్.కు యిస్తున్నారు. కాబట్టి వారు తాలూకా హాస్పిటల్సుకు సక్రమంగా సప్లయి చేయక మాల్ ప్రాక్టిసు జరగడానికి అవకాశం వుంది. రెండవది. నా వియోజకవర్గము హిందూపూరులో రెండు లక్షలు వసూలు చేశాము బిల్డింగు కట్టడానికి. డి.యం.ఎస్. గారు యిన్‌స్పెక్టు చేసారు, త్వరగా చేస్తామని మంత్రిగారు చెప్పారు. ప్రజలు విరాళాలు యిచ్చినప్పుడు ప్రభుత్వం ఏమి హామీ యిస్తుంది?

(శ్రీ కె. రాజమల్లు:— ప్రజల నుండి యిటువంటి డొనేషన్సు తీసుకోడానికి ఒప్పుకున్నాము. వెంటనే అవ్ని కార్యక్రమాలు చేయడం కష్టం. వారు ఇచ్చిన డబ్బుతో సరిపోదు. ప్రభుత్వం నుండి కొంత యివ్వాలి. వెంటనే డబ్బు తీసుకొని కార్యక్రమాలు మొదలు పెడుతామని మనవి చేస్తున్నాను.

(శ్రీ జి.సోమశేఖరు.—మేము రెండు లక్షల యిస్తామని చెప్పినప్పుడు ప్రభుత్వం ఏమి యిస్తుందో ఎనౌన్స్‌మెంటు స్తే బాగుంటుంది.

Sri K. Rajamallu :—It is difficult for me to announce now. It is not possible. మెడిసిన్సు హాస్పిటలువారు కొనుక్కోవడానికి పర్మిషను యిచ్చాము, మొత్తం బిల్డింగ్ స్టాకు కావలసింది సప్లయి చేసే స్థితిలో లేమని ఐ.డి.పి.ఎల్. వారు చెప్పారు.

శ్రీ వి. బసప్ప :—ఉరవకొండలో వున్నటువంటిది చిన్న గది, దాని మీద సుమారు 50 వేల మంది జనాభా ఆధారపడి ఉన్నారు. 66 లో హెల్త్ మినిస్టరుగా వున్న పి. వి. నరసింహారావుగారు వచ్చినపుడు లోకలు బిల్డింగు చూసారు, యింతా అధ్వాన్నంగా ఉంది, ఎందుకు 30 బెడెడ్ హాస్పిటలుగా చేయలేదు ఎకరాలు 30 వేల ఖరీదు చేసే హామీను బిల్డింగు యిచ్చాము. 71-72 లో అప్ గ్రేడ్ చేయాలని లక్ష రూపాయలు కేటాయిస్తే ల్యాప్స్ చేశారు. ఈ బడ్జెటులో అయినా కేటాయించి దానిని పూర్తి చేస్తారా? తొందరగా చేకప్ చేస్తారా?

శ్రీ కె. రాజమల్లు :—చేకప్ చేస్తాము.

శ్రీ ఎన్. వెంకటయ్య :—అధ్యక్ష, ఆంధ్ర ప్రదేశ్ లో పది మెటర్నిటీ హాస్పిటల్స్ పబ్లిక్ డొనేషన్స్‌తో కట్టించినవి ఉన్నవి. మా తాలూకాలో ఒకటి కట్టారు, పది బెడ్స్ ఉన్నవి. 10, 12 సంవత్సరాలు అయింది. లేడీ డాక్టరును పోస్టు జేయ లేదు, ఏంక్వయిరి చేస్తే కూడా ఇంతవరకు ఆరేంజి జేసినట్లుగా లేదు.

శ్రీ కె. రాజమల్లు :—లేడీ డాక్టరును వేస్తాము.

శ్రీ వి.బి. తిరుమలయ్య :—అధ్యక్ష, వికారాబాదుకు ఇంతవరకు ఎంతో మంది మంత్రులు వచ్చారు, చూసారు, తాలూకా హెడ్‌క్వార్టర్సు, పది బెడ్స్ ఉన్నవి. ఎక్కువ జేస్తామని అన్సారీగారు ఉన్నప్పుడు చెప్పారు. 30 బెడ్స్ వేస్తామని మొన్న కూడా మంత్రిగారు చెప్పారు. కాని బడ్జెటులోలేదు, వికారాబాదు టి.బి. సానిటోరియం లో 400 సీట్లు ఉన్నవి. టీమార్లు ఎక్కువ వస్తారు, క్రిందికి వచ్చి వుండి ట్రీట్ మెంట్ తీసుకుంటారు. సీట్సు ఎక్కువ చేస్తామని హామీ ఇవ్వాలని చెబుతున్నాను.

శ్రీ కె. రాజమల్లు ఈ :—ప్రణాళికలో మొత్తం అన్నీ తాలూకా హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ జేస్తామని ఇదివరకే చెప్పాను.

Mr. Speaker:— The House stands adjourned to meet again at 8-30 a.m. tomorrow the 14th March, 1975.

8-17p

(The House then Adjourned to meet again at 8-30 a.m on 14th March 1975.)